తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

30-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 360, పేజీలు : 12 వెల : 6.50





సోమవారం కూచ్‌బెహార్ జిల్లాలో పర్యటించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

# రాష్ట్రంలో ఉన్నది బిజెపి ప్రభుత్వమే

>> నాన్ని బిజెపి ప్రభుత్వ పెద్దల దగ్గర తాకట్టుపెట్టారని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగడంలేదని కేవలం ప్రచారాలతోనే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారని విమర్శించారు.2014 నుండి 2019 వరకు చంద్రబాబు పాలనలో ప్రత్యేక హోదా తేవాలని ధర్నాలు నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి ఈ రోజు 31 మంది ఎంపీలు ఉన్నా కూడా కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధించలేక పోయారని, ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు,జగన్మోహన్‌రెడ్డి ఒకటే విధానాన్ని పాటించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని ద్రోహం చేశారని అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఎక్కడ అని ప్రశ్నలు సంధించారు.కర్నూలు న్యాయ రాజధాని చేస్తానని చెప్పి జగన్మోహన్‌రెడ్డి మాట తప్పారని చంద్రబాబు,జగన్ ఇద్దరు కూడా ప్రధాన మంత్రి మోడీ దగ్గర రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారని అలాగే కర్నూలు జిల్లాలో వైఎస్ రాజశేఖరెడ్డి హయాంలో వచ్చిన నీటి ప్రాజెక్టుల మినహా ఇప్పటి వరకు ఒక్క ప్రాజెక్టు కూడా చంద్రబాబు గాని,జగన్మోహన్‌రెడ్డి గాని తేలేదని రాష్ట్రంలో కల్తీ మద్యంతో అత్యధిక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇది కేవలం ప్రభుత్వ వైఫల్యమని కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా వైఎస్ షర్మిల కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పోలవరం, ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటు అన్ని కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని కాబట్టి రానున్న ఈ 70 రోజులు ప్రతి కార్యకర్త కూడా ఒక యుద్ధ సైనికుడిగా పనిచేయాలని భవిష్యత్తు మొత్తం కాంగ్రెస్ పార్టీదేనని కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడుతాయని దీని కోసం ప్రతిఒక్క కార్యకర్త శయశక్తుల కృషి చేయాలని వైఎస్ షర్మిల కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెవిపి రామచంద్ర రావు, గిడుగు రుద్రరాజు,మస్తాన్ వలి,కర్నూలు డిసిసి అధ్యక్షులు బాబూరావు,నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్,పలువురు ముఖ్య కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజకీయాలు చేస్తారా?

>> ర్తిలో టిడిపి సానుభూతిపరులైన మత్స్యకారులను వైఎస్సార్సీపీలో చేరాలి లేదా రూ.2లక్షలు కప్పం కట్టాలని ఎస్ఐ శ్రీహరి వేధించటంతో బెస్తసోదరుడు దుర్గారావు బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు.. వైఎస్సార్సీ నేతలకు తొత్తుగా మారి దుర్గారావుపై తప్పుడు కేసు బనాయించటమే కాకుండా పార్టీ మారాలని వత్తిడి చేయటం, ఆత్మహత్యకు పురిగొల్పడం యావత్ పోలీసుశాఖకే మాయనిమచ్చ అని పేర్కొన్నారు.. ఖాకీ దుస్తులు వేసుకుని వైఎస్సార్సీ నేతలకు ఊడిగం చేయటం దారుణమన్నారు.. దేశంలో మరెక్కడైనా ఇలాంటి విపరీత పోకడలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.. బిసి సోదరుడి మరణానికి కారకుడైన ఎస్ఐ శ్రీహరి వంటి పోలీసులు మరికొద్దిరోజులలోల రాబోయే ప్రజాప్రభుత్వంలో కఠినచర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.. ఎస్ఐ వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన దుర్గారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేష్ పేర్కొన్నారు.

# ఆచితూచి ఎంపికలు!

>> న్నారట. నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ టికెట్ల విషయంలో దాదాపు క్లారిటీ ఉంది. కానీ ఒక్క స్థానానికి తాజాగా తీసుకున్న నిర్ణయం కారణంగా ఖాళీ ఏర్పడింది. ఆ సీటు కోసం ఇప్పుడు తీవ్రమైన ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆశావహులు. కానీ అధిష్ఠానం దృష్టిలో ఉన్నది మాత్రం ఆ ఇద్దరేనట. నిన్నటి దాకా మరో అభ్యర్థి ప్రస్తావన కూడా లేని ఇక్కడ నుంచి ఈ ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. గతంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే అభ్యర్థులుగా ఉండేవారు. రెండు సార్లు బీసీ సామాజికవర్గానికి చెందిన అనిల్ పోటీ చేశారు. ఈ సారి కూడా అతనే అభ్యర్థిగా ఉండగా అనూహ్య పరిణామంతో కొత్తవారిని బరిలో దింపాల్సిన పరిస్థితి అవకాశం కోసం ఆశావహుల జాబితా పెద్దదే ఉంది. నూడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి మరో నాయకులు నన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ప్రయత్నాల్లో ఉన్నారు. కానీ ఇద్దరి పేర్లు అధిష్ఠానం వద్ద ఉన్నట్లుగా ఉన్నట్లు సమాచారం. ఒకరు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి, టిటిడి ఉత్తరాది ఆలయాల ఛైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, అలాగే ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయట. ఈ ఇద్దరిలోనే ఒకరిని నెల్లూరు సిటీ నుంచి బరిలో దింపే ఆలోచనలో ఉందట అధిష్ఠానం. అధినేత జగన్ ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ఫైనల్ చేయనున్నారట. నారాయణతో తలపడాలంటే ఆర్థికంగా బలమైన నేత అభ్యర్థి ఉండడం మంచిదన్న ఆలోచనలో ఉందట వైఎస్సార్సీ అధిష్ఠానం. రానున్న ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంలో కసరత్తులు చాలా దృష్టిపెట్టి అభ్యర్థులను ఎంపిక చేస్తోంది.

# ప్రభుత్వ ప్రోత్సాహం

>> వేత్తలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ రంగానికి నైపుణ్యం కలిగిన మానవవనరుల అవసరం ఎంతో ఉంది అన్నారు. టెక్నికల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ అభివృద్ధికి నిధుల కొరత లేదని, కేవలం పరిశోధన కోసమే రూ.1000 కోట్లు కేటాయించామని వివరించారు. అతి తక్కువ వ్యవధితో యంత్ర సామాగ్రి అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. మార్కెట్ అభివృద్ధి ఎగుమతుల ప్రోత్సాహం, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ రంగంలోకి యువతను ఆకర్షించేలా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో యుజి పిజి కోర్సుల రూపకల్పన జరుగుతుందన్నారు. చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత మాట్లాడుతూ వ్యవసాయ టెక్నికల్ టెక్స్ టైల్ రంగం ద్వారా వ్యవసాయ వ్యర్థాల సమర్థవంతంగా వినియోగించుకోగలుగుతామన్నారు. అగ్రారంగం టెక్నికల్ టెక్స్ టైల్ కు పెద్ద వినియోగదారునిగా ఉందని. ఈ రంగం నుండి డిమాండ్ గణనీయంగా ఉండనుందని తెలిపారు. ఆగ్రోటెక్ టెక్స్ టైల్‌స సుస్థిర వ్యవసాయం వనరుల సామర్థ్యం వ్యర్థాల తగ్గింపునకు దోహదం చేస్తాయన్నారు. ఎపి ప్రధానంగా వ్యవసాయ ఆధారితం కాగా, నికర విస్తీర్ణం (చేలప పెంపకంతో సహా) 60.88 లక్షల ఎకరాలలో 37.35 శాతం భూమిని కలిగి ఉంటున్నారు. హార్టికల్చర్‌లో ఆగ్రో టెక్స్ టైల్స్ వల్ల పంట ఉత్పత్తి పెరుగుతుందని, నీటి వినియోగం 30 నుండి 45 శాతం తగ్గుతుందని, ఎరువుల వాడకం 25 నుండి 30 శాతం తగ్గుతుందని, అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్ అరటి ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉండగా, జనపనార ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని, వ్యవసాయ వ్యర్థాలను టెక్స్‌టైల్ విలువ జోడింపు గొలుసులోకి తీసుకురావడానికిఎన్నో అవకాశాలు ఉన్నాయని సునీత పేర్కొన్నారు. సాంకేతిక వస్త్రాల భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోందని, ప్రపంచ మార్కెట్ 2022 లో 195 బిలియన్ డాలర్ల నుండి 2032 నాటికి 351 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా ఉన్నాయన్నారు. ఇది 2023నుండి 2032వరకు 6.5 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) కు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. గత ఐదేళ్లలో మార్కెట్ ఏడాదికి 8-10 శాతం చొప్పున వృద్ధి చెందగా, వచ్చే ఐదేళ్లలో 15-20 శతం లక్ష్యం కలిగి ఉన్నామన్నారు.



సోమవారం బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో రాహుల్ గాంధీ జోడో న్యాయ్‌యాత్ర దృశ్యం

# మంగళ సూత్రాలు, లక్ష్మీ కాసులు

>> తయారుచేస్తున్న శిల్పుల కళానైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా,వారి వేతనాలు పెంచేందుకు బోర్డు ఆమోదించింది. టిటిడిఅనుబంధ, విలీన ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు అర్చకులు, సంభావన అర్చకుల వేతనాలను 26వేల రూపాయల నుండి 31వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదించారు. 1,400 మంది వేదపారాయణ దారులకు ప్రస్తుతం ఇస్తున్న ఫెన్షన్ 10వేల రూపాయల నుండి 12వేలకు పెంచారు. హైందవసనాతన ధర్మప్రచారంలో భాగంగా వేద విద్యను వ్యాప్తిచేసేందుకు టిటిడి ఆధ్వర్యంలో ఆరు వేదపాఠశాలలు నడుస్తున్నాయని, ఈ పాఠశాలల్లోని 51మంది సంభావన అధ్యాపకుల వేతనాలను 35వేల రూపాయల నుండి 54వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదం తెలిపారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తుండటంతో మెరుగైన వసతికోసం సప్తగిరిసత్రాలు, -6,7 బ్లాక్‌లు అభివృద్ధికోసం టెండర్ ఆమోదించారు. తిరుమలలో శ్రీవేంకటేశ్వర, ఆదిశేషు,శంకుమిట్ట అతిధి గృహాల అభివృద్ధి,రంగులు వేయడం పనులకు 10.90 కోట్లు రూపాయలు మంజూరుకు పరిపాలన అనుమతికి ఆమోదం తెలిపారు. టిటిడి పాలనా వ్యవహారాలు మరింత వేగంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఐదేళ్ల కాలపరిమితికి ఒరాకిల్ ఫ్యూజన్ క్లౌడ్ ఇఆర్‌పి ప్రవేశపెట్టేందుకు బోర్డు ఆమోదించింది. రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో చిన్నపిల్లలకు ప్రత్యేకించి వైద్యసేవలు అందించాలన్న సిఎం వైఎస్ జగన్ సూచనల మేరకు దేవుని పాదాలచెంత పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ఇకపై "పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛైల్డ్ హెల్త్‌గా"వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకట సుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కులం, మతం ఇక ఆపండి

>> హిక వివాదానికి సంబంధించిన కేసును రాజస్తాన్ ఫ్యామిలీ కోర్టు నుంచి పంజాబ్ కోర్టుకు బదలీ చేయాలని బాధిత మహిళ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా పిటిషనర్, ప్రతివాది పేర్లతో పాటు వారి కులం, మతం వివరాలను ప్రస్తావించడం జస్టిస్ హిమాకోహ్లీ గమనించారు. తన అభ్యంతరాన్ని ధర్మాసనంలో ఉన్న మరో న్యాయమూర్తి జస్టిస్ అహ్సానుద్దీన్ అహ్మద్ దృష్టికి తెచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు ఏకీభవించి పిటిషన్‌లో కులం, మతం పేర్లు ఎందుకు ప్రస్తావించారో చెప్పాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. రిజిస్ట్రీ పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని భావించి ఉన్నది ఉన్నట్లుగానే రాశామని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ధర్మాసనం ఇకపై పిటిషన్లు, సూట్‌లు ఇతర కేసుల్లో కులాలు, మతాలకు సంబంధించిన పేర్లను రాయవద్దని సూచించింది. అంతేగాక అన్ని రాష్ట్రాల హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్‌కు ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాదులు అనికేత్ జైన్, విద్యుత్ కాయర్కర్, ఉమాంగ్ శంకర్ వాదనలు వినిపించారు. ప్రతివాది తరపున న్యాయవాది హాజరుకాలేదు. ఇదిలా ఉండగా రాజస్తాన్‌కు సంబంధించిన మరొక కేసులో కూడా కులం, మతం వివరాలను పిటిషన్లో ప్రస్తావించడాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విశేషం.

## హైకోర్టు తిరస్కృతి

>>వాదులు వాదించారు.ఈ అంశాన్ని విచారించిన ఏపీ హైకోర్టు ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం హైకోర్టు చేసింది.మరో వైపు వైకాంగ్రెస్ రేబల్స్ స్పీకరు నిర్వహించిన విచారణకు హాజరయ్యారు. అంశంపై వైకాంగ్రెస్ రేబల్ ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ స్పీకరు తమపై ఫిర్యాదు చేసిన ప్రభుత్వవిప్ ప్రసాద్‌రాజును విచారణకు పిలవకపోవడాన్ని తప్పుపట్టామన్నారు.

# వచ్చే 27న పోలింగ్

>> కోసం వచ్చేనెల 8వ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తుంది. 15వ తేదీవరకూ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అని ఇసి వెల్లడించింది. వచ్చేనెల 16వ తేదీ నామినేషన్ల పరిశీలన జరగనుండగా నామినేషన్‌పత్రాల ఉపసంహరణకు ఫిబ్రవరి 20వ తేదీని చివరితేదీ అని పేర్కొంది. చివరికి వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఆరోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జరుగుతుంది. ఓటింగ్‌పూర్తయిన వెంటనే అదేరోజు లెక్కింపు పూర్తిచేసి ఫలితాలు వెల్లడిస్తారు. ఇక ఈఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఎక్కువస్థానాలున్న రాష్ట్రంగా పదిస్థానాలతో ఉత్తరప్రదేవ్ తొలిస్థానంలో ఉంది. బీహార్‌లో ఆరు,మహారాష్ట్రలో ఆరు, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, మధ్యప్రదేశ్ ఐదు, గుజరాత్ నాలుగు, కర్ణాటక నాలుగు ఒడిశామూడు, రాజస్థాన్ మూడు, తెలంగాణ మూడు, ఆంధ్రప్రదేశ్‌లో మూడుస్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లో ఒక్కోరాజ్యసభ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తుంది. వీటిని భర్తీచేసేందుకే ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.తెలుగురాష్ట్రాల్లో వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్‌ల పదవీకాలం ముగుస్తుంది. ఎపినుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడినదప్రభాకర్‌రెడ్డిలపదవీకాలం ముగియనుంది. దీనితో ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

# ఇక వైఎస్సార్సీ ఖాళీ

>> వైఎస్సార్సీ పేటిఎం బ్యాచ్‌కు ఏమైనా అనుమానం ఉంటే మీ పిల్లలను అడగండి. వారు కూడా నా లబ్ధిదారులే అని చంద్రబాబు అన్నారు.

**'ఖబడ్దార్ వైఎస్సార్సీ నేతలారా ?.. ఆడబిడ్డల జోలికొస్తే తోలుతీస్తా '**

నిన్ననే మాచర్లలో దుర్గారావు అనే వ్యక్తిని పోలీసులు వేధించారు కొట్టారు. పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారు. ఆ బాధలు తాళలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సైకో పాలనలో బలవంతపు మరణాలు లెక్కలేనన్ని జరిగాయి. నీ దగ్గర అధికారం ఉందని తప్పుడు కేసులు పెట్టించి వేధిస్తున్నావ్. ఇలాంటి వారిని చాలా మందిని చూశాను. కాలగర్భంలో కలిసిపోవడం గ్యారంటీ.అనంతపురంలో ఒక మహిళను వైఎస్సార్సీ నేత నటరాజ్ కోరిక తీర్చమని వేధించాడు. అందుకు ఒప్పుకోలేదని నడిరోడ్డుపై కొట్టాడు. మరో వైఎస్సార్సీ నేత సంక్షేమ పథకాలు ఇవ్వమంటే పడుకుంటావా అని అడిగాడు. ఆంబోతుల మాదిరిగా వైఎస్సార్సీ నేతలు ఊరిమీద పడ్డారు. నా ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్ జగన్ రెడ్డి అని హెచ్చరించారు.

**' తెలుగుదేం గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ ..!**

వైఎస్సార్సీలో తిరుగుబాటు మొదలైంది. ఆ పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కూడా నేతలు భయపడి పారిపోతున్నారు. 68 మందిని తీసేశారు. అందులో 29 మందికి సీట్లు గల్లంతు. బదిలీలు చేసేస్తున్నారు నేతలను. నా రాజకీయ జీవితంలో నేతల బదిలీ ఎప్పుడూ చూడలేదు. ఒక ఊరి చెత్త ఇంకో ఊరిలో వేస్తే బంగారం అవుతుందా 49 మంది బడుగు, బలహీన వర్గాల నేతలను, 11 మంది దళితులు, నలుగురు బిసిలను దూరం పెట్టారు. మీ సీటుకో దండమని 4గురు ఎంపీలు పారిపోయారు. మనం గేట్లు ఓపెన్ చేస్తే వైఎస్సార్సీ ఖాళీ. ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు.తానేటి వనిత, చెల్లని వేణుగోపాల్, ఆదిమూలపు, మేరుగ, గుమ్మనూరు, జోగి, ఉషశ్రీ చరణ్ సహా 10 మంది మంత్రులు అవుటయ్యారు. గేమ్ ఈజ్ ఓవర్ తమ్ముళ్లా గుడివాడ 10 మంది మంత్రులు అవుట్.

**'వచ్చేది మన ప్రభుత్వమే'**

మన ప్రభుత్వం వచ్చాక రాజమండ్రిని టూరిజనం హబ్‌గా తయారు చేస్తాను. ధాన్యం రైతులను, ఆక్వా రైతులను ఆదుకుంటాం. రోడ్లు బాగుచేస్తాం. ఉచిత ఇసుక తెస్తా. పంట కాలువలు ఆధునీకరిస్తా. కలియుగ భస్మాసురుణ్ణి తరిమికొడదాం. ఎంపీ జయదేవ్.. రాజకీయ విరామం కోరాడంటే అర్థం చేసుకోండి. సైకో దెబ్బకు అందరూ పారిపోతున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిద్దాం. 72 రోజుల్లో జరిగే ఎన్నికల్లో వజ్రాయుధం లాంటి మీ ఓటుతో భస్మాసురుడిని తుదముట్టించండి. నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు. సైకో పాలన పోవాలి. సైకిల్ పాలన రావాలి. అన్నదాతల సంక్షేమం కోసం, మన బిడ్డల ఉద్యోగాల కోసం జీవనాడి పోలవరం కోసం, గంజాయి లేని సమాజం కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం, రాతియుగం పోవాలి - స్వర్ణయుగం రావాలి. తెలుగుదేశం - జనసేన ఐక్యత వర్ధిల్లాలి అని చంద్రబాబు నాయుడు రా కదలిరా సభలో పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 30-01-2024,మంగళవారం.
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి ఉ.8.55, ఉత్తర రా.08.05
దు.ఉ.07.33-08.21, దు.ఉ.9.04-9.49
2) రా.10.41-11.26, [illegible]
శుభసమయం ఉ.7.30-8.10
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## [illegible]

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారములలో గల సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయి.

**వృషభం :** శత్రువులను బాధించడానికి పరోక్షంగా మీ పరపతిని ఉపయోగిస్తారు.

**మిథునం :** సెల్ఫ్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం చెప్పదగినది. ధనం అధికంగా ఖర్చు చేస్తారు.

**కర్కాటకం :** స్నేహితుల లోపాలను సరిదిద్దుతారు. వ్యక్తిగత విషయాలకు ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం :** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కన్య :** అధికంగా లాభం వచ్చే స్వల్పకాలిక వ్యాపారాలలో ధనాన్ని మదుపు చేస్తారు. రుణాలు చేస్తారు.

**తుల :** అనుకూలమైన వాతావరణం నూతనోత్సాహాన్ని ఇస్తుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** కుటుంబంలో ఐకమత్యత మానసిక ప్రశాంతతను ఇస్తుంది. శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు :** యోగాభ్యాసం ప్రవృత్తి దైర్యం ప్రత్యేకంగా ఆకర్షిస్తాయి. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మకరం :** వ్యాపారంలో కొటేషన్ లాభాలు బాగుంటాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం :** ప్రజాసంబంధాలను బలపరచుకోవడానికి మరింత శ్రమిస్తారు. వస్త్ర లాభాలు.

**మీనం :** బంధువుల ద్వారా ధన, ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనం.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 195949
2nd Prize Rs.7000/- 87402
3rd Prize Rs.3500/-
07569 22269 48900 50155 50514
66134 68952 72403 75868 96348
4th Prize Rs.200/-
1441 1991 2231 4287 4562 6508 7476
7963 8145 9627
5th Prize Rs.100/-
0057 1478 3410 4601 4979 5016 7083
7929 8804 9581
6th Prize Rs.50/-
0137 2013 3753 4743 6062 7247 8754
0219 2146 3805 4758 6240 7378 8906
0258 2176 3828 4847 6283 7501 9087
0303 2322 3839 4894 6287 7568 9227
0434 2608 3896 4951 6463 7675 9360
0620 2689 3898 5008 6529 7734 9453
0686 3055 3992 5012 6562 7924 9800
0737 3086 4024 5091 6578 7975 9832
0772 3259 4057 5631 6635 8030 9883
1044 3382 4089 5641 6642 8111 9930
1381 3393 4307 5732 6729 8170
1412 3442 4407 5747 6773 8255
1512 3516 4484 5792 6857 8291
1633 3625 4552 5997 7161 8437
1750 3678 4663 6055 7183 8689

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 568128
2nd Prize Rs.7000/- 22567
3rd Prize Rs.3500/-
07075 08486 13058 17597 34910
44835 46839 63524 73233 79805
4th Prize Rs.200/-
0130 2436 5072 5244 5698 7094 7726
8822 9058 9522
5th Prize Rs.100/-
0075 0771 3102 3106 4031 6062 6495
8082 8774 9525
6th Prize Rs.50/-
0026 1505 2419 3731 5889 7235 8689
0061 1644 2468 3784 6045 7439 8864
0173 1704 2478 3977 6063 7519 9238
0248 1710 2493 4222 6168 7525 9359
0366 1799 2520 4357 6227 7562 9479
0585 1801 2529 4506 6292 7613 9511
0746 1856 2603 4548 6511 7701 9534
0881 1917 2812 4928 6615 7975 9746
0931 1933 2828 5030 6626 8213 9912
0966 2059 3027 5232 6697 8223 9918
1088 2079 3144 5289 6864 8358
1132 2153 3422 5466 6980 8424
1215 2223 3474 5471 6981 8470
1283 2237 3570 5490 7109 8572
1362 2355 3665 5696 7174 8583

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:29/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 853624
2nd Prize Rs.7000/- 32556
3rd Prize Rs.3500/-
16955 18745 25244 37434 46085
61531 71291 87583 92488 99033
4th Prize Rs.200/-
1080 1140 1288 1867 2142 2664 2928
4268 5978 6918
5th Prize Rs.100/-
0413 0451 0705 0707 1631 2164 4180
5200 6126 6693
6th Prize Rs.50/-
0145 1572 2595 4067 6197 7917 9306
0163 1665 2630 4116 6270 8004 9670
0376 1715 2729 4280 6358 8310 9713
0550 1824 2777 4439 6413 8331 9718
0551 1826 2868 4591 6552 8473 9751
0552 1846 2896 4680 6871 8482 9753
0586 1898 2943 5340 7201 8522 9805
0590 1910 3111 5342 7220 8581 9888
0737 1944 3408 5427 7329 8619 9958
1040 1946 3581 5475 7505 8650 9975
1046 1952 3818 5769 7577 8717
1116 2337 3855 5818 7612 8895
1417 2438 3859 6002 7673 9017
1420 2497 3922 6145 7685 9063
1511 2579 4016 6154 7863 9155

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 235827
2nd Prize Rs.7000/- 29305
3rd Prize Rs.3500/-
05989 11506 14852 27427 33964
68713 74401 79308 81909 98091
4th Prize Rs.200/-
0379 4708 5423 6858 7802 8397 8422
9101 9401 9963
5th Prize Rs.100/-
1347 1404 1809 4705 4814 5144 6781
8442 8871 9508
6th Prize Rs.50/-
0140 1385 2762 4199 5599 7997 9227
0245 1593 2920 4206 5726 8018 9219
0319 1702 2968 4231 5894 8329 9388
0339 1855 3018 4264 5938 8350 9552
0358 1875 3092 4265 6069 8509 9621
0450 1947 3477 4308 6348 8525 9789
0454 1968 3639 4381 6450 8658 9858
0624 2037 3667 4689 6659 8730 9905
0961 2173 3669 4810 6913 8772 9980
1026 2271 3723 4881 7259 8908 9994
1069 2327 3734 4941 7454 9010
1111 2347 3794 5001 7554 9037
1146 2391 3923 5476 7748 9058
1288 2655 3969 5495 7798 9084
1314 2712 4080 5549 7924 9158

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 326104
2nd Prize Rs.7000/- 37283
3rd Prize Rs.3500/-
00309 02556 23239 24780 45348
46236 50462 62405 74610 78659
4th Prize Rs.200/-
0208 1360 2957 4084 4985 5698 5972
6470 7523 9053
5th Prize Rs.100/-
0328 1694 2700 2740 3354 4124 6062
7165 7356 9351
6th Prize Rs.50/-
0196 1791 3600 4848 5990 7491 8790
0212 1871 3607 4865 6058 7547 8828
0345 1877 3630 5008 6160 7600 8855
0649 1995 3747 5178 6367 7610 9104
0695 2138 3798 5202 6554 7704 9124
0783 2216 3948 5345 6665 7719 9216
0885 2252 4061 5403 6704 7745 9304
0916 2503 4122 5463 6817 7831 9353
1147 2644 4351 5540 7067 7834 9677
1148 2708 4464 5660 7092 7937 9714
1156 2788 4506 5684 7096 7984
1320 2804 4540 5819 7185 8145
1375 3200 4675 5863 7190 8281
1568 3298 4692 5932 7270 8416
1657 3598 4811 5941 7417 8749

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 761582
2nd Prize Rs.7000/- 81566
3rd Prize Rs.3500/-
04462 10634 19827 43381 44637
49574 50260 61187 61724 84990
4th Prize Rs.200/-
0710 1398 2384 3075 3606 3608 3937
4614 6192 7360
5th Prize Rs.100/-
0398 1119 1814 2517 5442 7111 7180
7912 8869 9372
6th Prize Rs.50/-
0059 1196 3337 4967 6508 7777 9004
0164 1304 3406 5001 6554 8267 9085
0411 1544 3498 5319 6641 8280 9165
0598 1575 3634 5337 6662 8283 9208
0621 1791 3716 5363 6944 8330 9258
0650 1897 3981 5425 7114 8444 9403
0719 2174 4048 5470 7176 8551 9465
0735 2577 4292 5613 7207 8615 9614
0716 2714 4298 5771 7309 8644 9617
0809 2729 4409 5786 7337 8653 9636
0945 2625 4581 5847 7455 8721
0960 3011 4764 5869 7456 8745
1131 3031 4828 6044 7496 8871
1155 3051 4848 6070 7503 8917
1158 3293 4894 6395 7528 8960

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 415236
2nd Prize Rs.7000/- 71221
3rd Prize Rs.3500/-
06420 51358 57681 60391 60633
60792 61559 78577 80058 98258
4th Prize Rs.200/-
0382 0444 1811 2405 4654 5294 5808
7442 7731 9223
5th Prize Rs.100/-
0072 0381 2026 2502 2595 6573 7492
7923 9073 9889
6th Prize Rs.50/-
0112 1587 2500 4121 6384 7621 9236
0181 1603 2721 4405 6342 7733 9330
0342 1662 3028 4613 6555 7796 9399
0433 1807 3071 4727 6825 7811 9420
0592 1836 3285 4977 6847 7864 9479
0629 1910 3388 5232 6946 7988 9506
0641 1935 3422 5287 6951 8081 9538
0646 2009 3625 5479 6953 8173 9547
0757 2016 3789 5508 6973 8548 9747
0845 2048 3822 5582 7059 8596 9784
0906 2077 3911 5664 7128 8836
0917 2155 3955 5769 7248 8946
1118 2288 4089 5788 7426 8954
1542 2300 4043 6078 7435 8981
1585 2350 4182 6108 7613 9008

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 948222
2nd Prize Rs.7000/- 50841
3rd Prize Rs.3500/-
25595 28506 32540 44648 64509
66958 72042 82874 95917 97648
4th Prize Rs.200/-
0158 1237 1245 2049 2338 3331 4384
8368 9315 9982
5th Prize Rs.100/-
0015 2041 3193 3251 4364 4386 4688
6859 9431 9981
6th Prize Rs.50/-
0067 1702 3393 5046 6282 7953 9415
0301 1726 3554 5047 6442 7970 9418
0332 1777 3640 5198 6506 7989 9567
0428 1874 3704 5246 6702 8003 9580
0456 2014 3919 5265 6734 8129 9610
0961 2187 3922 5307 6804 8169 9649
1021 2230 4007 5349 6946 8327 9812
1036 2241 4016 5357 6962 8335 9905
1101 2355 4037 5379 7047 8526 9939
1182 2465 4067 5688 7055 8673 9966
1288 2891 4491 5764 7212 8699
1446 3126 4629 6053 7511 9114
1455 3256 4770 6118 7551 9189
1498 3344 4872 6127 7800 9203
1679 3359 4944 6280 7898 9240

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 649430
2nd Prize Rs.7000/- 36968
3rd Prize Rs.3500/-
12347 22953 32971 34760 52507
58665 63374 79837 82925 92427
4th Prize Rs.200/-
0245 1004 1343 1847 2555 5989 6634
7614 8619 9811
5th Prize Rs.100/-
1812 2348 3733 4121 4504 7389 7779
8116 9007 9606
6th Prize Rs.50/-
0007 1870 3221 4555 5875 7499 8786
0085 1878 3406 4581 5996 7547 9065
0202 1940 3427 4670 6085 7736 9277
0390 1956 3501 4765 6325 7762 9428
0466 1998 3556 4860 6393 7821 9661
0689 2090 3685 4992 6452 7940 9719
0837 2167 3707 5411 6654 7978 9806
0893 2273 3807 5444 6723 8191 9957
1061 2421 3858 5557 6819 8226 9968
1242 2478 3897 5600 6885 8242 9994
1270 2559 3941 5625 6923 8249
1468 2905 4198 5628 6933 8357
1503 2961 4320 5634 6937 8482
1601 2970 4444 5734 7273 8493
1669 3186 4474 5767 7293 8580

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 338421
2nd Prize Rs.7000/- 67392
3rd Prize Rs.3500/-
12959 14298 22196 37152 74789
75792 76856 77174 79073 91463
4th Prize Rs.200/-
0087 0148 2334 2359 7576 7867 9115
9293 9397 9541
5th Prize Rs.100/-
0608 1724 2011 2337 2421 3447 4470
7180 8074 9172
6th Prize Rs.50/-
0143 1528 3218 5102 6508 7578 9245
0181 1669 3249 5280 6594 7685 9355
0218 1699 3402 5291 6644 7766 9491
0246 1732 3499 5393 6694 8054 9798
0355 1807 3709 5427 6698 8116 9880
0387 1880 3785 5493 6725 8145 9898
0455 2274 3795 5604 6843 8318 9936
0481 2325 4112 5676 7298 8393 9948
0622 2439 4235 5752 7319 8555 9963
1007 2591 4240 5800 7324 8629 9971
1119 2798 4349 6033 7373 8724
1196 2891 4533 6192 7449 8778
1200 2910 4849 6311 7458 9033
1340 2969 4905 6476 7465 9041
1509 3124 4974 6501 7569 9116

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 449749
2nd Prize Rs.7000/- 73316
3rd Prize Rs.3500/-
16166 27651 38248 49178 51404
62547 73728 84511 84734 95439
4th Prize Rs.200/-
0288 2473 2675 3309 3545 3722 4124
5563 5901 6103
5th Prize Rs.100/-
1510 1544 1889 2919 3616 3729 5596
7735 8955 8974
6th Prize Rs.50/-
0158 1880 3339 4853 6312 7824 9583
0208 1897 3399 4926 6372 8062 9587
0228 2118 3775 4960 6398 8158 9627
0280 2182 3837 5148 6483 8241 9674
0335 2185 3880 5151 6607 8422 9687
0449 2278 3921 5209 7000 8656 9691
0493 2691 3968 5274 7027 8854 9703
0747 2842 3979 5360 7272 8862 9741
0906 2871 4009 5696 7519 8881 9905
0975 3015 4045 5880 7636 8896 9950
1330 3060 4143 5908 7653 8905
1333 3091 4276 6053 7672 9084
1520 3134 4564 6109 7729 9064
1623 3135 4831 6163 7754 9103
1660 3203 4850 6275 7774 9357

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 126123
2nd Prize Rs.7000/- 59813
3rd Prize Rs.3500/-
15235 15637 26415 37796 48632
59158 61159 72799 83389 94721
4th Prize Rs.200/-
0894 2754 4224 4983 5362 5874 8254
9274 5807 9830
5th Prize Rs.100/-
0374 2427 2638 3295 3949 4111 6024
6932 7101 7189
6th Prize Rs.50/-
0065 1283 2584 4802 6121 7572 9049
0313 1343 2766 4847 6160 7620 9171
0339 1430 2847 4964 6184 7702 9189
0366 1701 2884 5028 6211 7703 9247
0475 1721 2895 5041 6388 7975 9345
0477 1833 3003 5319 6422 8049 9405
0537 2020 3463 5385 6665 8200 9433
0624 2066 3558 5407 6750 8202 9538
0803 2179 3582 5585 6757 8209 9602
0992 2279 3605 5601 6760 8277 9856
1003 2365 3677 5633 6784 8333
1057 2394 4064 5749 6791 8437
1062 2414 4259 5855 7289 8600
1099 2509 4332 5957 7371 8726
1202 2543 4616 5993 7464 8996

వార్త

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.

-ప్రాచీన సూక్తి

# దోషం ప్రకృతిది కాదు.. మనిషిదే!

జలం జీవనాధారం. నీరుఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడు ఎడతెగక పారుఏరు ఉన్నచోటనే ఎంపికచేసుకొని నివాసం ఉండమన్నారు సుమతీశతకకారుడు. స్వాతంత్య్రం వచ్చిన ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశ ప్రజలందరికీ అందించలేకపోతున్నారు. సాగునీటి సంగతిచెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రా లకు సంబంధించి గోదావరి, కృష్ణాలాంటి జీవనదులతో పాటు ఉపనదులు, చిన్న, చితక నదులు దాదాపు నలభై వరకు ఉన్నాయి. ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాలసాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. వర్షపునీరు కొన్ని ప్రాంతాల్లో నగరాలను, గ్రామాలను ముంపునకు గురిచేసి ప్రాణాల మీదకుతెస్తున్నది. ప్రతి వర్షాకాలంలోనూ వరదముంపు అనేక ప్రాంతాలకు పొంచిఉండడమే కాక భారీ నష్టాలను చేకూరుస్తున్నది. ఇంకా వేసవి ప్రారంభంకాకముందే శీతాకాలం చివరిదశలోనే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు లాంటి పట్టణాల్లో నాలుగు రోజులకు ఒకసారి మంచినీరు ఇచ్చే దుర్భర పరిస్థితులు జనవరి నుండే ఆరంభమయ్యాయి. శ్రీశైలం నాగార్జున సాగర్‌లలో నీరు అడుగంటుతున్నాయి. ఇక తెలంగాణలో కూడా మహబూబ్‌నగర్,రంగారెడ్డి, ఖమ్మం తదితర జిల్లాల్లో సాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కృష్ణాబేసిన్‌లో ఈ యేడాది ఇరవైఎనిమిది రోజులపాటు మాత్రమే వర్షాలు నమోదయ్యాయి. కృష్ణా బేసిన్‌లో తాగునీటి అవసరాలు తీర్చడానికి పదిటిఎంసిల నీటిని విడుదల చేయించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక నేతలను అభ్యర్థించే ప్రయత్నంలో ఉంది. ఏదో కొన్నిప్రాంతాల్లో తప్ప చిన్న నీటివనరులు అన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాలచరిత్రను పరిశీలించినా కాకతీయులుకానీ, విజయ నగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి సాగు నీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాము ఖ్యత ఇచ్చారు. వాన నీటిని వృధాపోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలోఉంచుకొని ఒక క్రమబద్ధీకరణద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు.వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసినీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటు చేయడం,అవినిండితే అలుగుద్వారా వీటినిమరో కుంటలోకి ఇలా వరుస కుంటలు,చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. వరంగల్‌జిల్లాలోని రామప్ప,పాకాల, లక్కవరం అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లాలోని కంభం, ఖమ్మం జిల్లాలోని పాలేరు తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లుపడినా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న రైతులను భాగస్వాములనుచేస్తూ నీటివనరులను కాపాడుకునేవారు. మొత్తం మీద నాటి పాలకులకు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాయనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవసాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్న నీటివనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కొంతమేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు.తెలుగురాష్ట్రాల్లో దాదాపు 15వేలకుపైగా చెరువులు ఉన్నట్లురికార్డులు చెప్తున్నాయి.పంచాయతీరాజ్ పరిధిలోను మరో లక్షాఅరవైఐదు వేల వరకు చిన్ననీటి వనరులు ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నారు.వీటివల్ల సాగయ్యే భూమితక్కువే అయినా భూగర్భజలాలను రీచార్జ్ చేసే ఊటచెరువులుగాఇవిఎంతో ఉపయోగపడేవి. ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు తేడా కన్పిస్తున్నది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమనేది అందరికి తెలిసిందే. కుంటలు,చెరువులు, లోతట్టుభూములు,నిరుపేదలకు సాగుకు అనుమతిఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి,ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనా విధానానికి అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలిచ్చినట్టు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనవాసాలు విస్తరించే కొద్దీ కుంటలస్థానంలో ప్లాట్ల నిర్మాణాలు ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్న నీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొకపక్క భూగర్భజలాల వాడకం పెరగడం,ఈ కుంటలు కనుమరుగుకావడంతో నీటి కొరత తీవ్రమైంది.ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. అది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. తెలంగాణలో మిషన్ కాకతీయ ద్వారా కొంతమేరకు కుంటలు మరమ్మత్తులు చేయించినా ఆ ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరిగాయనే చెప్పొచ్చు. కానీ చిన్ననీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కమిటీలతో, ప్రకటనలతో సరిపెట్టకుండా ఆచరణలో చూపించాలి.తరతమ భేదం లేకుండా ఎంతటి పెద్ద వారికి చెందిన ఆక్రమణలైనా నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. చిన్న నీటి వనరుల పరిరక్షణలో ఆయా పరిధిలోని రైతులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఆనాడు ప్రజల భాగస్వా మ్యంతోనే విజయం సాధిస్తే నేడు అదిలోపించడంతో ప్రకృతిది పైచేయి అవుతుంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

అందరికీ ఆశయాలుంటాయి. కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు. చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## రక్షణ కల్పించాలి

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ క్యాంపస్ అయినటువంటి సికింద్రాబాద్ పిజి కళాశాలలో అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి రెండు రోజుల క్రితం అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండేవారిని భయభ్రాంతులకు గురిచేసిన ఘటన ప్రభుత్వ వసతి గృహాల్లో కొరవడిన రక్షణ చర్యల నిర్లక్ష్యానికి ఇది నిలువుట్టదం. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితే కానీ ప్రభుత్వంసమస్య పరిష్కారానికి సరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి. రాత్రి సమయాల్లో కూడా తగినసెక్యూరిటీ సిబ్బందిని నియమించి భద్రత చర్యలను కట్టుదిట్టం చేయాలి. అలాగే హాస్టల్స్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. రాత్రివేళ్లలో పోలీసు అధికారులు పెట్రోలింగ్ చేస్తూఉంటే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## వృద్ధిరేటు పెరిగితే ఉపాధి పెరుగుతుందా?

నిజమే గత బడ్జెట్‌లో ప్రభుత్వం కేపిటల్‌ని పెంచినంత మాత్రాన ఉపాధి అవకాశాలు పెరగలేదు అని గణాంకాలు చెబుతున్న తరుణంలో నిరుద్యోగం తొమ్మిది శాతానికిపైన తచ్చాడుతున్న సమయంలో ప్రభుత్వం పెట్టుబడిగా పది లక్షలకోట్లు పెట్టడంవల్ల వచ్చిన మార్పేమీలేదు.ఒకవేళ పెట్టుబడి మాత్రంఫలిస్తే దేశంలో ఉపాధి పెరిగి నిరుద్యోగం తగ్గాలి.కానీ అదేమీ జరగడంలేదు.యూపిఏ పాలనలో 8 శాతంగాఉన్న వృద్ధిరేటు ఇప్పుడు బిజెపి పాలనలో ఆరు శాతానికి మించడం లేదు అంటే ఏమైనట్టు. గత కొద్దిరోజులుగా సజావుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ నేడు ఎందుకు వెనుకబడిపోతోంది అంటే యుద్ధాల వల్ల కూడా కావొచ్చు.

-భారత అవినాష్, జనగామ

## ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామస్వరాజ్యమని,సర్వమానవ సమానత్వమని వింటూ నేడున్నాం.పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకుంది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి,ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు ఈ పరిస్థితిని చక్కదిద్దాలి.

-కె.రామారావు, హైదరాబాద్

## అందరికి ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమపార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. విద్యుత్‌శాఖ దగ్గర నెలకు 200 యూనిట్లు లోపువాడే సర్వీస్‌ల వివరాలు అందబాటులో ఉన్నాయి. ఆ సమాచారం ఆధారంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. తద్వారా మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం పెల్లుబికి గత ప్రభుత్వానికి పట్టినగతే ఈ ప్రభుత్వానికి పడుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఇజ్రాయెల్‌కు టెడ్రోస్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అయిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ గాజ పరిస్థితి చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు.అతను పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని నిరసిస్తున్నారు. యుద్ధం ఎటువంటి సమస్యలు పరిష్కరించదు సరి కదా అది ఇంకా ఆజ్యం పోస్తుంది. సమస్య సమసిపోవాలంటే కాల్పుల విరమణ శ్రేయస్కరం. యుద్ధాలు, కాల్పులు అనేవి అతి భయంకర స్థితికి పౌరులను తీసుకుపోతాయి. నిత్యావసరాలు దొరకవు.పసిపిల్లలు ఆకలితో అల్లాడుతారు. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడతారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పరిస్థితి చూడలేం. అంటూ ఆయన స్వయంగా తను ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. చర్చలు ఫలవంతం కాకపోతే ఏదేశమైనా విపత్కర పరిణామాలకు లోనుకాక తప్పదు.

–కనుక ఎల్లారెడ్డి, అమెరికా

## బిటి రోడ్లు వేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలామంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టిరోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. ప్రజలు ఎక్కువగా ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాబట్టి ఈ రోడ్డును బిటి రోడ్డుగా మార్చుటకు అధిక నిధులు విడుదల చేయాలి.

-అరుణసాగర్, జోగుళాంబ, గద్వాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ‘కూటమి’లో బీటలుతో ఏదీ గెలుపుదారి?

**బిజెపిని బలంగా ఎదుర్కోవడానికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతో పాటు,నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచిచూద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

గత రెండు లోక్‌సభ ఎన్నికలలో గెలిచి మూడోసారి గెలుపు దిశగా అడుగులు వేస్తున్న భారతీయ జనతాపార్టీ గెలుపుని అడ్డుకొని 18వ లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగరవేయాలని కాంగ్రెస్‌పార్టీ యూపిఎలోని తన భాగస్వామ్యపక్షాలతో కలిసి బిజెపిని వ్యతిరేకిస్తున్న మరి కొన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది.కూటమిలో వామపక్షాలు జనతాదళ్ యునైటెడ్ టిఎంసి ఆమ్‌ఆద్మీపార్టీ సమాజ్ వాదిపార్టీ, ఆర్‌ఎల్‌డి లాంటి పార్టీల చేరికతో కూటమి బలం పెరగడమే కాదు భారతీయ జనతాపార్టీకి బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడుతుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమైనాయి. భారతీయ జనతాపార్టీని ఓడించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఈ కూటమిని ముందుండి నడిపించడంలో కూటమిలోని పార్టీను సమన్వయం చేసుకుని గెలుపు వ్యూహాలను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ విఫలమైనట్లుగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ సహజ నాన్చుడు ధోరణి మిత్ర ధర్మం పొత్తు ధర్మం పాటించడంలో వైఫల్యం తాను బలపడుతూ మిత్రపక్షాలను బలోపేతం చేసే రాజకీయవ్యూహం కొరవడటం వలన విసుగు చెందిన కీలక భాగస్వామ్య పక్షాలైన సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీపార్టీ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతోపాటు నితీష్‌కుమార్ కూడా ఇండియా కూటమి నుండి వైదొలిగి భారతీయ జనతాపార్టీతో జతకట్టాలనే ఆలోచన చేస్తుండటంతో కూటమిలో బీటలు ఏర్పడటమే కాదు కూటమి బలహీనపడే అవకాశాలు కూడా కనపడుతున్నాయి. ఇండియా కూటమిలోని పార్టీలు17వ లోక్‌సభలో దరిదాపు 142 మంది లోక్‌సభ సభ్యుల బలాన్ని కలిగి ఉంది. ఈ బలాన్ని సరిగ్గా రెట్టింపు చేసుకోగలిగితే ఇండియా కూటమి కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకోగలుగుతుంది. దక్షిణాదిలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మిగతా రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణలోని 105లోక్‌సభ స్థానాలలో కూటమి బలంగా కనిపించడమే కాదు. మెజార్టీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోగలుగుతుంది. బీహార్, జార్ఖండ్‌లో ఉన్న 54 లోక్‌సభ స్థానాలలో కూడా కూటమి తన బలాన్ని పెంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బెంగాల్, మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్న 49లోక్‌సభ స్థానాల్లో తన బలాన్ని నిలుపుకోగలిగి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ తన లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే పంజాబ్, ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా తన లోక్‌సభ స్థానాలను మెరుగుపరచుకోగలిగితే ఇండియా కూటమి బలమైన కూటమిగా ఆవిర్భవించే అవకాశాలున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్యపార్టీలు కలిసికట్టుగా నాలుగు వందలకు పైగా లోక్‌సభ స్థానాలలో భారతీయ జనతాపార్టీతో పోటీ పడగలుగుతాయి. రాజకీయంగా నాయకత్వపరంగా చూస్తే ఇండియా కూటమి బలంగానే కనిపిస్తుంది. దరిదాపు 16 రాష్ట్రాల్లోకూటమికి బలమైన నాయకులు నాయకత్వంఉంది. పదిరాష్ట్రాలలో అధికారంలో ఉన్నది కూటమి అధికారంలో ఉన్న ఈ పదిరాష్ట్రాలలో 223లోక్‌సభ స్థానాలున్నాయి. కానీ కూటమిని ఐక్యంగా సమన్వయంతో నడిపేనాయకత్వం మాత్రం కనబడటంలేదు. లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో ఇప్పటివరకు కూటమికి ఛైర్మన్‌ని కానీ కన్వీనర్‌నీ కానీ నియమించుకోలేని స్థితిలో కూటమిఉంది. ఛైర్మన్‌గా మల్లిఖార్జున ఖర్గేని నియమించాలనే ప్రతిపాదన ప్రతిపాదనగానే మిగిలిపోయింది. కన్వీనర్‌గా ఉండటానికి నితీష్ కుమార్ ఇష్టపడలేదు. మరోకవైపు కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి నచ్చక మిత్రులతో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుతో ప్రధాన పార్టీలైన సమాజ్‌వాది పార్టీ తృణమూల్



కాంగ్రెస్‌పార్టీ ఆమ్ ఆద్మీపార్టీ దాదాపు కూటమి నుండి వైదొలిగి ఒంటరిగా పోటీచేయడానికి సిద్ధపడినాయి.నితీష్‌కుమార్ కూడా కూటమి నుండి వైదొలగాలనే నిర్ణయానికి వచ్చినట్లుగానే కనపడుతుంది.అదేజరిగితే లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఓడించి అధికారంలోకి రావాలనే కాంగ్రెస్ ఆశలకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతుంది. మధ్యప్రదేశ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అఖిలేష్ యాదవ్‌తో వ్యవహరించిన తీరుతో బెంగాల్‌లో మమతా బెనర్జీతో సమన్వయం చేసుకోలేకపోవడం, ఢిల్లీ, పంజాబ్,గుజరాత్, హర్యానాలలో ఆమ్ ఆద్మీతో అవగాహనకు రాలేకపోవడంతోపాటు కేరళలో కూడా వామపక్షాలతో సమన్వయం చేసుకోవడం కాంగ్రెస్‌కి కత్తిమీద సామే. దీనికితోడు నితీష్‌కుమార్ వ్యవహారశైలి బీహార్‌లో గందరగోళ పరిస్థితికి దారితీస్తుంది. ఇండియా కూటమిలో కొత్తగా చేరిన తృణమూల్ కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీసమాజ్‌వాది పార్టీ జేడియులతో సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నవేళఇండియా కూటమి ఐక్యంగా బిజెపిని ఎదుర్కోగలదా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. బిజెపిని ఓడించాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం నెరవేరాలంటే కాంగ్రెస్‌పార్టీకి గతంలో అలవాటులేని తన డిఎన్‌ఏలో లేని త్యాగాలకు సిద్ధపడాలి.లేకపోతే బిజెపిని ఓడించాలనే మాట అటుఉంచి కనీసం పోటీ ఇచ్చేస్థాయిలో కూడా ఉండకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతోపాటు బీహార్‌లో ఆర్‌జెడి కూటమి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ కూటమి, మహారాష్ట్రలో అఘాడికూటమి, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ, జార్ఖండ్‌లో జేయంయం కూటమి, తమిళనాడులో డిఎంకె కూటమి,కేరళలో వామపక్షాలతోకలిసి గెలవడానికి కాంగ్రెస్ సహకరించకపోతే బిజెపిని గెలిపించడానికి కాంగ్రెస్ సహకరించినట్లుగానే భావించాలి.గతం నుండి గుణపాఠాలు నేర్చుకొని కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధం కాకపోతే రాజకీయంగా కాంగ్రెస్‌పార్టీ భారీ మూల్యం చెల్లించుకునే అవకాశాలే కనపడుతున్నాయి. 1984 తర్వాత కాంగ్రెస్ ఏ ఎన్నికలలోనూ ఒంటరిగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేదు. 1994లో రాజీవ్ గాంధీ మరణం వలన వచ్చిన సానుభూతితో మైనార్టీ ప్రభుత్వాన్ని 2004, 2009లో భాగస్వామ్యపక్షాలతో మాత్రమే కాంగ్రెస్‌సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగింది. కీలక రాష్ట్రాలైన బీహార్,ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్,రాజస్థాన్,గుజరాత్,బెంగాల్, మహారాష్ట్రలలో కాంగ్రెస్ తనబలాన్ని పెంచుకోకుండా అధికారాన్ని ఆశించడం పగటి కలగానే భావించాలి.కాబట్టి ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలు బలంగా ఉన్న కాంగ్రెస్ పెద్దన్నపాత్రను పోషిస్తూ పట్టువిడుపులతో వ్యవహరించకపోతే కాంగ్రెస్ అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి బిజెపికి అప్పగించాల్సివస్తుంది. ఈ దశాబ్దకాలంలో కాంగ్రెస్ సాధించిన చెప్పుకోదగ్గ విజయం ఏమిటంటే 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటుచేయడమే కాబట్టి భేషజాలకి పోకుండా వ్యూహాత్మకంగా రాజకీయ అవసరాల కోసం అవకాశాల కోసం ప్రత్యర్థిపై పైచేయిసాధించడం కోసం కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధపడాలి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ముఖ్యంగా నితీష్‌కుమార్, మమతాబెనర్జీ, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లకి బిజెపిని ఓడించేవిషయంలో కాంగ్రెస్‌పై నమ్మకంపోయినట్లుగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ఓటమి అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన కర్పూరి ఠాకూర్‌కి భారతరత్న ఇచ్చిన తర్వాత కాంగ్రెస్‌పార్టీ బిజెపిని ఓడించలేదనే అభిప్రాయంతో నితీష్‌కుమార్ ఉన్నట్లుగా కనిపిస్తుంది. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన నితీష్‌కుమార్ కూటమి నుండి బయటికివెళ్లిపోతే కూటమికి పెద్ద దెబ్బగానే భావించాలి.కలహాల కాపురంగా మారిన ఇండియా కూటమి బలమైన బిజెపిని ఎలా ఎదుర్కొంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇండియా కూటమిలో పరిణామాలపై బిజెపి స్పందిస్తూ పెళ్లికి ముందే విడాకులు అని విమర్శించడం చూస్తుంటే యుద్ధానికి ముందే ఇండియా కూటమి చేతులెత్తేసినట్లుగా కనిపిస్తుంది. బిజెపిని బలంగా ఎదుర్కోవడానికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు,దళితులు,ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతోపాటు,నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచి చూద్దాం. ●

# సూడాన్‌లో తక్షణ కాల్పుల విరమణ అవసరం

డి.జె.మోహన్‌రావు

ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు, సూడానీస్ ఆర్మ్‌ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్‌లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, లిబియాలో సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి, తక్షణ కాల్పుల విరమణ అవసరం. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్‌లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పని చేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసం కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇప్పుడు గతంలో కంటే ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ, దీర్ఘకాలిక పరిష్కారాలవైపు వెళ్లడానికి అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటివరకు సూడాన్,పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికిపైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది. కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి యుఎన్ హై కమిషన్ నియమించిన మానవ హక్కుల నిపుణులు నొయిసర్ హింసను తక్షణమే ముగించాలని, పౌర పాలనకు మారాలని పిలుపునిచ్చారు. సూడానీస్ ఆర్మ్‌ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్నందున, మానవ హక్కులు, అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరు పక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శిం చడం చాలా కీలకం అన్నారు. జాతిపరంగా ప్రేరేపించబడిన హింస, ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా దార్ఫర్ ప్రాంతంలో ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్, అనుబంధ అరబ్‌మిలీషియా ఆఫ్రికన్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకుపైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతోసహా మానవతా సహాయం రక్షణ అవసరం. సూడాన్ అత్యంత సారవంతమైన భూమి. లక్షలాది మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటున్నారు.అయితే అపారమైన అవసరం ఉన్నప్పటికీ కొనసాగుతున్నశత్రుత్వాలు, నిరంతర అభద్రత మానవతావాద కార్మికులపై దాడులు, బ్యూరోక్రాటిక్ అడ్డంకుల కారణంగా సహాయం అందించడం చాలా సవాలుగా ఉందని నొయిసర్ పేర్కొన్నారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కనీసం 45మంది సహాయ కార్మికులు చంపబడ్డారు. లేదా నిర్బంధించబడ్డారు.దాదాపు అందరూ సూడానీస్ జాతీయులు. ఇంధన కొరత, మానవతా సిబ్బంది సరఫరాల కదలికను ప్రభావితం చేస్తూనే ఉంది. పౌరులను రక్షించే ప్రాథమికబాధ్యత కలిగిన సూడాన్ ప్రభుత్వం, అవసరమైన వారందరికీ తగినంత సహాయం అందేలా చూడాలి. ●

# అయోమయంలో ప్రజాపాలన దరఖాస్తుదారులు!

కైలసాని శివప్రసాద్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారంటీల లబ్ధిదారుల ఎంపికకు తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఇటీవల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అభయహస్తం గ్యారంటీలకు ఒక కోటి ఇరవై అయిదు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారులలో కోటీ పది లక్షల మంది అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోగా మిగిలిన వారు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం చేసుకోవడం గమనార్హం. అభయహస్తం గ్యారంటీలలో మహాలక్ష్మి,గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్న కోటిమందికి పైగా మహిళలు ఆపథకాల అమలుకు ఎదురు చూస్తున్నారు.అదే సమయంలోఈ పథకాలను అమలుచేయడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిపై దరఖాస్తు దారులలో అనేక అనుమానాలు ఉన్నాయి.స్పష్టత లోపించిన దరఖాస్తుఫారం దరఖాస్తుదారుల డేటా ఎంట్రీలో అధికారులు అనుసరించిన నిర్లక్ష్యవైఖరి, దరఖాస్తు పరిస్థితి తెలుసుకునేందుకు హడావుడిగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పని చేయని వెబ్‌సైట్ దానికి ప్రధాన కారణం.దరఖాస్తు ఫారంలో పూర్తిగా స్పష్టత లోపించింది. ప్రజాపాలన దరఖాస్తు ఫారంచూడగానే సామాన్యమానవునికి సైతం అనేక అనుమానాలు తలెత్తుతాయి.అందుకు తగ్గట్టుగానే దరఖాస్తుఫారంలో ప్రభుత్వం వారు అడిగిన వివరాలలో మొదటి దాంట్లోనే దరఖాస్తుదారులకు అనేక అనుమానాలు కలిగాయి. మొదటి వివరంలో దరఖాస్తుదారుని పేరు అడుగుతూ బ్రాకెట్లోఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దాని కింద ఇచ్చిన ఐచ్ఛికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు.పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని దానిఅర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని మహిళ వివరాలు అడుగుతూ బ్రాకెట్లో ఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దానికింద ఇచ్చినఐచ్ఛికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు. పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని అర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని వివరాలు అడుగుతూ అదనపు కాలం ఉండాలి. ఆ కాలం లేదు. కనుక రాష్ట్రవ్యాప్తంగా వేలాది పురుషులు వారి పేరుమీద దరఖాస్తు నింపుకుని గంటల తరబడి క్యూలో నిల్చొని దరఖాస్తు సమర్పించారు. అదే విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళకు ఇచ్చే 2500 రూపాయలు అవసరమైన వారు టిక్కుకొట్టమని దరఖాస్తులో ఐచ్ఛికంలో ఇచ్చారు.మహిళల బ్యాంకు ఖాతా వివరాలు అడగలేదు. దాంతో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు చేసే ఆర్థిక సాయం.బ్యాంకుల ద్వారా చేస్తారా?ఎలా చేస్తారు అనే అనుమానాలు మహిళల్లో బలంగాఉన్నాయి. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకంకొరకు గ్యాస్ నంబర్,గ్యాస్ డీలర్ పేరు, సంవత్సరానికి ఎన్ని సిలిండర్‌లు వాడుతారు.అనే వివరాలు అడిగారు. సంబంధిత గ్యాస్ బిల్ మాత్రం అడుగలేదు. సంవత్సరానికి కుటుంబానికి అవసరమైన సిలిండర్‌లు 500 రూపాయలకు ఇస్తారా?లేక పరిమితి సంఖ్యలోఇస్తారా? పరిమిత సంఖ్యలో ఇస్తేఎన్ని సిలిండర్‌లు ఇస్తారు? అనేటటువంటి ఈ పథకంలో ఉన్న అనేక అనుమానాలకు ఇంతవరకు స్పష్టతలేదు. రైతు భరోసా పథకం కింద ఇచ్చే పదిహేను వేల రూపాయ ఆర్థికసహాయం కొరకు రైతు,కౌలుదారులు,పట్టాదారు పాసు పుస్తకం నంబర్, సర్వేనంబర్,విస్తీర్ణం వివరాలు అడిగారు. సంబంధిత పత్రాలుమాత్రం అడగలేదు.కొత్తవారు మాత్రమే చేసుకోవాలా ?అనే దానిపై స్పష్టత లేకపోవడంతో ప్రస్తుతం రైతుబంధు పొందే రైతులు కూడా వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు.ప్రస్తుతం రైతుబంధు పొందేవారు తిరిగి రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించిన మూడు రోజుల తరువాత స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా అప్పటికే ప్రస్తుతం రైతుబంధు పొందుతున్న వేలాదిమంది రైతులు క్యూలోనిల్చొని రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం పింఛను పొందుతున్నవారు మళ్లీ చేయూత పథకానికి ధరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని పొందుపరచిన వారు రైతు భరోసా పథకానికి స్పష్టత ఇవ్వడం విస్మరించడం ఆశ్చర్యకరం. అదే విధంగా వ్యవసాయ కూలీలకు చేసే ఆర్థిక సహాయం కొరకు ఉపాధి హామీ కార్డు నంబర్ అడిగారు కానీ సంబంధిత పత్రం మాత్రం అడగలేదు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని అర్హులైన వారికి ఇంటి నిర్మాణానికిఆర్థిక సహాయం కొరకు టిక్కుకొట్టమని దరఖాస్తులో పొందుపరిచారు.దీని ప్రకారం ఇంటి స్థలం ఉన్నవారికే అయిదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అర్థమవుతుంది. ఇంటిస్థలం లేనివారి ప్రస్తావన దరఖాస్తులో ఎక్కడా ప్రస్తావించిన దాఖలాలులేవు.తెలంగాణ రాష్ట్రసాధన కొరకు ఉద్యమాలుచేసిన, అమరులైనవారికి 250గజాల ఇళ్లస్థలం ఉచితంగా ఇచ్చేందుకు వారి యఫ్.ఐ.ఆర్ నంబర్, సంవత్సరం,డెత్ సర్టిఫికెట్ నంబర్‌లు అడిగారు.దానిపై కూడా సంబంధిత కుటుంబాల నుంచి అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహజ్యోతి ద్వారా ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకానికి కేవలం విద్యుత్ సర్వీస్‌నంబర్ మాత్రమే అడిగారు. సంబంధిత బిల్లు మాత్రంఅడగలేదు. అభయహస్తం దరఖాస్తు ఫారంకు కేవలం ఆధారకార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు మాత్రమే జతపరచమని నిబంధన పెట్టారు. కేవలం ఆధార కార్డు, రేషన్‌కార్డులతో అభయహస్తం గ్యారంటీలకు అన్నింటికీ లబ్ధిదారులను ఎలాఎంపిక చేస్తారో మేధావులకుసైతంఅంతు చిక్కడం లేదు.దరఖాస్తుదారుల డేటాఎంట్రీనిజనవరి 17వ తేదీ పూర్తిచేయమని ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.కేవలం పది రోజులలో కోటికి పైగా దరఖాస్తుల డేటాను ఎంట్రీచేయడం కష్టంగా భావించిన అధికారులు ఆ బాధ్యతను ప్రైవేటువ్యక్తులకు అప్పగించారు. ప్రైవేటువ్యక్తులచేతిలోని అభయహస్తం దరఖాస్తులుబ్రిడ్జిలపై, రోడ్లపై ద్విచక్రవాహనాలలో తీసుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో తెగచెక్కర్లు కొట్టాయి.ఇకనైనా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న తప్పులను సరిదిద్ది, విధి విధానాలపై స్పషత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన అర్హులైన దరఖాస్తు దారులందరికీ అభయహస్తం గ్యారంటీలు అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ●

# పిల్లల రిపోర్ట్ కార్డ్..మీ విజిటింగ్ కార్డ్ కాదు

## 'పరీక్షా పే చర్చ'లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 29:** పరీక్షల ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు ప్రధాని మోడీ సోమవారం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని భారత మండపంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రధాని పలు సలహాలు, సూచనలిచ్చారు.

పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి పెంచకూడదన్నారు. 'మీ పిల్లలను మరొకరితో పోల్చకూడదు. అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. ఇతర పిల్లలను పోలుస్తూ తల్లిదండ్రులు, టీచర్లు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి వచ్చే రన్నింగ్ కామెంట్రీతో విద్యార్థులు ప్రతికూల ఆలోచనల్లోకి వెళ్తారు. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టును తమ సొంత విజిటింగ్ కార్డుగా భావిస్తారు. ఎవరినైనా కలిసినప్పుడు లేదా ఎక్కడికైనా వెళ్లినప్పుడు వారి పిల్లల గురించి గొప్పగా చెబుతారు. అది కరెక్ట్ కాదు' అని తల్లిదండ్రులకు ప్రధాని సూచించారు.

'ఉపాధ్యాయులు తమ పనిని కేవలం ఉద్యోగంగా భావించకూడదు. విద్యార్థుల జీవితాలను బలోపేతం చేసే సాధనంగా మార్చుకోవాలి' అని ఉపాధ్యాయులకు ప్రధాని సూచించారు. 'పోటీ, సవాళ్లు మన జీవితంలో ఎంతో ప్రేరణ కలిగిస్తాయి. కానీ అవి ఆరోగ్యకరంగా ఉండాలి. ఏ విషయంలోనూ పక్క వాళ్లతో పోటీ పడొద్దు. మీతో మీరే పోటీపడండి' అని విద్యార్థులకు తెలిపారు.

'విద్యార్థులు మన దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంది. అందువల్ల ఈ ప్రోగ్రామ్ నాక్కూడా పరీక్ష లాంటిదే' అని మోడీ వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా ప్రధాని మోడీ ఈ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొవిడ్ కారణంగా నాలుగో ఎడిషన్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. యేటా ఈ ప్రోగ్రామ్‌కు విద్యార్థులు, ఒక టీచర్‌తో పాటు కళా ఉత్సవ్ విజేతలు హాజరయ్యారు.



# ఎవరెస్టు ఎక్కిన రెండేళ్ల చిన్నోడు

**న్యూఢిల్లీ, జనవరి 29:** మాటలు నేర్చుకునే వయసులో బ్రిటీష్‌కు చెందిన రెండేళ్ల బుడ్డోడు టాట్ కార్టర్ అందరినీ ఆశ్చర్యపరిచే పనిచేశాడు. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన పర్వతారోహకునిగా టైటిల్‌ను దక్కించుకుని అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను చేరుకున్న అతి పిన్న వయస్కునిగా టాట్ కార్టర్ నిలిచాడు. గతంలో చెక్ రిపబ్లిక్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు చేరుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా టాట్ కార్టర్ సాధించిన విజయంపై అతని తల్లిదండ్రులు సంతోషంలో మునిగితేలుతున్నాడు. ఈ ఘనత సాధించేందుకు టాట్ కార్టర్‌కు శ్వాస సంబంధిత శిక్షణ అందించామన్నారు. దీనికి తోడు టాటన కార్టర్‌కు ఎవరెస్టు అధిరోహణ సమయంలో ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు అందించామన్నారు. టాట్ కార్టర్ తన తల్లిదండ్రులతో పాటు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా టాట్ కార్టర్ తండ్రి ఒక ప్రకటనలో తమ కుటుంబం యేడాదిగా ఆసియా పర్యటనలో ఉన్నదని, తన కుమారుడు టాట్ కార్టర్ 2023, అక్టోబరు 25న తమతో పాటు ఎవరెస్టును అధిరోహించాడని తెలిపారు. తాను స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో నివాసముంటున్నానని, ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని ఆయన తెలిపాడు. తాము శ్రీలంక, నేపాల్, మాల్దీవులతో సహా అనేక దేశాలను సందర్శించామని, ఎప్పటికప్పుడు వైద్య నిపుణుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## ఇడి ఎదుట హాజరైన లాలూప్రసాద్

**పాట్నా, జనవరి 29:** ల్యాండ్ ఫర్ జాబ్ స్కామ్ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముందు హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆయన ఇడి కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మిషా భారతి, ఆయనకుమార్తెకూడా ఇడి కార్యాలయానికి వచ్చారు. పెద్ద సంఖ్యలో ఆర్జేడీ కార్యకర్తలు కూడా ఇడి కార్యాలయం వెలుపల గుమిగూడారు. కార్యాలయం బయట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. జనవరి 19న లాలూయాదవ్ ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌లకు ఇడి సమన్లు జారీచేసింది. పాట్నాలోని లాలూ యాదవ్ భార్య రబ్రీ దేవి నివాసానికి ఇడి నోటీసును అందచేసింది. జనవరి 29, 30 తేదీల్లో తమ ఎదుట హాజరుకావాలని కోరింది. ఇడి చర్యను ఆర్జేడీ నాయకత్వం విమర్శించింది. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగిస్తోందని ఆరోపించారు. 'ఇది కొత్త విషయం కాదు, తమతో సహకరించని పార్టీలకు కేంద్రం ఇడి సమన్లను పంపిస్తుంది. ఎక్కడికి వెళ్లినా ఇడికి సహకరించి, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నాం' అని మిసా భారతి తెలిపారు.

# మూడో ప్రపంచయుద్ధం అంచున ఉన్నాం: ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 29:** జోర్డాన్‌లోని తమ దేశ సైనిక స్థావరంపై డ్రోన్ దాడుల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోవడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణించింది. వీటిని దీటుగా స్పందిస్తామని అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాలపై స్పందించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అగ్రరాజ్యానికి ఇదో భయంకరమైన రోజు అన్నారు. బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, అమెరికా బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నామని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటి ఘటనలు చోటుచేసుకునేవి కాదన్నారు. 'బైడెన్ ప్రభుత్వ బలహీనత కారణంగా ఈ విషాదం చోటు చేసుకుంది. నేను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటిది సంభవించే అవకాశమే లేకపోయేది. ఉక్రెయిన్ యుద్ధం కూడా



జరిగేది కాదు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనేది. దీనికి విరుద్ధంగా ప్రస్తుతం మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నాం' అని సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను పదవి నుంచి దిగిపోయే సమయానికి ఇరాన్ చాలా బలహీనంగా ఉండేదన్నారు. కానీ బైడెన్ వచ్చిన తర్వాత ఆ దేశానికి వేలకోట్లడాలర్లు వెళ్తున్నాయని, తద్వారా మధ్యప్రాచ్యంలో రక్తపాతానికి కారణమవుతోందని ఆరోపించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను బైడెన్ ప్రభుత్వం తిప్పికొట్టింది. జాతీయ భద్రతను రాజకీయం చేయాలని ప్రయత్నిస్తోన్న వారి మాటలు అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా ఇటువంటివి దేశ భద్రతకు హానికరమని పేర్కొంది. ఇదిలా ఉండగా, సిరియా సరిహద్దులోని ఈశాన్య జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఆ ఘటనల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, 34 మంది గాయపడ్డారు. వీరిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు ఈ దాడికి పాల్పడినట్లు అమెరికా భావిస్తోంది. వీటిని ఖండించిన ఇరాన్, ఇందులో తమ ప్రమేయం లేదని తెలిపింది.

# లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడంలేదు

## మాజీ సిఎం ఎం దిగ్విజయ్‌సింగ్

**రాజ్‌ఘర్(ఎంపి), జనవరి 29:** మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వృద్ధనేత మాజీముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ తాను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. తాను ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిని అని అందువల్ల తాను తిరిగి లోక్‌సభకు పోటీచేసే ప్రసక్తిరాద న్నారు. మరో రెండేళ్లపాటు తన పదవీకాలం ఉందని అందువల్ల లోక్‌సభకు పోటీచేయనని రాజ్‌ఘర్ జిల్లాలోని కిల్చిపూర్‌ప్రాంతంలో ఆయన మీడియాకు చెప్పారు. 2019లో భోపాల్‌స్థానం నుంచి ఆయన పోటీచేసారు. అయితే బిజెపికి చెందిన ప్రగ్యాసింగ్ టాకూర్ చేతిలో 3.65 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజ్‌ఘర్ లోక్‌సభ స్థానం దిగ్విజయ్‌సింగ్ స్వస్థలంలోనిదే కావడం గమనార్హం. గుణ జిల్లాలోని రాఘోఘర్ అసెంబ్లీస్థానంనుంచే ఆయన పోటీచేసేవారు. ఈ అసెంబ్లీ సెగ్మెంట్ రాజ్‌ఘర్ పార్లమెంటరీ స్థానంపరిధిలో ఉంది. రాజఘర్‌లోక్‌సభ నియోజక వర్గానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని దిగ్విజయ్ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోమొత్తం 29 లోక్‌షభ స్థానాలున్నాయి. బిజెపి వీటిలో 28 స్థానాల్లో కొనసాగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానంలో గెలిచింది.

# జార్ఖండ్ సిఎం ఆచూకీ తెలియడంలేదు: ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఆచూకీ తెలియడంలేదని ఇడి అధికారులుప్రకటించారు. ఇడి అధికారుల బృందం సోమవారంఉదయం జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ నివాసానికి వెళ్లారు. అయితే ఆయన తన నివాసంలో అందుబాటులో లేరు. ఇప్పటివరకూ తొమ్మిది సార్లు సమన్లుజారీచేసిన ఇడి అధికారులు ఇక ఆయన ఆచూకీ తెలియడం లేదని ప్రకటించారు.

అర్ధరాత్రి వేళలోనే ఆయన తన నివాసం నుంచి బయటికి వెళ్లిపోయారని, ఆయన ఎక్కడ ఉన్నదీ నిర్దిష్టమైన ప్రాంతం తెలి యడంలేదని, అయితే దర్యాప్తు కొనసాగుతోం దని ఇడి అధికారులు వెల్లడించారు. భూకుంభ కోణానికి సంబందించి దర్యాప్తుచేస్తున్న ఇడి అధి.కారులు సోరెన్ ఢిల్లీ నివాసంలో కూడా తనిఖీలు చేసారు. అక్కడ కూడా ఆయన ఆచూకీ తెలియ డంలేదని తేలింది. సోరెన్ ఈడీ అధికారులు జారీచేసిన సమన్లను తొమ్మిదిసార్లు తప్పించు కున్నారు. ఈసారి జనవరి 29 లేదా 31వ తేదీ అందుబాటులో ఉండేదీ లేనిదీ తెలియజేయాలని ఇడి ప్రకటించింది. ఈసారి ఇక విచారణకు రాకుంటే ఆయన అరెస్టు తప్పదనే దర్యాప్తు వర్గాలు చెపుతున్నాయి. జనవరి 31వ తేదీ తనను ప్రశ్నించవచ్చని సోరెన్ తన సమ్మతిని తెలియజేసారు. ఆరోజు దర్యాప్తు అధికారుల ముందుకు వస్తానని చెప్పారని సిఎంఒ కార్యాలయం చెపుతోంది. ఈలోపు సోరెన్ తనకు ఉన్న అన్ని లీగల్ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఢిల్లీలో ఒక సీనియర్ న్యాయవాదినికలుసుకున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆయన కోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సోరెన్ హాజరుకానివక్షంలో ఇడి ఆయన వాంగ్మూలం నమోదుచేయలేదు. ఆ తర్వాత ఏడుగురు ఇడి అధికారులు జార్ఖండ్ భవన్‌కువెళ్లి సోరెన్ ఆచూకీకోసం వాకబుచేసారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం సోరెన్ ఒంటి గంటకు బయలుదేరి తిరిగి రాత్రి మళ్లీ 8.30 గంటలకు వచ్చినట్లు తెలుస్తోంది. నలుగురు ఇడి అధికారులు ఇప్పటికేసోరెన్‌నివాసంలో ఉన్నారు. ఆయన డ్రైవర్‌నుకూడా ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీనే ఈడీ అధికారులు మొదటిసారి సోరెన్ విచారణ నివేదికను నమోదుచేసారకు. రాంచిలోని అధికారిక నివాసంలోనే ఆయన నుంచి విచారణ నివేదిక తీసుకున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంకింద ఆయన్ను ఈడీ విచారణచేస్తోంది. మొదటిసారి ఇడి అధికారులు ఏడు గంటలపాటు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన సోరెన్‌కు జార్ఖండ్ హైకోర్టు ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. సోరెన్ ప్రెస్ సలహాదారు నివాసంపై ఈడీ అధికారులు దాడులుచేసారు. మరో మాజీ ఎమ్మెల్యే ఇంటిని కూడా సోదాచేసారు. 2022 నుంచి ఈడీ అధికారులు వందకోట్ల విలువైన భూకుంభకోణంపై దర్యాప్తుచేస్తున్నారు. అక్రమ మైనింగ్ ద్వారా సోరెన్ వందకోట్లమేర ఆర్జనచేసారన్నది అభియోగం. ఈకేసులో ఇప్పటివరకూ ఇడి 14 మందిని అరెస్టుచేసింది.

## అదే జరిగితే.. మూడో ప్రపంచ యుద్ధమే: జెలెన్‌స్కీ

**బెర్లిన్, జనవరి 29:** రష్యాతో జరుగుతున్న ఘర్షణ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. అమెరికాసహా అనేక దేశాలు తమకు మద్దతుగా నిలుస్తున్న నేప థ్యంలో ఏమైనా జరగొచ్చని వ్యాఖ్యానించారు. ఈ విషయం జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌కు కూడా తెలుసని పేర్కొన్నారు.

ఒకవేళ నాటో కూటమిలోని సభ్య దేశంపై రష్యా దాడి చేస్తే, అది మరో ప్రపంచ యుద్ధానికి నాందిగానే భావించాల్సి ఉంటుందన్నారు. జర్మనీ పర్యట నలో ఉన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెర్లిన్ నుంచి టారస్ క్రూజ్ క్షిపణులు అందకపో వడంపై తాను పెద్దగా నిరాశ చెందలేదని జెలెన్‌స్కీ అన్నారు.

# భారత్‌తో మెక్రాన్ బిగ్ డీల్

## ఫ్రాన్స్‌తో బంధంపై చైనా కీలక నిర్ణయం



**బీజింగ్, జనవరి 29:** భారత గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరైన విషయం విదితమే. ఈ సందర్భంగా రక్షణ రంగంలో ఉమ్మడి సహకారంపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ పరిమాణాలు చైనాను ఆందోళనకు గురిచేసినట్లున్నాయి. వెంటనే ఫ్రాన్స్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు బీజింగ్ సిద్ధమైంది. స్వయంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దీనిపై ప్రకటన చేయడం విశేషం. చైనా, ఫ్రాన్స్ మధ్య దౌత్య సంబంధాలకు 60 యేళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ ప్రసంగించారు. "ప్రస్తుతం ప్రపంచం మరోసారి క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ, మానవాళి భద్రత, అభివృద్ధి, శ్రేయస్సు, శాంతి కోసం ఇరు దేశాలు సంయుకనతంగా కొత్త మార్గాన్ని ఆవిష్కరించాల్సిన అవసరం ఉంది. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చైనా ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుంది. ఇరుదేశాల మధ్యవ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు, కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఈ వేడుక మంచి అవకాశంగా భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. అనంతరం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, 'ఫ్రాన్స్ నుంచి అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తుల దిగుమతులను పెంచుకుంటాం. ఆ దేశ సేవలను మరింత విస్తరించుకుంటాం. చైనా కంపెనీలకు మెక్రాన్ సర్కారు కూడా ఇలాంటి వ్యాపార అవకాశాలనే కల్పిస్తుందనే ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. న్యూఢిల్లీకి ఫ్రాన్స్ కీలకమైన రక్షణ భాగ స్వామిగా మారుతున్న వేళ, మెక్రాన్ పర్య టన బీజింగ్‌కు కంటగింపుగా మారింది. ఈ పర్యటన సందర్భంగా భారత్, ఫ్రాన్స్ మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగాయి. రక్షణ ఉత్ప త్తుల అభివృద్ధి, తయారీతో పాటు సైనిక అవసరాలకు సాంకేతిక సహకారం అందించుకో వడానికి ఓ రోడ్‌మ్యాప్ రూపకల్పనపై ఇరు దేశాలు నిర్ణయానికి వచ్చాయి. దీంతో పాటు వ్యూహాత్మక హిందూ మహా సముద్రం, ఇండో- పసిఫిక్ ప్రాంతంలో పరస్పరసహకారంపైనా మెక్రాన్, మోడీ చర్చలు జరిపారు. ఇది డ్రాగన్‌ను కలవరపెడుతోంది.

# చిన్నారులపై లైంగిక హింసకేసులు 96% పెరుగుదల

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలో చిన్నారులపై లైంగిక హింస కేసులు భారీగా పెరుగుతున్నాయి. 2016 నుంచి 2022 వరకూ ఉన్న గణాంకాలనుచూస్తే 96శాతం కేసులు పెరిగినట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. బాలలహక్కులపై అవగాహనపెరగాల్సి ఉందని, బాలల హక్కులసంస్థ ఎన్జీఒ క్రైం ప్రతినిధి సుబేందు భట్టాచార్జీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఆన్‌లైన్ పోర్టళ్లు, పటిష్టమైన హెల్ప్‌లైన్లను ఏర్పాటుచేసి వెంటనే ఫిర్యాదులు అందేటట్లు అవగాహన పెంచాలని ఈకేసుల విచారణకు ప్రత్యేక ఏజెన్సీలను నియ మించాల్సిన అవసరం ఎంతో ఉందని భట్టాచార్జీ తెలిపారు. 2016 నుంచి క్రై సంస్థ నిర్వహించిన సర్వేప్రకారం చూస్తే కేసులు భారీగాపెరిగాయి. 2021-2022 సంవత్సరాల్లోకూడా 6.9శాతం



కేసులుపెరిగాయి. ఐపిసి, ఇతర స్థానిక చట్టాల ప్రకారంచూస్తే మొత్తంగా ఐదేళ్ల కాలంలో 96.8 శాతం కేసులు పెరిగినట్లు తేలింది. 2022లో 38,911 కేసులు నమోదయ్యాయి. 2021లో 36,381 కేసులు నమోదు అయినట్లు తేలింది. అదే 2020లో 30,705 కేసులు, 2019లో 31,132 కేసులు, 2018లో 30,917 కేసులు చొప్పున చిన్నారులపై లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. 2017లో 27,616 కేసులు నమోదుకాగా 2016లో 19,765 కేసులు నమోదయినట్లు ఎన్సీఆర్బీ గణాంకాలు చెపుతున్నాయి. గతంకంటే ఈనేరాలపై అవగాహన పెరిగిందని,ఫిర్యాదుల సంఖ్యపెరిగిందంటే బాధితుల్లో అవగాహన పెరుగుతున్నట్లు భావించాలని భట్టాచార్జీ అన్నారు.

అయితే హైప్రొఫైల్ కేసుల విచారణలో పౌరసంఘాలు, వివిధ మతా లకు చెందిన సంఘాలను కూడా భాగస్వాము లను చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యా దులు చేస్తే సమాజంలో పరువు పోతుందన్న భావననుంచి మరింతగా బయటకు రావాల్సి ఉంటుందని, అలాగే కులపంచాయతీలతో పరిష్కారాలను పక్కనపెట్టాలని, అటువంటి వాటిపై కఠిన శిక్షలు వేయాల్సి ఉంటుందన్నారు. ఐపిసితో పాటుప్రత్యేక చట్టాలు పోక్సో వంటి చట్టాలపైనా అవగాహన మరింతపెంచాలన్నారు.

## సాహసం మిగిల్చిన విషాదం


**బ్యాంకాంక్, జనవరి 29:** సమయానికి పారాచూట్ తెరుచుకోకపోవడంతో ఓ స్కైడైవర్ ప్రాణాలు కోల్పోయారు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్‌షైర్‌కు చెందిన నాథీ ఒడిన్సన్ (33) స్కైడైవింగ్ చేసేందుకు శనివారం పట్టాయాలోని ఓ రిసార్టుకువచ్చాడు. తనస్టంట్‌కోసం ముందస్తు అనుమతి తీసుకోలేదు. కిందనుంచిఅతడి స్నేహితుడు విడియో తీస్తుండగా ఓ భవనం 29వ అంతస్తు నుంచిదూకాడు. కానీసమయానికి పారాచూట్ తెరుచుకోలేదు. దాంతో అతడు వేగంగా ఓ చెట్టును తాకి, నేలపై పడిఅక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు నిర్ధారించారు.

# మాల్దీవుల అధ్యక్షుడి పదవీచ్యుతికి కసరత్తులు

**మాలే,జనవరి 29:** చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మోయిజ్జును పదవీచ్యుతుణ్ణిచేసేందుకు ప్రతిపక్షం బలంగా ప్రయత్నిస్తోంది. మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీకి పార్లమెంటులో మెజార్టీ ఉంది. ఈమేరకు సంతకాలసేకరణ ఇప్పటికే ప్రారంభించింది. అభిశంసన తీర్మానంప్రవేశపెట్టేందుకు ఎండిపి గట్టిపట్టుదలతో ఉంది. మొయిజ్జు తనకు తానుగా ఏకపక్షంగా చైనా సానుకూలపోకడలుఅనుసరిస్తున్నారని, మాలేలో లంగరువేసేందుకు చైనా నిఘా నౌకకు అనుమతించడంపై ప్రతిపక్షం మండిపడుతోంది. ఇప్పటికే పార్లమెంటులో ఎంపిలు బాహాబాహీకి దిగి పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఆ తర్వాతనే ప్రతిపక్షం పదవీచ్యుతి కార్యాచరణకు దిగివచ్చింది. పార్లమెంటు ఆమోదంక ఓసం ఇందుకు సంబంధించి ఆదివారం జరగాల్సి ఉండగా ప్రభుత్వ ఎంపిలమధ్యనే హింసాత్మక ఘర్షణ ప్రారంబం అయింది. పిపిఎం, పిఎన్‌సి పార్టీల మధ్యనే భారీఎ త్తున ఘర్షణ చెలరేగిన సంగతి తెలిసిందే. గడచిన కొన్ని వారాలుగా అధ్యక్షుడు మొయిజ్జు భారత్‌వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నారు. దీనితో అంతర్గతంగానే ఆయనకు బలమైన నిరసన ఎదురయింది. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్ పర్యటనపై ఆదేశ ఎంపిలు, మంత్రులుచేసిన వ్యాఖ్యలతో దౌత్యబంధాలు కూడా బెడిసికొట్టాయి. ముగ్గురు మంత్రులు అభ్యంతరకర వ్యాఖ్యలుచేసి పదవులుపోగొట్టుకున్నారు.

దీనికితోడు అధ్యక్షుడు మొయిజ్జు కూడా ద్వీపంలో ఉన్న భారత సేనలు వెంటనే ఉపసంహరింప చేయాలని, మార్చి మధ్యస్తం కల్లాదిగిపోకపోతే అందుకు సంబంధించిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. 80 దళాలకుపైగా భారత్ సైన్యం మాలేలో మొహరించింది. గతకొన్నేళ్లుగా ఇక్కడే కొనసాగుతున్నప్పటికీ మొయిజ్జు అనుసరిస్తున్న చైనా సానుకూలధోరణులవల్ల భారత దళాలను ఉపసంహరింపచేయాలని నిర్ణయించారు. దీనిపై మాలేలోని ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేసాయి.

# యేడాదినుంచే నితీష్ ఘర్‌వాపసీకి బిజెపి ఎత్తులు!



**పాట్నా, జనవరి 29:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మళ్లీఎన్డీయేలోకి తెచ్చేందుకు ఏడాది క్రితంనుంచే మిషన్ బీహార్ 2024 ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఎన్డీయే పరిధిలోకి వచ్చేందుకు అనువైన వాతావరణం సృష్టించడానికి బిజెపికి ఏడాదికాలం పట్టింది. సరిగ్గా మరో వారం రోజులకు ప్రధానిమోడీ బీహార్‌లో భారీ ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న సందర్భంలో ఆకస్మాత్తుగా ప్రభుత్వం మారింది. మళ్లీ నితీష్‌కుమారే పాలనపగ్గాలు చేపట్టడం, బిజెపి చెందిన ఇద్దరికి డిప్యూటీ సిఎంలుగా పదవులు లభించడంన చకచకా జరిగిపోయాయి.

బిజెపి వర్గాలకథనం ప్రకారం నితీష్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సంజయ్‌ఝా ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తేలింది. ఈ ప్రణాళిక వర్కౌట్ కావడానికి సుమారు 45రోజులు పట్టింది. బిజెపి కేంద్రనాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే ఇక పావులు చకచకా కదిలాయి. మిషన్ బీహార్‌ను ఐదునెలల కాలంలోనే అమలుచేసారు.

వాస్తవానికి నితీష్‌కుమార్ ఎన్డీయేను రాష్ట్రంలో ఎడారిచేసారు. నితీష్‌పైనా, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్‌పైనా ఎన్డీయే సంధించిన ఆరోపణాస్త్రాలతో నితీష్‌కూడా చకచకా పావులు కదిపి ఆర్జేడితో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేసారు. బీహార్‌లోముఖ్యంగా ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఓటుబ్యాంకు తూట్లుపడుతున్నదని గ్రహించిన బిజెపి వెనువెంటనే చికిత్సాకార్యాచరణ చేపట్టి ముందుగా నితీష్‌కే గేలం వేసింది. దీనికితోడు ఐడియా కూటమిలో కూడా ఆయనకు ఛీఫ్ పదవి ఇవ్వకపోవడం, ప్రధాని అభ్యర్థిగాప్రకటించకపోవడం వంటివి నితీష్‌కు సుతరాము నచ్చలేదు. ఇదే అదునుగా బిజెపి పావులు కదిపింది. జెడియు నాయకులతో సంప్రదింపుల వేగం పెంచింది. ఇందులో భాగంగానే ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిమండలి సమావేశం పాట్నాలో నిర్వహిస్తే అమిత్‌షా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నితీష్‌కూడా హాజరయ్యారు. ఇక అప్పటినుంచి కసరత్తులు మరింత వేగవంతం అయ్యాయి. రాష్ట్రంలో 36 శాతం ఉన్న ఇబిసి ఓటుబ్యాంకుపై నితీష్‌కుమార్‌కు మంచి పట్టు ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ఈ ఓటుబ్యాంకు ఎంతో అవసరమని గుర్తించిన బిజెపి ముందుగా బీహార్ సిఎంనే టార్గెట్‌చేసింది. అన్ని చర్చలు సమగ్రంగా ముగిసిన తర్వాత వచ్చేనెల 4వ తేదీ పశ్చిమ చంపారన్ జిల్లాలో ప్రధానినిర్వహించే ర్యాలీలో నితీష్ పాల్గొంటారు. ఈ మొత్తం తతంగం ఆర్జేడీ చీఫ్ లాలూప్రసాద్; మాజీ డిప్యూటీ తేజస్వియాదవ్‌లుపసిగట్టలేకపోయారు. జెడియు అధ్యక్షుడుగా రాజీవ్‌రంజన్‌సింగ్‌ను తప్పించి నితీష్‌కుమార్ పదవిని చేపట్టినపుడే గుర్తించాల్సిందిపోయి వారు మామూలేనని వదిలేసారు. ఇక మాజీ సీఎం కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడంతో లాలూ కుటుంబానికి మొత్తం కథ అర్థం అయింది. నితీష్‌కుమార్ బహిరంగంగానే మోడీని ప్రశంసించి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్జేడీ నేతలుకూడావెంటనే స్పందించి నితీష్‌కుమార్ కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గేతో అంటకాగారు. ఆర్జేడీ పట్ల విముఖతను నితీష్ క్రమేపీ పెంచుతూ వచ్చారు. ఆర్జేడీ కోటాలోని ముగ్గురు మంత్రులను తొలగించారు. వీరిలో రామ చరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కూడా ఉన్నారు. ఇదే నితీష్‌కుమార్ ఎన్డీయేలోకి వచ్చేందుకు తొలి అంకంగా ఇండియా కూటమి భావిస్తోంది. వాస్తవానికి జనవరి 15వ తేదీనే రావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడుతూ వచ్చింది. తన నిర్ణయాన్ని ప్రత్యేక దూతద్వారా బిజెపికి చేరవేసారు. 2025లో అసెంబ్లీఎన్నికలనాటికి నితీష్‌కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగిస్తారని చెపుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం నరేంద్రమోడీతోకలిసి నితీష్‌కుమార్ ప్రచారంచేస్తారు. ఇప్పటికే ప్రచార ప్రణాళిక ఖరారుచేసారు.

# విజయ్‌చౌక్‌లో ముగిసిన రిపబ్లిక్‌డే వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** గణతంత్రవేడుకుల ముగింపును అధికారంగా సూచించే బీటింట్ రిట్రీట్ సెలెబ్రేషన్స్ దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున గల విజయ్ చౌక్‌లో ఘనంగా జరిగాయి. ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లతోపాటు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌కుచెందిన మ్యూజిక్ బ్యాండ్‌లు ఆకర్షణీయమైన, ఫూట్ టాపింగ్ ఇండియన్ ట్యూన్‌లను ప్లే చేశాయి. ఈ సారి సరి కొత్తగా మాస్ బ్యాండ్ 'శంఖనాథ్ ట్యూన్' తో బీటింగ్ రిట్రీట్ వేడుక ప్రారంభమైంది. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, ప్రధాని నరేంద్ర మోడీ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

మాస్‌బ్యాండ్ శంఖ నాత్ ట్యూన్ అనంతరం వీర్ భారత్,సంగమ్ దుర్, దేశోన్ కా సర్తాజ్ భారత్, భాగరథి, ఫైప్స్ అండ్ డ్రమ్స్ బ్యాండ్ ద్వారా అర్జున తదితన మనోహరమైన ట్యూన్‌లను ప్లేచేశారు. సిపిపిఎఫ్ బ్యాండ్‌లు భారత్‌కే జవాన్, విజయభారత్ ట్యూన్‌లను వినిపించాయి. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాండ్ ప్లే చేసేట్యూన్‌లలో టైగర్ హిల్, రిజాయిన్, ఇన్‌రైసినా, స్వదేశీ ఉన్నాయి.

# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

30 మంగళవారం జనవరి, 2024



# నేడు స్పందనలో వచ్చిన అర్జీలు.186:

## కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



స్పందనలో వచ్చిన అర్జీలపై నిర్ణీత కాలవ్యవధిలోగా చర్యలు తీసుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, డిఆర్ఓ నరసింహులు, టూరిజం ఈడి వి స్వామీ నాయుడు, ఎస్ డి సి కృష్ణ నాయక్ లతో కలిసి కలెక్టర్ మాధవీలత అర్జీలు పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కే .మాధవీ లత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి కి ఆమేరకు సేవలు అందించడం లో జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు.. ఈరోజు స్పందనలో 186 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించామన్నారు. ఇందులో ఆన్లైన్లో 164 , ఆఫ్ లైన్ లో 22 అర్జీలు ఉన్నాయని తెలిపారు. వాటిలో రెవెన్యూ 71 , పంచాయతి రాజ్ 33 , పోలీస్ 15 , విద్యుత్ 12 తదితర శాఖల అర్జీలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, డీఆర్వో జి.నరశింహులు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామి నాయుడు, డియంహెచ్ఓ డా.కె.వేంకటేశ్వర రావు, డిసిహెచ్ఓ డా. ఎమ్. సనత్ కుమారి, ఎస్ ఈ పిఆర్ ఏ బీ వీ ప్రసాద్, సీపీఓ ఎల్. అప్పల కొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె. విజయ కుమారి,డి ఈఓ ఎస్. అబ్రహం, డి ఎల్ డిఓ పి. వీణాదేవి, సివిల్ సప్లై జిల్లామేనేజరు వి.నాగార్జున రెడ్డి, ఎస్ ఈ పి ఆర్ ఎ బి వి ప్రసాద్, ఎస్ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ డి. బాల శంకరరావు, పలువురు జిల్లా శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయంలో విద్యాపరమైన అతిపెద్ద పండుగ స్నాతకోత్సవం

## ముఖ్య అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ :

## కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 29, ప్రభాతవార్త**

నన్నయ యూనివర్సిటీ 13 , 14 , 15 వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ పర్యటన ను అన్ని శాఖలు సమన్వయం చేసుకోవడం ద్వారా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం గైట్ కళాశాల, నన్నయ్య యూనివర్సిటీ లో అధికారులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు ,జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, అదనపు ఎస్పీ రాజశేఖర్ తో కలిసి ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో తొలిసారి రాష్ట్ర గవర్నర్ పర్యటన కొసం రానున్న దృష్ట్యా ప్రోటోకాల్ అనుసరించి అందరూ పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 13, 14 మరియు 15వ స్నాతకోత్సవ వేడుకలు ఈ నెల 31వ మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్నాతకోత్సవానికి సంబంధించిన నన్నయ విశ్వవిద్యాలయంలో 2019-20, 2020-21, 2021-22 విద్యాసంవత్సరానికి చెందిన పిహెచ్.డీ, పీజీ, పీజీ డిప్లొమా, యూజీ అండ్ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి పట్టాలు అందిస్తామన్నారు. గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్.డి 12, గోల్డ్ మెడల్స్ 12 వారికి మెడల్స్ అందించడం జరుగుతుందన్నారు. గవర్నర్ ను హెలిప్యాడ్ వద్ద స్వాగతం ,అనంతరం నన్నయ్య యూనివర్సిటీ లో స్నాతకోత్సవంలో సభ వేదికకు రావడం జరుగుతుందనీ అన్నారు. ఈ సందర్శన లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, వైస్ ఛాన్సలర్ కె.పద్మరాజు , జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, అదనపు ఎస్పీ రాజశేఖర్ , టూరిజం ఆర్డి వీ. స్వామీ నాయుడు , ఆర్ అండ్ బి ఈ ఈ ఎస్ బి వి రెడ్డి, వైద్య అధికారులు కే. వేంకటేశ్వర రావు, డా ఎన్. సనత్ కుమారి, యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన లక్ష్యం మహా సంకల్ప యాత్ర

**అమలాపురం టౌన్, జనవరి 29 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణంలో అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి శెట్టి బత్తుల రాజబాబు ఆధ్వర్యంలో 89వ రోజు మహాసంకల్పయాత్ర నిర్వహించారు 17వ వార్డు భూపయ్య అగ్రహారం లో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా రాజబాబు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతోపాటు ఈ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలంటే జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని గాజు గ్లాసు గుర్తుకు ప్రజలందరూ ఒక అవకాశం ఇవ్వాలని రాజబాబు కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సుధా చిన్న, గుమ్మల తాతయ్యకు, మహా దశ నాగేశ్వరరావు, ఆకుల బుజ్జి, కడిమి చినబాబు, మామిడిపల్లి దొరబాబు, సందడి శ్రీనుబాబు, ఈతకోట రవి నాని తదితరులు పాల్గొన్నారు



# వైసీపీ గేమ్ ఓవర్..

## టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ..



మిగతా 7 లో

### -జగన్ పాలనా బాధితులంతా నాకు స్టార్ క్యాంపెయినర్లు

### -సామాజిక న్యాయం అంటాడు....జగన్ రెడ్డి తన సామంతులతో పాలన చేస్తాడు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 29 (ప్రభాతవార్త):**

వైసీపీ గేమ్ ఓవర్....టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ పాలనలో నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు అని ఆయన ప్రకటించారు. జగన్ సామాజిక న్యాయం అంటాడు.మళ్లీ రాష్ట్రం అంతా తన వర్గానికి చెందిన సామంతులతో పాలన చేస్తాడు అని ముఖ్యమంత్రిపై చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. 10వ తరగతి విద్యార్థి బిసి బిడ్డ అమర్నాథ్ ను చంపిన వాళ్లు బయట తిరగడమే సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. కోడికత్తి శ్రీను జైల్లో...బాబాయి హంతకులు బయట ఉండడమే సామాజిక న్యాయమా అని జగన్ ను ప్రశ్నించారు. రాజమండ్రి రూరల్ లో జరిగిన రా కదలి రా సభలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చంద్రబాబు మండి పడ్డారు. పలు ప్రశ్నలతో జగను ను నిలదీశారు. ఈ రోజు రాజమండ్రి రంకేసింది. రాజమహేంద్రవరం దద్దరిల్లింది. త్వరలో మంచిరోజులు వస్తాయి . టీడీపీ-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు. రాజమండ్రికి రాజమహేంద్రవరం అని పేరు పెట్టింది నేనే. కందుకూరి వీరేశలింగం ఈ గడ్డపై నుంచే సంస్కరణలు ప్రారంభించారు. సైకో జగన్ రెడ్డి నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఆనాడు నేను దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధి చేశాను. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉందంటే అందుకు తెలుగుదేశం పార్టీ వేసిన పునాదులే కారణం. నేనిచ్చిన ఐటీ ఆయుధంతో తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా బ్రహ్మాండంగా స్థిరపడ్డారు. ఈ వైసీపీ పేటీఎం బ్యాచ్ కు ఏమైనా అనుమానం ఉంటే మీ పిల్లలను



అడగండి. వారు కూడా నా లబ్ధిదారులే అని చంద్రబాబు అన్నారు.

**సైకో రెడ్డిని తరిమికొట్టండి:**

రాష్ట్రంలో సైకో పాలన జరుగుతోంది. మానసిక రోగి రాష్ట్రాన్ని పాలించడం బాధాకరం. ఈ ముఖ్యమంత్రి విశాఖలో మీటింగ్ పెట్టాడు. రాజకీయ విమర్శలకు నేను బాధపడను. కానీ నాది, పవన్ ది ఫోటో పెట్టి బూటు కాలితో తన్నించాడు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని ఏమనాలి ఇలాంటి చర్యలను నాగరిక ప్రపంచం అనుమతిస్తుందా ప్రజల కోసమే మిమ్మల్ని భరిస్తున్నాం. మీ సంగతి తేల్చడం నాకు ఒక్క నిమిషం పని. దుర్మార్గుడి చేతి నుంచి ప్రజలను కాపాడాలనే నేను తపిస్తున్నాను అని చంద్రబాబు అన్నారు.

# రత్నగిరిపై పలు అభివృద్ధి పనులకు పాలకమండల ఆమోదం

**అన్నవరం(శంకవరం) జనవరి 29 ప్రభాతవార్త**

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు పాలక మండలి సమావేశంలో ఆమోదించారు సోమవారం కొండపైన ట్రస్ట్ బోర్డు సమావేశ మందిరంలో చైర్మన్ శ్రీ రాజా ఐ వి రోహిత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవస్థానం ఈవో కే రామచంద్ర మోహన్ పాలన మరియు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన 19 అంశాలను సభ్యుల ఆమోదం కొరకు ప్రవేశపెట్టారు ముఖ్యంగా టోల్ గేట్ వద్ద నుండి సెంటినరీ కాటేజ్ వరకు నిర్మాణం చేపట్టబోవు కొత్త మెట్ల మార్గం పనులకు 85 నుండి 90 లక్షలకు పెంపునకు సంబంధించి అంశాన్ని ఆమోదించారు అదేవిధంగా పాత టోల్గేట్ నుండి సత్యగిరి కొండ వరకు వెళ్ళు రహదారి మార్గం పాడే ఉన్నందున కొత్తగా బి.టి రోడ్డు వేసే నిర్మాణ పనులకు ఆమోదించారు కొండ దిగువ సత్య నికేతన్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 13వ నెంబరు షాపునకు ఇటీవల నిర్వహించిన బహిరంగ వేలంలోహెచ్చు పాట అంశాన్ని, దేవస్థానం నిత్య అన్నదాన పథకం సంబంధించి డిసెంబర్ నెల ఆదాయ వ్యయం సంబంధించిన అంశాన్ని ఆమోదించారు. అదేవిధంగా గార్డెన్ విభాగానికి వాటర్ ట్యాంక్ కొనుగోలు, నిర్మించిన శివసదన్ అతిధి భవనం నందు షూట్ రూముల అద్దె పెంపుదల , ఆదిశంకర మార్గ్ భద్రత ప్రమాణాలు దృష్ట్యా రక్షణ నిర్మాణం, తుఫాన్ కారణంగా కూలిపోయిన పడిపోయిన గోడల నిర్మాణం ప్రకాష్ చదవడం ఉత్తరభాగం నందు బీటి రోడ్డు నిర్మాణం, శంఖవరం మా మల్లేశ్వర స్వామి ఆలయంలో 26 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం వంటి అంశాలు ఆ మోదించారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవస్థానం ఏసీ రమేష్ బాబు ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.



# భట్నవిల్లిలో రైల్వేలైన్ సర్వే పనులను అడ్డుకున్న నిర్వాసితులు.

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త జనవరి 29**



కోటిపల్లి..నర్సాపురం రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా అమలాపురం మండలం భట్నవిల్లి, కామనగరువు, పేరూరు గ్రామాల మీదుగా స్థల సేకరణ చేస్తున్నారు సోమవారం భట్నవిల్లి గ్రామంలో స్థానికరైతులకు సమాచారం ఇవ్వకుండా మా భూముల్లో రాళ్లు ఎలా పాతుతారని రైతులు సర్వే అధికారులను,పోలీసులను ప్రశ్నించారు.సర్వే జరిపే విధానంలో ముందుగా రైతులకు సమాచారం అందించాలని డిమాండ్ చేశారు.వీటిపై నిరసించి రైల్వేలైన్ సర్వే పనులను అడ్డుకున్నారు. రైల్వేలైన్ కు స్థలాన్ని సేకరించడం వల్ల వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్ట పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న బాధితులతో అమలాపురం తాలూకా ఎస్ఐ వై.శేఖర్ బాబు. చర్చలు జరిపి మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళాలని సూచించారు.ఇప్పటికే కలెక్టర్ కు అర్జీ ఇచ్చామని బాధితుల ఆవేదన వ్యంచేసారు నిరసన తెలిపిన వారిలో రంకిరెడ్డి సూర్యనారాయణతొ భట్నవిల్లి రైతులు పాల్గొన్నారు.

# బాలికను రక్షించిన పోలీసులు

**యు.కొత్తపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



ఒక బాలికలు రక్షించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉప్పా డ శివారు సుబ్బంపేటకు చెందిన 8వ తరగతి చదువుతున్న తన బాలిక కనిపించడం లేదని తండ్రి మైలపల్లి యవన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై స్వామి నాయుడు అప్రమత్తమై బాలికను రక్షించే ప్రయత్నం చేశారు. గంట వ్యవధిలోనే ఐటీ కోర్ సిబ్బంది సహాయంతో బాలిక కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉన్నట్లు గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

# సర్పంచ్ ల నిరసన దీక్షను విజయవంతం చేయాలి..

## ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు శాంతకుమారి..

**అంబాజీపేట, జనవరి 29, ప్రభాతవార్త..**



గ్రామ స్వరాజ్యం కోసం కలలు గన్న మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న (నేడు) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఒకరోజు చేపట్టనున్న సర్పంచుల నిరసన దీక్షలో ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచులు పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి కోరారు. పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్,రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుల పిలుపు మేరకు నిరసన దీక్షను చేపడుతున్నామని శాంతకుమారి తెలిపారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా 73,74 రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243జి 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలలోని నిధులు, విధులు ,అధికారాలను స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటిసి, ఎంపీపీ,జిల్లా పరిషత్ చైర్మన్ లకు బదలాయించి గ్రామపంచాయతీ ,మండల పరిషత్తులు,జిల్లా పరిషత్తులను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా గ్రామ సర్పంచుల 16 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఒకరోజు నిర్వహిస్తున్న నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొనాలన్నారు.ఈ సమస్యలు మావి కావు మమ్మల్ని నమ్మి మాకు ఓటేసిన మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజలవి అని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి నిధులు, విధులు, అధికారాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఇంటింటికి రక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

## ఎమ్మెల్యే చిట్టిబాబు,జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు..

**అంబాజీపేట,జనవరి 29, ప్రభాతవార్త..**

ఇంటింటికి రక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్,నియోజకవర్గ ఇంచార్జ్ విప్పర్తి వేణుగోపాలరావులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రెండవ దశ పనులను ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామాల్లో రూ.11.33 కోట్లు నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా రక్షిత మంచినీరు అందించనున్నామన్నారు. నూతన పైప్లైన్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు.రాబోయే రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, సర్పంచులు నాగాబత్తుల శాంతకుమారి, దొంగ నాగేశ్వరరావు, కాండ్రేగుల శ్రీనివాసరావు, మద్దింశెట్టి దొరబాబు, మట్టపర్తి నాగరాజు కోట బేబీరాణి, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, బొంతు శ్రీనివాస్, నాయకులు పేరి శ్రీనివాస్,కొర్లపాటి కోటబాబు, మైలా ఆనందరావు,ఉందుర్తి నాగబాబు, విత్తనాల శేఖర్, పెచ్చెట్టి వీరాస్వామి, రాయుడు కృష్ణ మహేష్, బండారు శ్రీదేవి, బండారు మల్లిబాబు, అడ్డగళ్ళ సాయిరాం,మట్టా వెంకటేశ్వరరావు, వాసంశెట్టి వెంకన్న, మట్టపర్తి యజ్ఞశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# 31న జిల్లాస్థాయి రగ్బీ ఎంపికలు

**పిఠాపురం, జనవరి 29, ప్రభాతవార్త :**



ఈ నెల 31 బుధవారం ఉదయం 9 గంటలకు పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ మినీ స్టేడిమ్ నందు సబ్ జూనియర్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ రగ్బీ సెలక్షన్స్ జరుగుతుందని ప్రకటనలో కోచ్ పల్లా లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఎంపిక వివరాలు తెలిపారు. జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎంపికలలో పాల్గొనేవారు 2010, 2011, 2012, 2013 సంవత్సరాలలో జన్మించిన వారై ఉండవలెనన్నారు. క్రీడాకారులు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ను తప్పనిసరిగా తీసుకురావలెనని సూచించారు. పేర్ల నమోదు, ఎంపిక విధానం తదితర వివరాలకు కోచ్ పి లక్ష్మణరావు, బి నవీన్ లను నెంబర్ 9989001162 లో సంప్రదించవచ్చునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# పుదుచ్చేరి ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా శరత్ చౌహాన్

**యానం జనవరి 29, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా శరత్ చౌహాన్ నియమిస్తూ మినిస్ట్రీ / హెూమ్ అఫైర్స్ సర్వీసెస్ డైరెక్టర్ బి జి కృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రాజీవ్ వేర్మ చండీగఢ్ కు బదిలీ అయ్యారు.

# సోలార్ పవర్ జనరేటింగ్ సిస్టం ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

**యానం జనవరి 29, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం సోలార్ పవర్ జనరేటింగ్ సిస్టం ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లంక కృష్ణారావు ప్రకటనలో తెలిపారు. పుదుచ్చేరిలోని నాలుగు ప్రాంతాలను ప్రభుత్వ భవనాలు నివాస పైకప్పులు సోలార్ జనరేటింగ్ సిస్టం ఏర్పాటు వేగవంతం చేయాలని పుదుచ్చేరి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ కార్యక్రమం పై వినియోగదారులకు అవగాహన కల్పించడం కోసం రిజిస్టర్డ్ సోలార్ వెండర్లు, గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లను కలుపుకుని విద్యుత్ శాఖ, పుదుచ్చేరి మరియు రెన్యూవబుల్ ఎనర్జీ ఏజెన్సీ, పుదుచ్చేరి (అర్ ఈ ఏ పి) సమన్వయంతో ఇంటింటికి ప్రచారం కల్పించాలని నిర్ణయించుకున్నారు. పుదుచ్చేరి రాష్ట్రం లో ప్రతి ఇంటి భవనం పైకప్పుపై మైక్రో ఫోటోవోల్టాయిక్ సోలార్ పవర్ జనరేటింగ్ సిస్టమ్ను ఏర్పాటు చేసుకుని (3 కె డబ్ల్యూ) వరకు ప్రతి కెడబ్ల్యూ కి %=o%.18000/- వరకు సబ్సిడీ పొందవచ్చు అన్నారు. ఈ సోలార్ ఇన్స్టాలేషన్ నుండి వారు ఉత్పత్తి చేయబడిన విద్యుత్ను తమ స్వంత అవసరాలకు ఉపయోగించుకోవచ్చు మరియు ఉత్పత్తి చేయబడిన అదనపు విద్యుత్ను పుదుచ్చేరిలోని విద్యుత్ శాఖకు విక్రయించవచ్చు అని తెలిపారు.సౌర విద్యుత్ ప్లాంట్ ను సరిగ్గా ఉపయోగించుకుంటే ,దాని జీవిత కాల సామర్థ్యం సుమారు 25 సంవత్సరాలు ఉంటుందన్నారు.తిరిగి చెల్లించే కాలం సుమారు 5 సంవత్సరాలు ఉంటుంది, అందువల్ల 6వ సంవత్సరం నుండి పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్ నుండి ఉత్పత్తి చేయబడిన విద్యుత్ వాస్తవంగా ఉచితంగా లభిస్తుంది, దీనివలన నివాసితులు వారి విద్యుత్ ఖర్చులను తగ్గించడానికి మరియు పుదుచ్చేరిని గ్రీన్ సోలార్ సిటీగా మార్చడానికి సహాయపడుతుందన్నారు. భారత ప్రభుత్వం యొక్క జి సి అర్ టి ఎస్ ఫేజ్ - %××% ప్రోగ్రామ్ యొక్క ప్రయోజనాలను పొందేందుకు మరియు కేంద్రపాలిత పుదుచ్చేరి రాష్ట్రాన్ని "గ్రీన్ పుదుచ్చేరి" గా మార్చడానికి వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లంక కృష్ణారావు కోరారు. వినియోగదారులు సందేహాలు ,సలహాలు కోసం యానం ఎలక్ట్రిసిటీఏ జిమెయిల్. డాట్ కాం లేదా 80197 65567 సంప్రదించాలని కోరారు.




# నెహ్రూయువకేంద్రం సలహా కమిటీ సభ్యునిగా ఉదయ్

**అల్లవరం, జనవరి 29, (ప్రభాతవార్త) :**



నెహ్రూ యువకేంద్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యువజన కార్యక్రమాల సలహా కమిటీ సభ్యునిగా ఉదయ్ నియామకమయ్యారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన నెహ్రూ యువ కేంద్ర సంఘటన (ఎన్.వై.కే.ఎస్)కి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యువజన కార్యక్రమాల జిల్లా అడ్వైజరీ కమిటీ మెంబరు (డిఎసివైపి)గా అల్లవరం మండలం తూర్పులంక గ్రామానికి చెందిన నవభారత్ యువ నిర్మాణ్ సంఘ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బొంతు ఉదయ్ కుమార్ ను కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ ఠాకూర్ నామినేటెడ్ చేయటం జరిగింది. దీనికి సంబంధించిన ఉత్తర్వుల కాఫీని ఢిల్లీ నుంచి పోస్ట్ ద్వారా ఎన్.వై.కే.ఎస్ డైరెక్టర్ జనరల్ నితేష్ కుమార్ మిశ్రా నుండి అందింది. నవభారత్ యువ నిర్మాణ్ సంఘ్ ప్రధాన కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ సామాజిక అంశాలు, రంగాలకు పట్ల మరియు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నెహ్రూయువకేంద్రంతో సంయుక్తంగా కూడా యువతను భాగస్వామ్యం చేసేవిధంగా అనేక క్రమాలను గతం నుంచి నిర్వహిస్తున్నట్లు దీనికి గుర్తింపుగా తమ సంస్థ తరపున ఉదయ్ కుమార్ ను యువజన కార్యక్రమాలకు సంబందించిన కార్యాచరణ జిల్లా సలహా కమిటీకి సభ్యునిగా నియమించారని తెలిపారు. ఉదయ్ కుమార్ గతంలో జాతీయ విద్యార్థి సంఘం తరుపున అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, రాజమండ్రిలోని నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఇంచార్జ్ గా వివిధ భాధ్యతలను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తనను గుర్తించి తమకు బాధ్యతను ఇచ్చిన కేంద్ర మంత్రి అనురాగ ఠాకూర్ కి, సహకరించిన ఎన్. వై.కే మాజీ జిల్లా యువజన అధికారి పి. అమృతేస్, జిల్లా బి.జే.పి అధ్యక్షులు యాళ్ల దొరబాబు, ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావులకు కృతకతలు తెలిపారు. ఎన్.వై.కే ద్వారా జిల్లాలో చేసే కార్యక్రమాల రూపకల్పనలో యువతను భాగస్వామ్యం చేయటంలో తమ వంతు భాధ్యతలను నిర్వహిస్తామన్నారు.

# ఒమ్మంగి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**ప్రత్తిపాడు జనవరి 29 ప్రభాతవార్త:**



వారంతా చిన్ననాటి స్నేహితులు, ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, రాజకీయా ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పూర్వ విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రతిపాడు మండలంలో ఒమ్మంగి జెడ్పీ పాఠశాలలో 1997-98 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. వారిలో హెచ్ఎం నూకల వీరభద్ర రావు, తేజోమూర్తుల సత్యనారాయణ, సూర్యారావుమాస్టారు, సుబ్బారావు మాస్టారు, గోపాల రావు మాస్టారు (గోపి సార్) తదితరులను పూర్వ విద్యార్థులు తమవంతుగా గురువులను గౌరవించుకుని సత్కారాలతో కృతాజ్ఞాభివందనములు తెలియజేసారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను గురువుల ముందు తెలియజేసుకుని స్నేహితులతో భాగస్వామ్యం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అటెండర్ శీలం భరతుడు (దొంగయ్య),పుర్వ విద్యార్థులందరూ పాల్గన్నారు.



# వైసీపీ గేమ్ ఓవర్..

-కోడికత్తి శ్రీను జైల్లో...బాబాయి హంతకులు బయట ఉండడమే సామాజిక న్యాయమా

-ఓటు అనే వజ్రాయుధంతో కలియుగ భస్మాసురుడిని తరిమికొట్టండి

-రాజమండ్రి రూరల్ రా కదలి రా సభలో నారా చంద్రబాబు నాయుడు

## ఖబడ్దార్ వైసీపీ నేతలారా?...ఆడబిడ్డల జోలికొస్తే తోలుతీస్తా:




నిన్ననే మాచర్లలో దుర్గారావు అనే వ్యక్తిని పోలీసులు వేధించారు కొట్టారు. పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారు. ఆ బాధలు తాళలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సైకో పాలనలో బలవంతపు మరణాలు లెక్కలేనన్ని జరిగాయి. ఉన్మాది పాలనలో అందరం బాధితులమే. నీ దగ్గర అధికారం ఉందని తప్పుడు కేసులు పెట్టించి వేధిస్తున్నావ్. ఇలాంటి వారిని చాలామందిని చూశాను. కాలగర్భంలో కలిసిపోవడం గ్యారంటీ. జగన్ పెద్ద సైకో అయితే మాచర్ల ఎమ్మెల్యే చిన్న సైకో. అనంతపురంలో ఒక మహిళను వైసీపీ నేత నటరాజ్ కోరిక తీర్చమని వేధించాడు. అందుకు ఒప్పుకోలేదని నడిరోడ్డుపై కొట్టాడు. మరో వైసీపీ నేతల సంక్షేమ పథకాలు ఇవ్వమంటే. పడుకుంటావా అని అడిగాడు. ఆంబోతుల మాదిరిగా వైసీపీ నేతలు ఊరిమీద పడ్డారు. నా ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్ధార్ జగన్ రెడ్డీ అని హెచ్చరించారు.

**ఆంబోతు రాంబాబూ...నీకు కళ్లెం వేస్తా:**

కన్నా లక్ష్మీ నారాయణ సత్తెనపల్లి నియోజకవర్గానికి పోతే ఆంబోతు రాంబాబు ఆయనపై దాడి చేశాడు.. ఆంబోతూ ...నీకు కళ్లెం వేస్తా....వదలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం. అవినీతి డబ్బుతో, అధికార మదంతో ప్రవర్తిస్తే తగిన శాస్తి చేస్తాను. వదిలిపెట్టను ఎవర్నీ. ఖబడ్దార్ ...జాగ్రత్తగా ఉండు.

**తెలుగుదేశం గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ!**

వైసీపీలో తిరుగుబాటు మొదలైంది. ఆ పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కూడా నేతలు భయపడి పారిపోతున్నారు. 68 మందిని తీసేశారు. అందులో 29 మందికి సీట్లు గల్లంతు. బదిలీలు చేసేస్తున్నారు నేతలను. నా రాజకీయ జీవితంలో నేతల బదిలీ ఎప్పుడూ చూడలేదు. ఒక ఊరి చెత్త ఇంకో ఊరిలో వేస్తే బంగారం అవుతుందా 49 మంది బడుగు, బలహీన వర్గాల నేతలను, 11 మంది దళితులు, నలుగురు బీసీలను దూరం పెట్టారు. మీ సీటుకో దండమని 4గురు ఎంపీలు పారిపోయారు. మనం గేట్లు ఓపెన్ చేస్తే వైసీపీ ఖాళీ. ఇద్దరు ఎమ్మెల్యేలు రాజనామా చేశారు. తానేటి వనిత, చెల్లని వేణుగోపాల్ , ఆదిమూలపు, మేరుగ, గుమ్మనూరు, జోగి, ఉషశ్రీ చరణ్ సహా 10మంది మంత్రులు అవుటయ్యారు. గేమ్ ఈజ్ ఓవర్ తమ్ముళ్లూ గుడివాడ 10 మంది మంత్రులు అవుట్. గేమ్ ఈజ్ ఓవర్. టీడీపీ- జనసేన పొత్తు అనగానే ప్యాంటులు తడిచాయి. డైపర్లు వేసుకుని తిరుగుతున్నారు. రేపో, ఎల్లుండో వైసీపీ వెంటిలేటర్ పైకి వెళ్లబోతోంది. నో డౌట్. దళితులు సైకో జగన్ రెడ్డి ఎదుట నిలబడకూడదంట.. మాట్లాడకూడదంట. నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేల దాడులు చేశారు. 188 మందిని పొట్టన పెట్టుకున్నారు. మాస్క్ అడిగిన సుధాకర్ ను చంపేశారు. కోత్తి కొత్తి శ్రీను జైల్లో మగ్గుతున్నాడు. బాబాయ్ ని చంపిన అవినాష్ దర్జాగా బయట తిరుగుతున్నాడు. ఊరికో దళితుడిని బలిచేశావ్.. సామాజిక న్యాయం గురించి మాట్లాడే జగన్ రెడ్డి సామంత రాజులతో పాలన చేస్తున్నాడు. రాష్ట్రమంతా వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి , పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిదే పెత్తనం.

**సైకిల్ ఎక్కండి...గ్లాస్ పట్టుకోండి**

ఐదేళ్లలో ఒక్కరికైనా ఉద్యోగాలు వచ్చాయా డీఎస్సీ పెట్టాడా ఉద్యోగం అడిగితే గంజాయి ఇస్తున్నాడు. గంజాయి వల్ల పిల్లలు నాశనం అయిపోతున్నారు. ఆరోజు గట్టిగా పోరాడితే టీడీపీ ఆఫీస్ పైనా , నా ఇంటిపై దాడి చేశారు. పిల్లల భవిష్యత్ ను నాశనం చేస్తున్నాడు . మన రాష్ట్రంలో ఆకుకూరలు దొరకవు కానీ గంజాయి దొరుకుతుంది. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ కలిసి అరాచకం సృష్టిస్తున్నారు. తమ్ముళ్లూ మీ భవిష్యత్ బాగుండాలంటే టీడీపీ-జనసేనకు మద్దతివ్వండి. ప్రతి ఏడాది 4 లక్షల ఉద్యోగాలు, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది. ఉద్యోగం వచ్చే వరకూ 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తా. వర్క్ ఫ్రమ్ హెూంకు శ్రీకారం చుడతా. మండల కేంద్రంలో వర్క్ స్టేషన్లు పెడతా. 72 రోజుల కౌంట డౌన్ . సైకిల్ ఎక్కండి. గ్లాస్ పట్టుకోండి. టీడీపీ- జనసేన జెండాలు పట్టుకోండి.అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.



**తూర్పుగోదావరి జిల్లాను దోచేశారు వైసీపీ నేతలు:**




ఇక్కడున్న రాజమండ్రి ఎంపీ రీల్స్ మాస్టర్. పార్లమెంటులో మాట్లాడడు. సోషల్ మీడియాలో రీల్స్ పెడుతూనే ఉంటాడు. అడిగి మరీ గుడ్ మార్నింగ్ చెప్పించుకుంటాడు. పూలు చల్లించుకుంటాడు. నీ రీల్స్ చూసి అలిసిపోయామని ఒక తన్ను తన్ని ఎమ్మెల్యేగా పోటీ చేయమన్నారు. ఆవ భూముల కుంభకోణంలో ఎంపీగారి వాటా రూ. 150 కోట్లు . అనపర్తి ఎమ్మెల్యే మరోపేరు గ్రావెల్ రెడ్డి. ఆయన సతీమణి కూడా అదే పని. కోట్లు కొల్లగొట్టాడు.కుటుంబం మొత్తం అవినీతిమయం. రాజానగరం జక్కంపూడి రాజా ...బ్లేడ్ బ్యాచ్ లీడర్ . పేదల ఇళ్ల స్థలాలు కొట్టేస్తున్నాడు. గొప్ప నాయకుడు. కొండలు కరిగించేస్తున్నాడు. ఆయన భోజనమే ఇసుక, గ్రావెల్. కొవ్వూరు మంత్రిని గోపాలపురానికి తరిమేశారు. మరో ఎమ్మెల్యే తలారి అవినీతికి అడ్డా. ఆయన సీటూ పాయే. ఆయన కొవ్వూరు ఈవిడ గోపాలపురానికి. అక్కడ చెత్త ఇక్కడికి ఇక్కడ చెత్త అక్కడికి వేస్తే గెలుస్తారా చిన్నప్పుడు నేను ఊళ్లలో చూసే వాణ్ని కనికట్టు ఆటలు. వాటికి లేటెస్ట్ వెర్షనే జగన్మాయ అన్నారు.

**వచ్చేది మన ప్రభుత్వమే:**

మన ప్రభుత్వం వచ్చాక రాజమండ్రిని టూరిజనం హబ్ గా తయారుచేస్తాను. ధాన్యం రైతులను, ఆక్వా రైతులను ఆదుకుంటాం. రోడ్లు బాగుచేస్తాం. ఉచిత ఇసుక తెస్తా. పంట కాలువలు ఆధునీకరిస్తా. కలియుగ భస్మాసురుణ్ణి తరిమికొడదాం. సైకో పాలనకు నేనూ బాధితుణ్ణే. ఐదేళ్లు మనకు దారి దొరకలేదు. ఎంపీ జయదేవ్...రాజకీయ విరామం కోరాడంటే అర్థం చేసుకోండి. సైకో దెబ్బకు అందరూ పారిపోతున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధాం. 72 రోజుల్లో జరిగే ఎన్నికల్లో వజ్రాయుధం లాంటి మీ ఓటుతో భస్మాసురుడిని తుదముట్టించండి. నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు. సైకో పాలన పోవాలి. సైకిల్ పాలన రావాలి. అన్న దాతల సంక్షేమం కోసం , మన బిడ్డల ఉద్యోగాల కోసం జీవనాడి పోలవరం కోసం, గంజాయి లేని సమాజం కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం, రాతియుగం పోవాలి-స్వర్ణయుగం రావాలి. తెలుగుదేశం-జనసేన ఐక్యత వర్ధిల్లాలి అని చంద్రబాబు నాయుడు రా కదలి రా సభలో పిలుపునిచ్చారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పదవులు ఊడిపోయాక బి.సి. అస్తిత్వం గుర్తుకొస్తుందా?

కొందరు బిసి నేతల ధోరణిపై ఎపి రాష్ట్ర అధ్యక్షుడు కేసన ఎద్దేవా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జనవరి 29 (ప్రభాతవార్త)**

అధికార, ప్రతిపక్ష పార్టీల్లో పదవులు అనుభవించిన కొందరు బి.సి. నాయకులకు ఆ పదవులు ఊడిపోయిన తర్వాత మాత్రమే బి.సి. అస్తిత్వం గుర్తుకు రావడం శోచనీయమని ఎ.పి. బి.సి., సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు ఎద్దేవా చేసారు. పదవుల్లో గుర్తుకురాని బిసిలు, పదవి పోయాక బి.సి.లకు అన్యాయం జరిగిందంటూ వాపోవడం పచ్చి అవకాశవాదం తప్ప మరేమీ కాదని తేల్చేసారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధిపత్య కులాల పార్టీలు విదిల్చిన అధికార పదవులు అనుభవిస్తున్నంత కాలమూ, ఆ బి.సి. నాయకులు బి.సి.ల బాధల గురించి గానీ, వారి సామాజిక, ఆర్థిక సమస్యల్ని గురించి గానీ ఏ మాత్రం పట్టించుకోకుండా, పార్టీల అధినాయకుల మెప్పు కోసమే వెంపర్లాడుతుంటారని, అన్నారు. పైగా ఎన్నికల్లో పోటీ చెయ్యటానికై సీటు కొనుక్కోవడానికైతే కోట్ల రూపాయలు గుమ్మరించే బి.సి. నాయకులు, బి.సి. ఉద్యమాభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా అందించరు సరికదా, పైగా ఆధిపత్య కులాల దొర్జన్యాలు, అత్యాచారాలు, బి.సి.ల పైన చేసిన సందర్భాల్లో బి.సి.ల న్యాయం కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడకుండా అధ్యపడటంలో మాత్రం ముందుంటారని కేసన వ్యాఖ్యానించారు. అబద్ధాలు ప్రచారం చెయ్యటానికీ, ఉద్యమాన్ని నీరు కార్చటానికీ, తద్వారా తమ రాజకీయ యజమాని మెప్పు పొందడానికి ఆరాట పడుతుంటారని ఆయన విమర్శించారు. చట్ట సభల్లో ప్రతినిధులుగా వున్న కాలంలో బి.సి.ల న్యాయమైన డిమాండ్లను గురించి నోరుమెదపరని, చట్ట సభల్లో బి.సి.లకు రిజర్వేషన్లు, బి.సి. కులాల జనగణన, మహిళా రిజర్వేషన్ చట్టంలో బి.సి. మహిళలకు జనాభా దామాషా ప్రకారం కోటాలో కోటా, సాంఘిక వెనుకబాటులేని ఆధిపత్య కులాలను బి.సి. జాబితాలో చేర్చుతున్న సందర్భాల్లో వ్యతిరేకించడం 10 శాతం రిజర్వేషన్లు ఆధిపత్య కులాలకు కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేస్తున్నప్పుడు వ్యతిరేకించడం వంటి కీలకమైన 80 శాతం చర్చ సందర్భంలో నిజమైన బి.సి. వాణి వినిపించడం వంటివి బి.సి. నాయకులు చెయ్యరని కేసన ఉదహరించారు. పైగా తమ పార్టీలు తీసుకునే బి.సి. వ్యతిరేక బిల్లులను సమర్థిస్తుంటారని, ఇలాంటి నష్టకరమైన ఆచరణ మూలగట్టుకొన్న చరిత్ర బి.సి. నాయకులదని ఆయన ఆవేదన చెందారు. పోనీ పదవులు ఊడిపోయిన తర్వాతైనా బి.సి. స్వతంత్ర రాజకీయ శక్తిని అభివృద్ధి చెయ్యడం కోసం కృషి ప్రారంభించకుండా మరో ఆధిపత్య కులపార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, సీటు కోసం మళ్ళీ కొన్ని కోట్ల రూపాయలు లంచం ఇవ్వడానికి సిద్ధపడతారని ఆయన చెబుతూ,మొత్తం మీద ఇదొక్క కాంట్రాక్టు రాజకీయ వ్యాపార తంతులాగా తయారైందన్నారు. అందుకే ఇలాంటి బి.సి. నాయకులు తమ పదవులు ఊడిపోయిన తర్వాత అరిచే శోకాలను బి.సి. సంఘాలు గానీ, బి.సి.లు గానీ సహజంగానే పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి దుస్థితి నుండి ఆ తరహా బి.సి. నాయకులు పునరాలోచన చెయ్యడం వారికి, బి.సి. ప్రజానీకానికి మంచిది. జనాభాలో 50 శాతంగా గల బి.సి. లనూ, సోదర దళిత, ఆదివాసీ, మైనారిటీ ప్రజలను సమన్వయించే, బి.సి. నాయకులకు ఆత్మ గౌరవం, బి.సి.లకు రాజ్యాధికారం, సామాజిక న్యాయం లభిస్తాయని లేనిపక్షంలో ఆ బి.సి. నాయకులకు పదవులు ఊడిపోవడం, కొత్త పదవులు రాకపోవడమే గాక, చరిత్ర హీనులుగా కూడా మిగిలిపోతారని ఆయన హెచ్చరించారు.



# ఆదిమ గిరిజన తెగలకు అంత్యోదయ కార్డులివ్వాలి: సూర్యనారాయణ డిమాండ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 29 ప్రభాతవార్త**

ప్రజాపంపిణీ వ్యవస్థ విషయమై రిట్ పిటిషన్ దాఖలు చేస్తే సుప్రీంకోర్టు ఆదిమ గిరిజన తెగలకు (పివిటిజి) అంత్యోదయ అన్న యోజన కార్డులివ్వాలని 2003 మే 2వ తేదీన భారత ప్రభుత్వాన్ని ఆదేశించిందని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ వెల్లడిరచారు. దీనిపై 2004 ఏప్రిల్ 20న కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిమ గిరిజన తెగలకు అంత్యోదయ కార్డులు తప్పక ఇచ్చేవిధంగా మార్గదర్శకాలు జారీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరిందని తెలిపారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ విషయమై సుప్రీంకోర్టు 2003 మే 2వ తేదీన ఇచ్చిన ఆదేశాల మేరకు రేషన్ షాపులు నెల పొడవునా నిర్ణీత సమయాలలో తెరిచే వుంచాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. రేషన్ షాపులు ప్రతిరోజు నెల పొడవున్నా తెరిచి వుంచడం లేదని, రేషన్ వ్యాన్ ద్వారా పంపిణీ జరుగుతుందని, ఆ సమయానికి ఇంటిదగ్గర లేకపోతే సరుకులు తీసుకుని వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నెల పొడవునా షాపులు తెరచి వుంటే ఏదో సమయంలో సరుకులు తీసుకువెళ్లేందుకు అవకాశముంటుందని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ చర్యలకు పాల్పడిరదని ఆరోపించారు. 2006లో మాత్రమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పిటిజీలకు 15లక్షల 57వేల 800 అంత్యోదయ కార్డులు మంజూరు చేశారని, ఆ తరువాత వివాహమైన పివిటిజీలెవ్వరికీ ఇప్పటికీ అంత్యోదయ కార్డులు ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం ధిక్కరించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12 జాతులను ఆదిమ గిరిజన తెగలుగా గుర్తించిందని తెలిపారు. వీరిలో కొండరెడ్డి, కోందు, గదబ, పొరజ, చెంచు, సవరలు వంటి జాతులు ఆంధ్రాలో అధిక సంఖ్యలో వున్నాయని, సత్వరమే పిటిజీలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం గిరిజన మంత్రిత్వశాఖ 2019 సెప్టెంబర్ 17న పివిటీజిల అభివృద్ధికి ప్రత్యేక పథకాలకై సర్క్యులర్ విడుదల చేసింది. ఈ పథకంలో పివిటిజీల జీవనభద్రత, ఉపాధి, విద్య, ఆరోగ్యం, రక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం అటవీ హక్కుల గుర్తింపు హౌసింగు, రహదారులు, విద్యుత్ సరఫరా, సాగునీరు, సంస్కృతి పెంపొందించుట, వారి అటవీ ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించుటతో పాటు పివిటీజీల సమగ్ర, ఆర్థిక, సాంఘిక అభివృద్ధి వంటి 16 అంశాలున్నాయని వివరించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్క్యులర్ మేరకు తగిన చర్యలు తీసుకోవలసివుందని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పివిటీజీల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల అబ్బాయిరెడ్డి, మామిడి చిన్నారెడ్డి, తాళ్ళూరి మంగాయమ్మ, కుళ్ల చిరంజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాగులాపల్లిలో మెగా జాబ్ మేళా

**యు.కొత్తపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :**

మండలంలోని నాగులాపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ నెల 31తేదీన మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్ సీపీ నాయకుడు వడిశెట్టి నారాయణ రెడ్డి, సర్పంచి వడిశెట్టి గౌరీ రాజేశ్వరిలు సోమవారం తెలిపారు. ఈ జాబ్ మేళా లో ఎల్-ఐటీ, కోజెంట్, డెక్కన్ కెమికల్స్, సిఐఈ ఇండియా, ఇండో మిమ్, ముత్తూట్ గ్రూపు, అపోలో ఫార్మసి, డిడియు-జికెవై, డిక్సన్ వంటి సంస్థలు పాల్గొంటాయని పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, డిప్లమో చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# ఉపాధ్యాయులను ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుంది

ఎస్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్

**అల్లవరం, జనవరి 29, (ప్రభాతవార్త) :**

ప్రభుత్వం ఓ పక్క జిఓ 117 ద్వారా పాఠశాలల విలీనం చేపట్టి ఉపాధ్యాయ పోస్టులను తగ్గించి.. యాప్ ల భారం పెంచి ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని విమర్శించారు ఎస్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.శ్రీనివాస్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్.టి.యు సమావేశం జిల్లా అధ్యక్షులు నేరేడుమిల్లి సత్యనారాయణ అధ్యక్షతన అల్లవరంలోని సత్యకస్తూరి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రాతిపదికగా కొత్త పోస్టులు మంజూరుచేసి డి.ఎస్.సి. ని వెంటనే ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావాల్సిన పి.ఎఫ్, ఎపిజిఎల్.ఐ, పి.ఆర్.సి., డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 12వ పి.ఆర్.సి. ప్రకటించి నెలలు గడుస్తున్నా నేటికీ ఐఆర్ ప్రకటించకపోవటం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తక్షణం ఓపిఎస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఎస్.టి.యు ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వి.సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి సుదర్శన చక్రవర్తి, రాష్ట్ర నాయకులు పోశంశెట్టి దొరబాబు, నల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ వద్ద పెన్షనర్స్ ధర్నా

**అమలాపురం,జనవరి29,ప్రభాతవార్త.**

తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర అసోషియేషన్ ఆదేశాల మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షులు పి.కృష్ణశాస్త్రి అధ్యక్షతన పెన్షనర్ల అపరిష్కృత సమస్యల సాధనకై ఆందోళన చేపట్టారు.వయోవృద్ధులైన పెన్షనర్లు సమస్యల సాధన కొరకు ఈ విధంగా ధర్నాలు నిర్వహించిన ఘటన గత చరిత్రలో ఎన్నడూ లేదని,చివరకు పెన్షనర్లు సమస్యల సాధన కొరకు విధిలేని పరిస్థితుల లో ఇలా చేయాల్సి వచ్చిందని, ఇది ప్రభుత్వానికి మంచిది కాదని ఆందోళనలు కారులు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ ధర్నాలో అమలాపురం,రామచంద్రాపురం, ఆలమూరు,మండపేట,కొత్తపేట, రావులపాలెం,అంబాజీపేట, రాజోలు యూనిట్ల నుండి పెన్షనర్లు పాల్గొని సమస్యల సాధన కోసం నినదించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కెకెవి నాయుడు మాట్లాడుతూ ధర్నా చేయవలసిన పరిస్థితులు,పలు అపరిష్కృత సమస్యలను వివరించి రెండవ దశ ఈ పోరాటానికి ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 5న పెన్షనర్స్ తో రాష్ట్రవ్యాప్త ఆందోళన విజయవాడలో చేపట్టుటకు రాష్ట్ర అసోషియేషన్ నిర్ణయించిందని తెలియచేసారు.ప్రభుత్వం11వ వేతన,బకాయిలను వెంటనే చెల్లించాలని,పెన్షనర్లకు పెన్షన్ ప్రతీనెల 1వ తేదీన చెల్లించాలని, హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో అనుమతించాలని,సీపీఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు.2018 నుండి చెల్లించాల్సిన డి ఏ బకాయిలను వెంటనే చెల్లించాలని,అదనపు క్వాంటం పెన్షన్ పదవ పి ఆర్ సిలో ఉన్న రేట్ల ప్రకారం సరిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అసోషియేట్ అధ్యక్షులు యం సాయి వర ప్రసాదరావు సూపర్ సీనియర్ పెన్షనర్లకు అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్ 70 సంవత్సరం రాగానే 15 శాతంకు పెంచాలని డిమాండ్ చేసారు. మెడికల్ రీ ఎంబర్స్మెంట్ పరిధి 2 లక్షల నుండి 5 లక్షలకి పెంచాలని డిమాండ్ చేసారు.ఈ ధర్నా శిబిరానికి సంఘీభావం తెలుపుతూ ఏపీ ఎ ఎన్ జి వో అధ్యక్షులు రాజశేఖర్,కార్యదర్శి కోదండరామయ్య,డి శ్రీనివాస రావు,ట్రెజరర్ డి ఫృధ్వి రాజ్, చాముండేశ్వరి,యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి చంద్రకళ, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పి వి యస్ రామారావ్ దొరబాబు, ప్రధాన కార్యదర్శ యస్ యస్ పళ్ళం రాజు విచ్చేసి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ,పెన్షన ర్స్ సమస్యలు పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం సరైందికాదని న్యాయ సమ్మత మైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేసారు.అనంతరం ప్రతినిధుల బృందం జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లాని కలసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ వినతి పత్రంలోని డిమాండ్లకు సాను కూలంగా స్పందిస్తూ తక్షణ పరిష్కారానికి ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని తెలియ చేసారు.ఈ శిబిరంలో రంకిరెడ్డి విశ్వనాధ్ (కాశి),యన్ సి హెచ్ కృష్ణమూర్తి,డియస్ సత్య నారాయణ (మండపేట), జి వి సత్యనారాయణ (ఆలమూరు), అల్లు వీరవెంకట సత్యనారాయణ (అంబాజీపేట),చిక్కం సూర్య నారాయణ (ఉప్పలగుప్తం),జి వి యస్ (రాజోలు), సి హెచ్ రామూర్తి (రామచంద్రాపురం), పప్పుల శ్రీరామచంద్రమూర్తి, మంగిపూడి రాంబాబు, కల్వకొలను బాబు,ట్రెజరర్ జె యస్ శర్మ , యం.అప్పారావు, మంగిపూడి రాంబాబు,మాండలీక ఆదినారాయణ,షహీరా తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వాన్ని ప్రజలు అండగా ఉండి తిరిగి గెలిపించాలి.

\- అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం, జనవరి 29( ప్రభాతవార్త )**

సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అండదండగా ఉండి తిరిగి గెలిపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కోరారు. ఆయన సోమవారం మండల కేంద్రమైన ఆత్రేయపురంలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన మెడికల్ ల్యాబ్ భవనాన్ని, అక్కడే 7 లక్షలతో నిర్మించిన ఆయుష్ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించారు. 43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని,17.5 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ ను



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో లబ్ధిదారులకు 17 వేలకు పైగా ఇళ్ల పట్టాలు అందించామని, 2 వేల 800 కోట్ల నిధులతోసంక్షేమ పథకాలు,650 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఆత్రేయపురంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు ఆసరా రుణ విముక్తి మొత్తాలను అందజేశారు. ఆత్రేయపురంలో పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు ఆత్మీయ సమావేశం నిర్వహించి విందు భోజనంఏర్పాటు చేశారు. తొలు త పేరవరంలో వైయస్సార్ ఆసరా నాలుగవ విడత సొమ్ము విడుదల చేశారు. అక్క చెల్లెమ్మలకు ఇండియా ఏర్పాటు చేసి, లక్కి డిప్ ద్వారా పలువురు మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబు, కొత్తపేట ఎంపీపీ మార్గాన్ని గంగాధర్, సాక ప్రసన్నకుమార్, ఎంపీడీవో నాతి బుజ్జి, వైయస్ఆర్సీపీ నాయకులు కనుమూరి శ్రీను రాజు, కప్పల శ్రీధర్,ఎంఎస్ఆర్,కే నాగిరెడ్డి,అశోక్, ముదునూరి రామరాజు, చిలువూరి బాబిరాజు, పి బంగార్రాజు, పి బాబురావు, సరెళ్ల ధనలక్ష్మి, బండ కృష్ణంరాజు, పీఎస్ఆర్ జైపాల్, పాల నాగేశ్వరరావు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# జనవరి 31 న ఆదిత్యలో మెగా రక్తదాన శిబిరం

**గండేపల్లి జనవరి 29 (ప్రభాతవార్త):**



ఆదిత్య విద్యాప్రాంగణం నందు మెగా రక్తదాన శిభిరం ఈ నెల 31 వ తేదీ బుధవారం నిర్వహించబడుతుందని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ప్రతీ ఏడాది ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు ఆదిత్య విద్యాసంస్థల జనరల్ కార్యదర్శి నల్లమిల్లి లక్ష్మీరాజ్యం జన్మదినం సందర్బంగా ఆదిత్య సిబ్బంది విద్యార్థుల సౌజన్యంతో నిర్వహించబడే ఈ మెగా రక్త దాన శిభిరం ఉదయం ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి లక్ష్మీరాజ్యం ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. 2005 సంవత్సరం నుండి ఆదిత్య సూరంపాలెం క్యాంపస్ నందు ప్రతీ సంవత్సరం జనవరి, ఆగష్టు నెలలలో ఈ మెగారక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి ఉభయ గోదావరి జిల్లాలో గల ప్రముఖ బ్లడ్ బ్యాంక్ లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి కాకినాడ, రాజమండ్రి,రంపచోడవరం నుండి వస్తారని, అత్యధిక యూనిట్ల రక్తదానం అందించిన సంస్థగా గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు సైతం ఆదిత్య కైవసం చేసుకున్నదని సతీష్ రెడ్డి తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో 2500యూనిట్లకు తక్కువ కాకుండా ఇవ్వాలని అందుకు విద్యార్థులు సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి, డా.డోలా సంజయ్, డా.ఆదిరెడ్డి రమేష్, డా.కె.రవిశంకర్, డా. డి.సతీష్ కుమార్, డా.సంజయ్. ఎస్.టి.వి.ఎస్.కుమార్,వివిధ కళాశాలలకు చెందిన డీన్స్, ఎన్.ఎస్.ఎస్.కో.ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల హక్కులు కాపాడేందుకే అట్రాసిటీ చట్టం

**కొత్తపేట జనవరి 29 (ప్రభాత వార్త)**

భారతదేశంలోని ఎస్సీ ఎస్టీల రాజ్యాంగ హక్కులు, గౌరవాన్ని నిలబెట్టేందుకు ఉద్దేశించిన ప్రగతిశీల, సమగ్ర చట్టం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టం 1989 అని కొత్తపేట డీఎస్పీ కె.వి.రమణ అన్నారు. కొత్తపేట ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం సిబి సిఐడి ఆధ్వర్యంలో తహశీల్దార్ జి.డి. కిషోర్ బాబు అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శతాబ్దాలుగా భారతీయ సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల ఆధారిత వివక్ష, హింస, అణచివేతలను ఎదుర్కోవడానికి ఈ చట్టం ఒక శక్తివంతమైన సాధనం అన్నారు. చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాజకీయ సంకల్పం, పరిపాలనా సామర్థ్యం, న్యాయపరమైన సున్నితత్వం, సామాజిక అవగాహన, పౌర సమాజ భాగస్వామ్యం వంటి వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అముడా ఛైర్మెన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, గుడిపాటి ప్రవీణ్ కుమార్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, నెల్లి లక్ష్మీపతి, సిబి సిఐడి జి రమేష్ బాబు సిఐ కిషోర్, జక్కల అరుణ్ కుమార్, మోర్త వెంకటేశ్వరరావు పంచాయితి కార్యదర్శి వి.రామన్ ఆర్ ఐ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.




# వానపల్లిలో రైతు సదస్సు

\- ఉద్యాన శాఖ విద్యార్థులు, రైతులతో సదస్సు

**కొత్తపేట జనవరి 29 (ప్రభాత వార్త)**

ఉద్యాన శాఖ బీఎస్సీ విద్యార్థులు రైతుల నుంచి పొందిన అనుభవాన్ని భవిష్యత్తులో సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు సూచించారు. కొత్తపేట ఉద్యాన శాఖ కార్యాలయంలో సోమవారం రైతు సదస్సు నిర్వహించారు. వెంకటరామన్న గూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో హార్టికల్చర్ బీఎస్సీ నాలుగవ సంవత్సరం చదువుతున్న 20 మంది విద్యార్థులను గ్రామీణ ఉద్యాన అనుభవం కిం 110 రోజుల పాటు అంబాజీపేట ఉద్యాన పరిశోధన స్థానంకు అనుసంధానం చేయగా ముంగండ, వానపల్లి, గంగలకుర్రు అగ్రహారంలలో రైతుల నుంచి ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన ఈ రైతు సదస్సులో వెంకటరామన్న గూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. మాధవి, అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు, శాస్త్రవేత్తలు వి. అనోష్, వి. గోవర్ధన్ రావు, ఏ. కిరీటి, వి. శేఖర్, కోటేశ్వరరావు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పంట దిగుబడి పెంపు, తెగుళ్ళు, కీటకాల నుంచి రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం రైతులను సత్కరించారు.




# తుఫాన్ నష్ట పరిహారం అవకతవకలపై గ్రీవెన్స్లో రైతుల పిర్యాదు

**శంఖవరం, జనవరి 29, ప్రభాతవార్తజి**

మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంలో భారీ అవకతవకలు జరిగాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై శంకవరం గ్రామానికి చెందిన రైతులు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్లో సోమవారం పిర్యాదు చేశారు. గతేడాది చివరిలో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో శంఖవరం మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం విధితమే.



దీనిపై స్పంధించిన ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన పంటను అంచనా వేసి, ఫొటోలు తీసుకున్నారు. దీనితో ప్రభుత్వం తమను ఆదుకుంటుందని కొండంత ఆశతో ఎదురు చూస్తున్న రైతాంగానికి ప్రభుత్వం నష్ట పరిహారం నిధులు విడుదల చేస్తూ జాబితాను విడుదల చేశారు.. ఈ జాబితాలో నష్ట పోయిన రైతుల కంటే కొంతమంది బినామీల పేర్లే అధికంగా ఉన్నాయంటూ రైతులు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యారు. దీనిపై న్యాయం చేయాలంటూ శంఖవరం మండల అధ్యక్షుడు పర్వత రాజబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావుల చెంతకు రైతులు వెళ్ళి తమ గోడు వెల్లబోసుకుని, న్యాయం చేయాలని, బినామీ పేర్లను తొలగించాలని, తప్పుడు జాబితా రూపొందించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలంటూ కోరారు. దీనితో జిల్లా వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్ళిన వరుపుల సుబ్బారావు పూర్తి స్థాయిలో మరలా విచారణ చేయించి, నిజంగా నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చి, గ్రీవెన్స్లో పిర్యాదు చేయాలని, అవసరమైతే పోరాడతామని రైతులకు హామీనిచ్చారు. దీనితో రైతులంతా తమకు న్యాయం చేయాలని సోమవారం గ్రీవెన్స్ లో పిర్యాదు చేశారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

## -హెూంమంత్రి వనిత

**గోపాలపురం, జనవరి 29, (ప్రభాతవార్త):**

తనకు, ప్రజలకు మధ్య మధ్యవర్తులు అవసరం లేదని, గ్రామాల్లో ఏ చిన్న సమస్య ఉన్న ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి, గోపాలపురం వైసీపీ ఇంచార్జీ తానేటి వనిత పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధులు మంత్రి వనితతో మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాలు కేటాయింపు, ఇండ్ల మంజూరు విషయంలో తీవ్ర జాప్యం నెలకొందని, గ్రామాలలో ఇండ్లు మంజూరు చేసి వాటిలో నిర్మించుకునే ప్రభుత్వ మంజూరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే పలు గ్రామాలలో విద్యుత్, రక్షిత మంచినీటి, గోపాలపురం నుండి దొండపూడి వరకు ప్రధాన రహదారి సమస్య ను నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రోడ్డు నిర్మాణం త్వరలో చేపడుతున్నామని, సమస్యలు పరిష్కారం ప్రాధాన్యతనిస్తూ త్వరలో జరగనున్న ఎన్నికలకు సమాయత్త మవుతామనీ ఆమె తెలిపారు. నేను వచ్చింది ఒక నెల మాత్రమేనని అయినను నియోజకవర్గ సమస్యలు నాకు తెలుసని వాటి పరిష్కారంలో నాయకులు అధికారులు సహకరించాలని కోరారు. దొండపూడి గ్రామంలోని జాతీయ రహదారి నిర్మాణ సమస్యపై మంత్రి వనిత దృష్టికి మహిళలు తీసుకుని వెళ్లారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ప్రభుత్వ కళాశాల కమిటీ వెలగా శ్రీరామమూర్తి, మండల అధ్యక్షులు పీ.నాగరాజు, జెడ్పిటిసి కాకులపాటి లలిత, పలు శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో నష్టపరిహారం ఇప్పించండి..

**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి నష్ట పరిహారం ఇప్పించాలని సోమవారం ఐటీడీఏ స్పందనలో రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ కు మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ ,సర్పంచ్ కొంగర మురళీకృష్ణ వీరమల్ల సత్యనారాయణ వినతిపత్రం ఇచ్చారు. పరిహారం అందేందుకు చర్యలు తీసుకొంటామని అన్నారని మురళీకృష్ణ తెలిపారు.. జడ్డంగి..చిన్నయ్యపాలెం.. సింగంపల్లి రహదారి సమస్యపై పి.ఓ సూరజ్ గనోరె కి అర్జీ ఇచ్చామని సర్పంచ్ తెలిపారు..



# కుల సర్వేలో అల్లవరానిది మొదటి స్థానం జిల్లాలో

**అల్లవరం, జనవరి 29 (ప్రభాతవార్త) :**

ప్రభుత్వం ప్రతిషరాత్మకంగా నిర్వహిస్తున్న కుల సర్వే మొదటి దశ పూర్తి అయ్యేసరికి అల్లవరం మండలం జిల్లాలో మంచి స్థానంలోనూ రాష్ట్రంలో తృతీయ స్థానంలోను నిలిచింది. మొదటి దశలో వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ఇంటింటికి తిరిగి వివరాలు యాప్ లో నమోదు చేశారు. ఈ సర్వే లో అల్లవరం మండలం 96 శాతం పూర్తిచేసి ముందంజలో నిలిచింది. అత్యుత్తమ ఫలితాలు కనబరిచిన అల్లవరం మండలానికి జిల్లా ప్రణాళిక అధికారి కార్యాలయ గణాంక అధికారి ఐ.విసుధాకరరావు, ఆర్డీఓ కార్యాలయం ఉప గణాంక అధికారి ఎ. ప్రభుదాస్ లు సోమవారం పరిశీలనకు వచ్చారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో సర్వే వివరాలు పరిశీలించి 96శాతం సర్వే పూర్తి చేసి ప్రథమ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ను అభినందించారు.



# వంతెనకు హిమాన్షు శుక్లా వారిధి గా గ్రామస్తులు నామకరణం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 29 (ప్రభాతవార్త):**



కోనసీమ జిల్లాలో వివిధ గ్రామాల రాకపోకలకు సంబంధించి అభివృద్ధి పనులకు పెద్దపీట వేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని మామిడి కుదురు-అప్పనపల్లి మార్గం మధ్యలో కొర్లకుంట వద్ద శిథిలా వస్థకు చేరిన వంతెన (బ్రిడ్జ్) ఆయన జిల్లా పర్యటనలో గుర్తించడంతో పాటు సుమారు నాలుగు గ్రామాలకు రాకపో కలకు, రవాణా సౌకర్యాల తీవ్ర అంత రాయాన్ని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తీసుకున్న ప్రత్యేక చొరవ స్వయం పరపతితో సుమారు గా రూ .54 లక్షల మేర నిధులు సమకూర్చి బ్రిడ్జి నిర్మించడం జరిగింది. ఈ యొక్క బ్రిడ్జ్ కు గ్రామస్తులు హిమాన్షు శు క్లా వారిదిగా నామకరణం చేశారు అదేవిధంగా వంతెన నిర్మాణం మూలంగా పెదపట్నం పెదపట్నంలంక, అప్పనపల్లి దొడ్డవరం, గ్రామాలకు వరద ముంపు బెడద పూర్తిగా తప్పింది. ఈ యొక్క వంతెనను జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా సోమవారం ప్రారంభిం చుకోవడం జరిగింది. అదేవిధంగా మండల పరిషత్ నిధుల నుండి సుమారుగా రూ.5.20 లక్షలు కేటాయించి ఈ వంతెన కి ఇరువైపులా సి సి రోడ్లను నిర్మించి. ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ నాలుగు గ్రామాలకు చెందిన వారు రహదారి సౌకర్యం లేక పడుతున్న ఇక్కట్లను స్వయంగా గుర్తించి దూర దృష్టితో ఆలోచన చేసి రాకపోకలు వెంటనే పునరుద్ధరించాలనే సత్సం కల్పంతో స్వయం పలుకుబడి పరపతితో నిధులు సేకరించి వంతెన నిర్మాణం పూర్తి చేయడం అదేవిధంగా ఇరు వైపులా సి సి రోడ్ నిర్మించు కోవడం ఎంతో ఆనంద దాయక%శీ%గా ఉందన్నారు.. ఈ కార్యక్రమం లో శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు జడ్పిటిసి అంజిబాబు అయినవిల్లి జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు రాజోలు జడ్పిటిసీ, ఏపీఐసిసి సభ్యులు మట్టా శైలజ, సఖినేటిపల్లి జడ్పిటిసి టి అన్నపూర్ణ ఎంపీపీ కే వనజ కుమార్ ఎంపీటీసీ కడలి పద్మ సర్పంచ్ లు జి దుర్గా నాగేశ్వరరావు గడ్డం మంగ లక్ష్మి వెంకటేశ్వరరావు బొంతు నీలిమ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తేనే పేదలకు కడుపునిండా భోజనం

## -మారిశెట్టి భద్రం

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 29 (ప్రభాతవార్త):**

జగ్గంపేట ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ఏడాదికాలంగా ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ వద్ద గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆర్థిక సహాయంతో సమకూర్చిన భోజనాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా భద్రం మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి ఐదు రూపాయలకే భోజనం అందిస్తే ఈ సైకో జగన్ రెడ్డి వచ్చాక అన్నా క్యాంటీన్లు రద్దు చేయడం సైకో పైశాచికత్వానికి అర్థం పడుతుందని మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతిరోజు పేదలకు కడుపునిండా అన్నం దొరుకుతుందని గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు రెండోసారి కూడా అన్నా క్యాంటీన్లో అన్నదానానికి ఆర్థిక సహకారం అందించారని వారికి తెలుగుదేశం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, కొత్త కొండబాబు,బొల్ల%శీ%రెడ్డి రామకృష్ణ, చిటికెల కన్నబాబు,దాపర్తి సీతారామయ్య, బోండా రాజేష్, బోండా శీనుబాబు, గొల్లవిల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



# సంగీతం సాహిత్యం ఉన్నంతవరకు వేటూరిని మరిచిపోలేము

## పాటల రచయిత జె.కె. భారవి కి వేటూరి పురస్కారం

**తుని ( శంకవరం) జనవరి 29 ప్రభాతవార్త**

వేటూరి మరియు సాహితీ అభిమానులు కలలు చెదిరినా పాటే, కలత చెందినా పాటే, ఎలాంటి భావాన్నైనా పలికించగలిగే శక్తి వేటూరికే సాధ్యమని, క్లిష్టమైన, సరళమైన పదాలతో గారడీ చేస్తూ ఆడుకోవడం ఆయన మాత్రమే చేయగలరని ప్రముఖ తెలుగు సినీ రచయిత, దర్శకుడు, పాటల రచయిత జె.కె.భారవి తెలిపారు. వేటూరి సాహితీ పీఠం మరియు శ్రీ ప్రకాష్ కల్చరల్ అసోసియేషన్ తుని మరియు పాయకరావుపేట వారి ఆధ్వర్యంలో వేటూరి జయంతి వేడుకలలో ప్రతీ ఏటా సుప్రసిద్ధ సినీ కవులకు కవితా పురస్కారాలు అందచేయడం జరుగుతుంది. అదేవిదంగా ఈ ఏడాది త్రయోదశ (13వ) వేటూరి కవితా పురస్కారాన్ని ప్రముఖ తెలుగు సినీ రచయిత, దర్శకుడు, పాటల రచయిత జె.కె.భారవి కి అందజేశారు. ముఖ్య అతిదిగా అదనపు కమీషనర్ మరియు ఎస్.వి.వి.ఎస్ దేవస్థానం, అన్నవరం కార్యనిర్వహణ అధికారి – కోడూరి రామచంద్ర మోహన్, ఆత్మీయ అతిధి గా రసమాధురి వ్యవస్థాపక అధ్యక్షుడు – పేరాల సీతారామ ప్రభు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిధులు కోడూరి రామచంద్ర మోహన్, పేరాల సీతారామ ప్రభు మాట్లాడుతూ తుని మరియు పాయకరావుపేట గ్రామాల నందు వేటూరి వంటి మహానుభావుని జయంతి సందర్భంగా సినీ రంగ సాహిత్య ప్రముఖులకు ఈ రకమైన పురస్కారాలు అందచేసే కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా త్రయోదశ వేటూరి కవితా పురస్కార గ్రహీత జె.కె.భారవి మాట్లాడుతూ వేటూరి వారి పురస్కారానికి తనను ఎంపిక చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, నేటి యువతకు గాయకులుగా, గేయ రచయితలుగా చాలా అవకాశాలు ఉన్నాయని, సరస్వతిని కొలిస్తే వచ్చే జ్ఞానం మనల్ని కాపాడడమే కాకుండా మన మన భూగోళాన్ని కాపాడుకోవడమే మన ప్రధమ కర్తవ్యంగా తెలియచేస్తుందని తెలిపారు. వేటూరి పురస్కారం అందుకోవడం వేటూరి వ్రాసిన దొరకునా ఇటువంటి సేవ అనే గీతం మదిలో మెదులుతుంది అని తెలిపారు. పలు గేయాలు పాడి అలరించారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి మరియు వేటూరి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి సి హెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ వేటూరి సాహితీ పీఠం ద్వారా ప్రతీయేటా కవితా పురస్కారాలు ప్రధానం చేయడం తాము వేటూరికి ఇచ్చే గొప్ప నివాళిగా భావిస్తున్నామని, వేటూరి తన పాటల రూపం లో ఇప్పటికీ మన మధ్య బ్రతికే ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమం లో వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు చక్కా సూర్యనారాయణ, సభ్యులు తో పాటుగా తుని మరియు పాయకరావుపేటకు చెందిన పలువురు ప్రముఖులు, వేటూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

## -ఆడుదాం ఆంధ్ర తో గ్రామీణ క్రీడాకారులు

## మాజీ మంత్రి తోట నరసింహం

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 29 (ప్రభాతవార్త):**

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ మంత్రి మాజీ పార్లమెంట్ సభ్యులు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి కబడ్డీ, క్రికెట్ కోకో పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే వారి క్రీడలను వెలికి తీయాలని ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని కొట్లాది రూపాయలు హెచ్చించి నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీ రాంజీ ఓమ్మి రఘురాం అత్తులూరి నాగబాబు సాయిబాబు గఫూర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గంలోని పీడీలు పిఇటిలు క్రీడాకారులు పాల్గొన్నారు.





# టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కు ఘనస్వాగతం

## "బత్తుల"

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 29 (ప్రభాతవార్త):**



రాజమండ్రి రూరల్ కాతేరు గ్రామంలో జరుగుతున్న "రా కదలిరా" భారీ బహిరంగ సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మధురపూడి విమానాశ్రయంలో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.వేలాది జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులతో గజమాలతో ఘన స్వాగతం పలికారు.విమానాశ్రయం నుండి సభా ప్రాంగణం వరకు వేలాది జనసైనికులతో భారీ బైక్, కార్ ర్యాలీగా బయలుదేరి సభ ప్రాంగణం చేరుకున్నారు.



# ఆరోగ్య పరిరక్షణ కోసమే ఆడుదాం ఆంధ్ర

## - ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

## - ముగిసిన నియోజకవర్గ స్థాయి పోటీలు

## - విజేతలకు బహుమతి ప్రదానం

**కొత్తపేట, జనవరి 29 (ప్రభాత వార్త)**

క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన పెంచే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేటలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీలు సోమవారం సాయంత్రం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ విభాగాలలో విజేతలకు బహుమతులు అందజేసారు. క్రికెట్ లో పురుషుల విభాగంలో రావులపాలెం, కొత్తపేట,ఆత్రేయపురం మహిళల విభాగంలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, కబడ్డీ పురుషుల విభాగంలో ఆలమూరు, రావులపాలెం, కొత్తపేట మహిళల విభాగంలో కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెంళబాడ్మింటన్ పురుషుల విభాగంలో ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం, మహిళల విభాగంలో కొత్తపేట, ఆత్రేయపురం, ఆలమూరు ఖోఖోలో పురుషుల విభాగంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, మహిళల విభాగంలో కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం, వాలీబాల్ పురుషుల విభాగంలో ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, మహిళల విభాగంలో ఆత్రేయపురం, కొత్తపేట, రావులపాలెం మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. నియోజకవర్గ స్థాయి పోటీల్లో ఆయా విభాగాల్లో మొదటి స్థానం సాధించిన జట్లు జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలలో పాల్గొంటాయని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, అముడా ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, వైసీపీ మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, తమ్మన శ్రీనివాస్, రెడ్డి చంటి తదితరులు పాల్గొన్నారు.



# కోటిపల్లి రామారావు సేవలు ప్రసంశనీయం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 29 (ప్రభాతవార్త):**



35 సంవత్సరాలుగా పలు ప్రాంతాల్లో పార్ట్ టైమ్ హిస్టరీ లెక్చరర్ గా విద్యార్థులకు అనేక సేవల్ని అందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిగా తీర్చిదిద్ది పదవీ విరమణ చేసిన కోటిపల్లి వెంకట రామారావు సేవలు ప్రసంశనీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. పదవీ విరమణను పురస్కరించుకుని కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆలమమూరులోని కొత్తూరు సెంటర్లోని ఎస్.జె.ఆర్ పంక్షన్ హాల్లో కోటిపల్లి వెంకట రామారావు అనురాధ దంపతులను గండ్రోతు వీరగోవిందరావు దుశ్శాలు వాతో సన్మానించి పూలమాలలతో సత్కరించారు. వారికి పార్వతీ పరమేశ్వరుని దివ్య ఆశీస్సులు అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిలాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అధికారులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# జగన్ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీలకు ప్రాధాన్యత

## పేట సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి రజనీ, హాజరైన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న వైసిపి నాయకులు

**చిలకలూరిపేట,జనవరి29,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టీ,బీసీ, మైనారిటిలకు చరిత్రలో నిలిచిపోయే విధంగా మేలు జరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్త మార్కెట్ యార్డ్‌నందు సామాజిక సాధికార బస్‌యాత్ర సందర్బంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో డిబిటి-నాన డిబిటి పద్దతుల ద్వారా రాష్ట్రంలో 2,50,000 కోట్ల రూపాయిలు సంక్షేమం ప్రజలకు చేకూర్చడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో ఎస్‌సి,ఎస్‌టి,బిసి, మైనారిటీలకు జరిగిన మేలు చరిత్రలో నిలిచిపోతుందని తెలియచేయడానికి గర్విస్తున్నానని ఆమె తెలిపారు. సామాజిక సాధికార బస్‌యాత్ర ద్వారా రాష్ట్రంలో జరిగిన మేలును నలుగురితో పంచుకునేందుకే ఆయా వర్గాల ద్వారా ప్రజలలోకి తెలియచేసేందుకు బస్‌యాత్ర చేపట్టటం జరిగిందన్నారు. సామాజిక సాధికార బస్‌యాత్రను విజయవంతం చేయాలని ఆమె ఈ సందర్బంగా కోరారు.

**మంత్రి వర్గంలోనూ, రాజ్యసభలోనూ బీసిలకు అత్యధిక ప్రాధాన్యత: ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ :** రాష్ట్రంలో ఎస్,ఎస్‌టి,బిసి,మైనారిటి వర్గాలకు చేకూర్చిన లబ్దిని, మంచిని వివరించేందుకే సామాజిక సాధికార బస్‌యాత్ర ద్వారా చేపట్టినట్లు శాసన మండలి సభ్యుడు, కృష్ణ,గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ తెలిపారు. బస్‌యాత్ర సందర్బంగా కొత్త మార్కెట్ యార్డ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా మంత్రి వర్గంలో, రాజ్యసభ స్దానాలలో, శాసనమండలి స్దానాలలో అత్యధిగాకంగా బిసిలకు అవకాశాలు కల్పించి, వారందరిని అధికారంలో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బిసిలకు, అవకాశాలు, అధికారాలు కల్పించారని, అదేవిధంగా వారికి మున్సిపల్ చైర్మన్‌లుగాను, మైయర్‌లుగాను పదవులు ఇచ్చి వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషిచేశారని తెలిపారు. రాష్ట్రంలో ఆయా వర్గాలకు ఇంత ప్రాధాన్యత ఇచ్చి వారందరికి కూడా అధికారంలో భాగస్వామ్యులను చేసి పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈరోజు సామాజిక సాధికర బస్‌యాత్ర ద్వారా బస్‌యాత్రలో కూడా ఆ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి వారి ద్వారానే ప్రజలకు తెలియచేసేందుకు ఈరోజు ప్రజలముందుకు వచ్చి ధైర్యంగా తెలియ చేసేందుకే సాధికార బస్‌యాత్ర చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో అగ్రవర్ణపేదలకు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రిదేనని తెలిపారు. రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనారిటి వర్గాల ప్రజలు వైద్యంతో, విద్యలో, సంక్షేమంలో లబ్దిపొందడం ద్వారా వారి జీవన ప్రమాణ స్దితిగతులను మెరుగుపరుచుకున్నారని ఆయన తెలియచేశారు. ఈ సందర్బంగా వైసిపినుండి పోటీచేస్తున్న మల్లెల రాజేష్ నాయుడికి ప్రజలు సంపూర్ణమద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

### అసమానతలు పోవాలంటే మరోసారి వైఎస్సార్సీ ప్రభుత్వం రావాలి: విజయసాయిరెడ్డి

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర చారిత్రాత్మకమైందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. చిలకలూరిపేటలో ఆయన మంత్రి విడదల రజనీ, ఎమ్మెల్సీలు మర్రిరాజశేఖర్, కుంభ రవిబాబుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.. సమాజంలో అసమానతలు పోవాలంటే మరోసారి వైకాపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌కు చేసిన ద్రోహాంక్షమించరానిదన్న ఆయన ఆ పార్టీ చరిత్ర పుటల్లో చేరిపోయిందన్నారు. దానికి ఎపిలో భవిష్యత లేదని తెలిపారు. ఎపిని విభజన చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పటి తరమే కాదు, రాబోయే తరం కూడా క్షమించదని విజయసాయిరెడ్డి అన్నారు.



సోమవారం కడపలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వై.ఎస్. షర్మిల

# ఏం చేస్తారో చేసుకోండి

### నాకు పదవీ కాంక్ష లేదు
### అదే ఉంటే మా తండ్రి హాయాంలోనే పొందేదాన్ని
### గతాన్ని మరిచి వైసీపీ నేతల ఆరోపణలు
### ప్రత్యేక హోదా సాధించే వరకు పోరాటం ఆగదు
### కడపలో వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు

**కడప వైద్యవిభాగం, జనవరి 29 ప్రభాతవార్త:** వైఎస్ అంటే మాట మీద నిలబడే నాయకుడు, మడమ తిప్పని నాయకుడు.. ఇచ్చిన మాట కోసం, నమ్మిన వారి కోసం ఎంతవరకైనా వెళ్లే నాయకుడు వైఎస్ఆర్. నేను ఆయన బిడ్డను. నేను ఆయన రక్తమే. మాట తప్పను, పోరాటం ఆపను. ఇది నా పుట్టినిల్లు. ఇక్కడి నుంచే చెబుతున్నా ఏం చేస్తారో చేసుకోండి, ఏం పీక్కుంటారో పీక్కోండి అన్నింటికీ నేను రడీ అంటూ వైసీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా ఘాటుగా పరుష పదజాలతో విమర్శించారు. కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ శ్రేణులతో సోమవారం పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాలను పట్టించుకోని జగనన్న వారసుడు ఎలా అవుతారు, వాస్తవాలు చెబితే నాపై ముప్పేట దాడి చేస్తున్నారు. నా సొంత వాళ్లు అనుకొని 3200 కి.మీ పాదయాత్ర చేశా. నా బిడ్డలను ఇంటిని పక్కన పెట్టి వైసీపీని నా భుజాల మీద మోశాను ఇదే వైసీపీ ఇప్పుడు నా మీద దాడి చేస్తోంది. రోజుకో విధంగా జోకర్‌ను తెప్పించి మాట్లాడడం దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. వైసీపీ నేతలు గతాన్ని మరిచి మాట్లాడడం సరికాదన్నారు. నాకు పదవీ కాంక్ష ఉంటే నా తండ్రి హాయాంలోనే పదవి పొందేదాన్ని. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని కావాలి. ఇవన్నీ కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి. ఇది మనందరి బాధ్యత. ప్రతి కార్యకర్త ఒక సైనికుడివలే ఎన్నికల్లో పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో ఆ మూడు నియోజకవర్గాలు కైవసం చేసుకుంటాం

## ఫిబ్రవరి రెండవ వారంలో అనంతపురంలో సిద్ధం సభ: మంత్రి పెద్దిరెడ్డి




**తిరుపతి,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకమైన రాయలసీమలో 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ కోల్పోయిన మూడు నియోజకవర్గాలను జరగనున్న ఎన్నికల్లో కైవసం చేసుకోనున్నామని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన ఆ మూడు నియోజకవర్గాల్లో ఇప్పటికే వైసిపి పట్టుసాధించిందని, ఎన్నికల సమయంలో పూర్తిగా వైసిపి చేజిక్కించుకుంటుందని జోస్యం చెప్పారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు అధికార వైసిపి కార్యాచరణ రూపొందించుకుని, అందుకు తగ్గట్లు వ్యూహాంతో ముందుకు వెళుతున్నామన్నారు. వైసిపి నేతలు ఎన్నికలకు సిద్ధం" అనే నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రూపొందించిన సమరశంఖారావం రానున్న ఫిబ్రవరి రెండవ వారంలో అనంతపురంలో నిర్వహించనున్నామన్నారు. సోమవారం తిరుపతిలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, ఉపముఖ్యమంత్రి అంజద్‌భాషా, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, ఉషాశ్రీచరణ్,రాయలసీమలోని 7 పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఇన్‌ఛారిజలతో కలిసి అనంతపురం సభకు ముద్రించిన సిద్ధం గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ రానున్ననెలలో రెండవవారంలో అనంతపురంసిద్ధం సభకు 5 లక్షలమంది పైగా జనసమీకరణ చేసి విజయవంతంగా సభ నిర్వహించేలా వ్యూహం సిద్ధం చేశామన్నారు. రాయలసీమలో ప్రజలు జరిగిన మంచిని, అభివృద్దిని మరచిపోలేదని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఇంటినుండి కూడా ఫ్యాన్‌కు ఓటువేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు ఈ ఎన్నికలు ప్రజలు మంచి తీర్పుని స్తారన్నారు. ప్రతి ఇన్‌ఛార్జి కూడా తమతమ నియోజకవర్గంలో జగన్ చేసిన మంచి పనులు గురించి విస్తృతంగా ప్రచారం చేసి ఓటుబ్యాంకును కాపాడుకోవాలన్నారు. పనితీరు సరిగా లేని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల మార్పు తప్పదని, అలా అని ప్రజల నాడిపట్టుకోలేని నేతలకు మళ్ళీ టిక్కెట్లు రావన్నారు. సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం ఏంటో ఆ ప్రాంత ప్రజలకు తెలుసునని, తానేంటో జిల్లాప్రజలకు తెలుసన్నారు.

పసలేని ఆరోపణలు పట్టించుకోనని, నేనేంటో జనంకు తెలిస్తే చాలన్నారు. ఆదిమూలం చేసిన విమర్శలు, ఆరోపణలపై ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై సమీక్షించారు.

# బిసిలు బతకాలంటే భయమేస్తోంది

## మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో బిసిలు బతకాలంటేనే భయమేస్తోందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అనేక మంది బిసిలపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. ఎంతో మంది బిసిలపై దాడులు, దౌర్జన్యాలు చేసినా జగన్‌కు ఇంకా దాహం తీరలేదన్నారు. పల్నాడుజిల్లా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలోని బంగారుపెంట గ్రామానికి చెందిన బిసి మత్స్యకారుడు దుర్గారావు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ మత్స్యకారుడిని సిఎం పొట్టన బెట్టుకున్నట్లైందన్నారు. ఈ సంఘటన చాలా దారుణమన్నారు. పోలీసులు బెదిరించటంతోనే ఈ మత్స్యకారుడు చనిపోయాడన్నారు. తెలంగాణ నుంచి మద్యం తీసుకొస్తున్నాడని అతనిపై అక్రమ కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వైకాపాలో చేరుతావా? చేరవా? అని బెదిరించారన్నారు. వైకాపాలో చేరలేదనే ఉద్దేశ్యంతోనే అక్రమ కేసుపెట్టారని, 2 లక్షల డబ్బులివ్వమని భయపెట్టారన్నారు. అతను ముందస్తు బెయిల్ తెచ్చుకున్నాడని, అతనిపై అక్కసుతో నీవు స్టేషన్‌కు రా. నిన్ను ఎన్‌కౌంటర్ చేస్తా..అని బెదిరిస్తే, పోలీసు స్టేషన్‌కు సంతకం పెట్టటానికి వెళ్లాల్సిన అతను భయపడి తను వేటకు వెళ్లే బోటులో ఎక్కి వలకు ఉన్న తాడును మెడకు చుట్టుకుని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు..వైకాపా పాలనలో ఇలాంటి దౌర్జన్యాలు, అకృత్యాలు, దుర్మార్గాలు అక్రమాలు అధికమయ్యాయని అన్నారు. ఇది ప్రభుత్వ హత్యేనని, దీనికి ప్రభుత్వం బాద్యత వహించాలన్నారు. కచ్చితంగా దీనికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో భక్తులకు సౌకర్యాలే లక్ష్యం

## విఐపిలకు మధ్యాహ్నం 2 గంటల అనంతరం దర్శనం, బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ప్రసాదం కౌంటర్ల సమయం పెంపు: ట్రస్టు బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు



దుర్గమ్మ ఆలయ ట్రస్టుబోర్డు సమావేశ దృశ్యం



బంగారు గాజులందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 29, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ భక్తులకు మరిన్ని సౌకర్యాల కల్పనకు ట్రస్టు బోర్డు తీర్మానించింది. సోమవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ట్రస్టుబోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు పలు సౌకర్యాలందించేలా తీర్మానాలను ఆమోదించి వాటిని మీడియాకు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు సంయుక్తంగా మాట్లాడుతూ మధ్యాహ్నాం సమయంలో శ్రీ అమ్మవారికి నైవేద్యాలు సమర్పణ సమయంలో భక్తుల సంఖ్య పెద్దఎత్తున వుంటున్నందున ఆ సమాయానికి వచ్చే విఐపిలకు మధ్యాహ్నాం 2 గంటల తరువాత మాత్రమే దర్శనం వుండేలా చర్యలు తీసుంటామన్నారు. ఈ విషయాన్ని విఐపిలు దేవస్థానానికి సహకరించాలని కోరారు. అలాగే బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో వున్న ప్రసాదం కౌంటర్లు ఇకపై నిరంతరాయం కొనసాగి భక్తులకు ప్రసాదాలందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇకపై ఈ కౌంటర్లను 2 షిఫ్టుల పద్దతిలో పనిచేయిస్తామన్నారు. దుర్గమ్మ ఆలయంలో మైకు ప్రచారం కేంద్రం వద్ద ప్రసాదం కౌంటర్లు, ఘాట్‌రోడ్డు టోల్‌గేట్ వద్ద వాహన పూజలు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు, దుర్గాఘాట్లో వాష్‌రూంస్, స్త్రీలు బట్టలు మార్చుకోడానికి ఏర్పాట్లు, ఘాట్‌రోడ్డుకు చిన్నపాటి మరమత్తులు చేపట్టాడానికి నిర్ణయించామన్నారు. దసరా, భవానీ దీక్షల కార్యక్రమాలు విజయవంతం చేయడానికి సహకరించిన వారందరికి ఈ సంద ర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశామ న్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు సూచనలు, సలహాలు, ఫిర్యాదులను ఇఓ, చైర్మన్‌లను కలిసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

**దుర్గమ్మకు బంగారుగాజులు విరాళం:** దుర్గమ్మకు తాడేపల్లిగూడెంకు చెందిన నాగ రాకేష్ కుటుంబ సభ్యులు 19.5 గ్రాముల బంగారు గాజులను సోమవారం విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఘనంగా వినాయకునికి పూజలు :**దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న వినాయకుడికి పండితులు వేదమంత్రాలతో సోమవారం ప్రత్యేక అర్చనలను నిర్వహించారు. అభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు.

**31న చుండూరువెంకటరెడ్డి వర్ధంతి వేడుకలు:** ఈ నెల 31న చుండూరు వెంకట రెడ్డి చారిటీస్ వ్యవస్థాపకులు చుండూరు వెంకటరెడ్డి వర్ధంతి వేడుకలను వన్‌టౌన్‌లోని సివిరెడ్డి చారిటీస్ ప్రాంగణంలో నిర్వహిస్తామని ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పేదవిద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మహిళలకు వస్త్రాల బహుకరణ, అన్నదానం నిర్వహిస్తామన్నారు.

### నేడు హుండీల లెక్కింపు

దుర్గమ్మ ఆలయంలో భక్తులు దుర్గమ్మను దర్శించుకుని హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కిస్తామని ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.



మాజీమంత్రి నర్సారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు

# మాజీ మంత్రి నర్సారెడ్డి కన్నుమూత

### నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు
### అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మాజీమంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నేత నర్సారెడ్డి (92) కన్నుమూశారు. గతకొంతకాలంగా వృద్దాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. నర్సారెడ్డి మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. సిఎంరేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు బంజారాహిల్స్‌లోని నర్సారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కార్యకర్తల సందర్శనార్థం గాంధీభవన్‌లో తీసుకువచ్చి ఆ తర్వాత జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**నర్సారెడ్డి నేపథ్యం..** నర్సారెడ్డి స్వస్థలం నిర్మల్ జిల్లా మలక్ చించోలి గ్రామం. 1931 సెప్టెంబర్ 22న జన్మించాడు. ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ,ఎల్‌ఎల్‌బి పూర్తిచేశారు. చిన్నతనంలో భారత స్వాతంత్ర్య ఉద్య మంలో పనిచేసిన నర్సారెడ్డి నిజాం పాలన నుంచి హైదరాబాద్‌ను విముక్తి చేసే పోరాటంలోనూ పాల్గొన్నారు. 1971- 72మధ్యలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా పనిచేశారు. 1978లో అప్పటి సిఎం జలగం వెంగళరావు మంత్రి వర్గంలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, శాసనసభా వ్యవహారల మంత్రిగా పనిచేశారు. 1967 నుంచి 1982వరకు వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా, 1991లో అదిలాబాద్ ఎంపిగా, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగా కూడ కొనసాగారు. ఆతర్వాత క్రమంగా క్రీయాశీలక రాజకీయాకు దూరమైన నర్సారెడ్డి ప్రస్తుతం బంజారాహిల్స్‌రోడ్ నెంబర్ 12లో మంత్రుల నివాస సముదాయం దగ్గర్లో వైట్‌హౌజ్‌లో నివాసం ఉంటుండటగా అక్కడే కన్నుమూశారు.

# శివబాలకృష్ణ 'అక్రమలీల'లెన్నో!

### ఎసిబికి క్యూ కడుతున్న బాధితులు
### రూ.400 కోట్ల ఆస్తులకు అనుమతులు ఇచ్చాడని ఫిర్యాదు
### హైకోర్టును కూడా తప్పుదోవ పట్టించినట్లు బాధితుల ఆరోపణ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఎ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ లీలలు మరిన్ని వెలుగు చూడసాగాయి. శివబాలకృ ష్ణ గోల్‌మాల్ వ్యవహారాలకు సంబంధించి అతని బాధితులు పలువురు సోమవారం నాడు ఎసిబి డిజి సి.వి ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. శివబాలకృష్ణ హెచ్‌ఎండి ఎతో పాటు రెరాలోనూ ఉన్నతస్థానంలో వుండడంతో అతని అక్రమాలకు అంతే లేకుండా పోయిందని బాధితులు తమ ఫిర్యాదులో వెల్లడించారు. 400 కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులకు అడ్డగోలుగా శివబాలకృష్ణ అనుమతులు ఇచ్చాడని, ఇందులో 90 శాతం వరకు అడ్డగోలుగా ఇచ్చినవని వారు ఆరోపించారు. శివార్లలోని పుప్పా ల్‌గూడలో ఒక ప్రాంతంలో 33 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చాడని, ఈ విషయంలో స్థానికుల అభ్యంతరాలను శివబాలకృష్ణ ఎంతమాత్రం ప ట్టించుకోలేదని బాధితులు తెలిపారు. పుప్పాల్‌గూడ ప్రాంతంలో 33 అంతస్తుల భవనం నిర్మాణానికి ఎంచుకున్న స్థలం తక్కువగా వుండగా ఎక్కువ చూపుతూ అనుమతులు పొందారని, ఇది కేవలం శివబాలకృష్ణ లంచాలు మేయడం వల్లే సాధ్యమయ్యిందని వారు ఆరోపించారు. ఒక్క పుప్పాల్‌గూడయే కాకుండా శివార్లలో అనేకచోట్ల త గినంత స్థలాలు లేకున్నా నిబంధనలకు విరుద్దంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించేందుకు బిల్డర్లకు శివబాలకృష్ణ అనుమతులు ఇచ్చాడని బాధితులు ఆరోపించా రు. ఈ విషయంలో నిబంధనలను అనేకచోట్ల తన ఇష్టానుసారం మార్చాడని, ఆఖరుకు హైకోర్టును కూడా శివబాలకృష్ణ తప్పుదోవ పట్టించాడని వారు ఆరోపించారు. ఈ విషయమై తమ వద్ద వున్న ఆధారాలను బాధితులు ఎసిబి డిజిపి సమర్పించారు. శివబాలకృష్ణ అక్రమంగా ఆస్తులు సంపాదించిన మాట వాస్తవమేనని, అయితే ఇతనికి కొందరు నేతలతో పాటు ఇంకొందరు బడా అధికారులు సహకరించి వుంటారని, వారిపైనా చర్యలు తీసుకోవాలని బాధితులు ఎసిబి డిజిని కోరారు. అక్రమాస్తులకు సంబంధించి శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అతని అక్రమాలకు సంబంధించి అన్ని విషయాలు బయటపడతాయని వారు వెల్లడించారు.

**శివబాలకృష్ణ బినామీలు, అతనికి సహకరించిన అధికారులు, నేతల వివరాలు సేకరిస్తున్న ఎసిబి**

ఇదిలా ఉండగా అక్రమాస్తుల కేసులో అరెస్టయిన శివబాలకృష్ణకు హెచ్‌ఎండిఎలో సహకరించిన పై అధికారులు ఎవరు...? వీరితో పాటు వెన్నుదన్నుగా వున్న రాజకీ య నేతలు ఎవరు...? అనే విషయాలపై ఎసిబి అధికారులు ఆరా తీయసాగారు. హెచ్‌ఎండిఎలో డైరెక్టర్ స్థాయిలో వున్న అధికారి వంద కోట్ల రూపాయలకు పైగా అ క్రమాస్తులు సంపాదించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదని, అతనికి కొందరు ఉన్నతాధికారులు సహకరించి వుంటారని, ఇదే సమయంలో మరికొందరు బలమైన నేతలు వెన్నుదన్నుగా నిలిచి వుంటారని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.

వీరందరి సహకారంతోనే శివబాలకృష్ణ హెచ్‌ఎండిఎతో పాటు రెరాలో కీలక పదవుల్లో సుధీ ర్ఘకాలం పాటు కొనసాగగలిగాడని ఎసిబి అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలో శివబాలకృష్ణ అక్రమాలలో ఎవరి వాట ఎంత...? అనేది తేల్చాలని ఎసిబి అధికా రులు భావిస్తున్నారు. శివబాలకృష్ణ హెచ్‌ఎండిఎ డైరక్టర్‌గా రెరా కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఆమోదం లభించిన ఫైళ్లపై విచారణ చేయాలని ఎసిబి అధికారులు ఇప్పటికే నిర్ణయించం తెలిసిందే. వందల కోట్ల రూపాయలకు సంబంధించిన వేలాది ఫైళ్లు ఇందులో వుండడం ఎసిబి అధికారులను ఆశ్చర్య పరిచింది. ఈ ఫైళ్లు ఆమోద ం పొందడం వెనుక వున్న పెద్దల హస్తం ఎవరిది...? అనే దానిపై ఎసిబి తాజాగా దృష్టి సారించింది. ఈ విషయమై ఎసిబి అధికారులు ఇప్పటికే శివబాలకృష్ణకు సహకరించిన కొందరు ఉన్నతాధికారులతో పాటు వెన్నంటి వున్న నేతల వివరాలను సే కరించారని తెలిసింది. ఈ కేసులో శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారించిన మీదట అతను వెల్లడించే విషయాలపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఎసిబి అధికారులు నిర్ణయించారు.

# ఆర్ఎంపి, పిఎంపిల సమస్యల్ని పరిష్కరించాలి

## తెలంగాణ కమ్యూనిటీ పారామెడికల్ వైద్యుల ఐక్య వేదిక

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60 వేలమంది ఆర్ఎంపి, పిఎంపిల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపి, పిఎంపిల సమ్యలపై 'మహాసభకు సిద్ధం' అనే కార్యక్రమంలో ఆర్‌పిఎం, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉక్కుల అశోక్, నవీన్‌కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి నెలాఖరులో భారీ మహాసభ నిర్వహిస్తామని, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. కొన్ని దశాబ్దాలుగా గ్రామాల్లో తమ పూర్వీకులు ఆర్ఎంపి, పిఎంపిలుగా పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఆర్ఎంపిలకు, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు ప్రదానం చేయాలని వారు కోరారు. సమావేశంలో ఐక్య వేదిక ఉపాధ్య క్షులు బి.సదానందం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తాజాగా వుండాలంటే..



**వారానికి సరిపడా కూరగాయలను ఒకేసారి తెచ్చుకుంటాం. కొనేటప్పుడు ఒక్కోదాన్నీ ఏరికోరి తాజాగా కొంటాం కానీ, వాటిని సరిగా నిల్వ చేయకపోవడం వల్ల రెండు రోజులకే వడలిపోతుంటాయి. అలా కాకూడదంటే...**

- మారిన జీవనశైలితో కూరగాయల్ని ముందే తరిగి పెట్టుకోవాల్సిన పరిస్థితి అందరిదీ. అయితే,. అవి రంగూ, రుచీ పోకుండా ఉండాలంటే.. కాస్త నిమ్మరసాన్ని వాటిపై చల్లి డీప్ ఫ్రిజ్‌లో పెట్టండి. అంతేకాదు, వీటిని ఎయిర్‌టైట్ కంటైనర్‌లలో పెట్టాలి. లేదంటే వెంటనే పాడవుతాయి.
- . అన్ని రకాల కూరగాయ ముక్కల్ని కలిపి ఒకే బాక్సులో పెట్టొద్దు. ఎందుకంటే అవి ఒక్కోటీ ఒక్కో తత్వాన్ని కలిగి ఉండి త్వరగా చెడిపోతాయి. అలానే, ఉల్లిపాయ, వెల్లుల్లిలను వేటికవే విడిగా భద్రపరచాలి. వీటిని ఫ్రిజ్‌లో పెట్టేకంటే.. పొడిగా, గాలి ధారళంగా తగిలే ప్రదేశంలో ఉంచితే సరిపోతుంది.
- ఇతర కూరగాయలతో పాటు బంగాళాదుంపలను నిల్వ చేస్తే త్వరగా కుళ్లిపోతాయి. బదులుగా వాటిని వెల్లుల్లితో కలిపి పెట్టండి. ఎక్కువకాలం తాజాగా ఉంటాయి.
- క్యారెట్ పై భాగాన్ని తీసేసి, గాలి చొరని డబ్బాల్లో వేసి ఫ్రిజ్‌లో పెట్టాలి. టొమాటోలు కుళ్లిపోకుండా ఉండాలంటే. జిప్‌లాక్‌కవర్‌కి చిన్న చిన్న రంధ్రాలు చేసి లోపల పెడితే చాలు. చాలా రోజులు వాడుకోవచ్చు.
- అల్లాన్ని ఫ్రిజ్‌లో పెడితే బూజు వచ్చేస్తుంది. బదులుగా చిన్న కుండలో మట్టిని వేసి అందులో వేయండి.
- కరివేపాకు, కొత్తిమీరలను కలిపి దాయకండి. వాటిని కడిగి పొడి వస్త్రంపై ఆరనిచ్చి ఆ తర్వాత గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో పెడితే సరి. సువాసననీ తాజాదనాన్నీ కోల్పోవు. ❑

# శ్రీరాముని కథను చిత్రాల ద్వారా..



**ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవాలన్నది ఆమె చిన్ననాటి కల. పెళ్లై భర్తతో అడుగు పెట్టిందేమో మట్టి ఇంట్లో ! పెద్దగా చదువుకుందీ లేదు. అలాంటావిడ ప్రభుత్వం తరఫున ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులెన్నో చేపట్టే స్థాయికి చేరుకున్నారు. దేశమంతా ఆసక్తిగా చూస్తోన్న అయోధ్య రామమందిర ప్రారంభ క్రతువులో భాగమవ్వడమే కాదు.. శ్రీరాముని కథను ఈ తరానికి చిత్రాల ద్వారా అందిస్తున్నారు. మసూమా రిజ్వీ.. మన తెలుగు ఆడపడుచు ప్రయాణమిది !**

ప్రవాసీ భారతీయ కేంద్ర భవనం.. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులను ఒక తాటిపైకి తేవడం, వారి ప్రయాణం, విజయాలను అందరితో పంచుకునేలా ఏర్పాటు చేసిన వేదిక. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తీర్చిదిద్దడానికి ప్రపంచవ్యాప్తంగా నిపుణులను ఆహ్వానించారు. చివరగా ఇద్దరు ఎంపికయ్యారు. రెండు నెలల్లో పూర్తి చేయాలన్నది లక్ష్యం.. విదేశీ నిపుణుడు అసంభవం అంటే.. ఆయనతోపాటు ఎంపికైన తెలుగమ్మాయి మసూమా రిజ్వీ ఆ సవాలుని స్వీకరించడమే కాదు. విజయవంతంగా తీర్చిదిద్ది, ప్రధాన మోదీ సహా అందరి అభినందనలూ అందుకున్నారు. మసూమ పుట్టింది తూర్పుగోదావరి జిల్లా. మధ్య తరగతి కుటుంబం.. 19 ఏళ్లకే పెళ్లి అయ్యింది. భర్త సైనికుడు. చిన్నప్పటి నుంచీ ఇళ్లను తీర్చిదిద్దడమంటే ఇష్టమామెకు. ఎన్నో కలలతో భర్త వెంట దేశ సరిహద్దుకు వెళ్తే.. మట్టి గోడలు, గడ్డి పైకప్పున్న ఇల్లు చూపించారు. నిరాశపడ్డా తప్పని పరిస్థితి అందమైన ఇంటి కల మాత్రం బలంగా నాటుకుపోవడంతో తిరిగి చదువుకోవాలనుకున్నారు. అందుకే ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సులు చేశారు. సహజ ఆసక్తి వల్లేమో తన ఆలోచనలతో ఇట్టే మెప్పించేవారీమె.

అంతేకాదు. సంప్రదాయాలకు విలువనిస్తూనే తక్కువ బడ్జెట్‌లో అందంగా తీర్చిదిద్దుతారన్న పేరును తెచ్చుకున్నారు. అయితే ఓ సంఘటన మాత్రం ఆవిడ దారిని మార్చింది. మసూమకి పురాతన కట్టడాలంటే ఇష్టం. ఓసారి వాటికి గోడలకు వేసినట్టుగా రంగులు వేయడం చూసి తట్టుకోలేక పోయారు. ఆపబోతే చేదు అనుభవం ఎదురైంది. అది ఆవిడను పురాతన వస్తువులు, కట్టడాలను భద్రపరిచే, ఎగ్జిబిషన్లు వగైరా నిర్వహించే క్యూరేటింగ్ వైపు నడిపించింది. దానిలో దానితోపాటు పిహెచ్‌డి. మ్యూజియాలజీ కోర్సులూ చదివారు.

**చరిత్ర చదివి....** ఆర్ట్ మనసుకు సంబంధించింది. దీనికి నిర్ణీత వేళల్లో పనిచేయడం తగదని నమ్మిన ఆమె 2007లో బెలిటాను ప్రారంభించారు. పురాతన కట్టడాల పునరుద్ధరణ ప్రాజెక్టులెన్నో చేపట్టారు. రాష్ట్రపతి భవన్, మానిక్‌షా సెంటర్, దీన్‌దయాళ్ మ్యూజియం, ఆర్ట్ ప్రాజెక్టులు వంటి ప్రభుత్వ ప్రాజెక్టులు ఆమెకు పేరు తెచ్చిపెట్టాయి. స్పేస్ డిజైనింగ్ అంటే అందంగా కనిపించేలా ఖరీదైన ఫర్నిచర్, పెయింటింగ్‌లపై దృష్టిపెట్టడమే కాదు. మనసుపైనా ముద్ర వేయాలనుకుంటా. అందుకే దానికి సంబంధించిన చరిత్ర చదువుతాననే మసూమ దేశంలోని ప్రముఖ డిజైనర్లలో ఒకరిగానేకాదు. ఆసియాలోనే ఉత్తమ క్యూరేటర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు.





**మహిళల కోసం....** అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడి విమానాశ్రయాన్ని తీర్చిదిద్దారు మసూమ. బాల్యం నుంచి అయోధ్య చేరేవరకూ రాముని జీవిత ప్రయాణాన్ని కలంకారీ, పటచిత్ర, రాజారవివర్మ చిత్రాల్లో తీసుకొస్తున్నారీమె. దేశవ్యాప్తంగా 100 మంది కళాకారులతో పనిచేస్తోన్న మసూమ మొదటి ప్రాధాన్యం మహిళలకే. వారిని ప్రోత్సహించడం తన కర్తవ్యమనే ఆవిడ. గ్రామీణ మహిళా కళాకారులకు మెంటారింగ్ చేయడమే కాదు. ఉపాధినీ చూపిస్తున్నారు. పలు ఎన్‌జీఓలతోనూ కలసి పనిచేస్తున్నారు. ఖాళీ సమయాల్లో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతుంటారు. ఉన్నది ఒకటే జీవితం ఏదైనా ఇప్పుడే చేయాలనుకుంటా. కాబట్టే 50 ఏళ్ల వయసులో పిహెచ్‌డి చేశా. మిమ్మల్ని మీరు నమ్మండి. కలలు కనే ధైర్యం చేయండి చాలు. కోరుకున్నది సాధిస్తారంటారీమె. ❑

# అమ్మాయి ఎదుగుతోందా ?



కొంతమంది అమ్మాయి చిన్నప్పుడు వాగుడుకాయలా ఉండే వారు ఒక్కసారి మాట్లాడటమే మానేస్తారు. పిల్లలెదుగుతున్నప్పుడు వచ్చే ఈ మార్పులను గుర్తించాలంటున్నారు నిపుణులు. ఎంత ఎదిగినా తల్లికి పిల్లలెప్పుడూ చిన్నపిల్లలానే కనిపిస్తారు. అది సహజం. పిల్లలకు ఏం తెలియదు. నేను చెప్పే కానీ చేసుకోలేరు అనుకుంటారు అది మన అమాయకత్వం. అందుబాటులో ఉన్న సాంకేతికత, విద్యావిధానం, మారుతున్న సంస్కృతి వంటివన్నీ పిల్లను ప్రభావితం చేస్తున్నాయి. దాంతో వారి ఆలోచనా విధానం, విశ్లేషణ విస్తృతమవుతోంది. ఇవన్నీ వాళ్లని మానసికంగా బిజీ చేస్తుంటాయి. దాంతో వాళ్లు కాస్త మౌనంగా ఉండొచ్చు. ఆ సమయంలో వారిని అర్థం చేసుకోవాలి. అంతేకానీ నిందించొద్దు. పిల్లలు నెమ్మదిగా సర్దుకుని జరిగింది చెబుతారు.

**నిర్లక్ష్యం వద్దు ..** పిల్లలకేం సమస్యలుంటాయని అనుకోవద్దు. ఆ వయసుకు సంబంధించినవెన్నో ఉంటాయి. మనకు తేలికగా అనిపించొచ్చు కానీ.. వాటి నుంచి బయటకు రావడం తెలియక అయోమయానికి గురవుతారు. అలాంటప్పుడు వాళ్ల కోసంలోంచి అర్థం చేసుకుని సలహాలు, సూచనలివ్వండి. వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూనే, ఎలా ముందడుగు వేస్తే అనుకున్న లక్ష్యాలను సాధంచగలరో మృదువుగా వివరించండి. బదులుగా.. తిట్టడం మొదలుపెట్టారనుకోండి. మరోసారి మీవరకూ రాకుండా.. సొంత నిర్ణయాలు తీసుకుంటారు. అలాగని వాళ్ల ప్రతిచిన్న విషయంలోనూ తలపెట్టకుండా.. వాళ్లకు కొద్దిగా స్పేస్ ఇవ్వడం మంచిది. మొత్తానికి ఒక స్నేహితురాలిలా వ్యవహరిస్తే మంచిది. ❑

## చెలి చిట్కా

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సివస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లూ మండవు. ❑

# తియ్యటి బిర్యానీ

ఒడిశా ప్రసిద్ధ వంటల్లో 'కనికా స్వీట్' ఒకటి. దీన్నే 'స్వీట్ పులావ్' అని కూడా అంటారు. ఎలా చేయాలంటే ఓ కప్పు బాస్మతి బియ్యాన్ని అరగంట సేపు నానబెట్టి, వడకట్టి పక్కనుంచుకోవాలి. కడాయిలో రెండు టేబుల్‌స్పూన్ల నేతిలో.. చారెడు జీడిపప్పు, పిస్తా, కిస్మిస్‌లను వేయించి, పక్కకు తీయాలి. అదే కడాయిలో బిర్యానీ ఆకులు2, యాలకులు 5, లవంగాలు 4, స్టార్ మొగ్గలు 2, అంగుళం దాల్చిన చెక్క ముక్క, ఒక చెంచా మిరియాలు. చారెడు ఎండుకొబ్బరి ముక్కలు వేసి వేయించాలి. దానికి నానబెట్టిన బియ్యం జత చేసి.. కొద్దిసేపు వేయించాలి. అందులో పసుపు, తగినంత ఉప్పు, నాలుగు టేబుల్ స్పూన్ల పంచదార, జీడిపప్పు, పిస్తా, కిస్మిస్‌లు, ఇంకో చెంచా నెయ్యి వేసి కలియతిప్పాలి. రెండు కప్పుల నీళ్లు పోసి మూత పెట్టి, సన్నసెగ మీద ఉడికించాలి. అంతే ఘమఘమలాడే తియ్యటి కనికా లేదా స్వీట్ పులావ్ సిద్ధమైపోతుంది. మరీ తీపి, మరి కారం కాకుండా మధ్యస్తమైన రుచి కోరుకునేవారికి ఇది చాలా నచ్చుతుంది. ముఖ్యంగా చలికాలం నోటికి హితవుగా ఉంటుంది. జలుబును నిరోధిస్తుంది. ఈ ఒడిశా వంటకాన్ని ఇతర రాష్ట్రాల వారు కూడా ఇష్టంగా తింటారు. ❑



# లావెండర్ ఆకులతో..

సువాసనభరితమైన లావెండర్‌ను పరిమళాల తయారీలో వాడుతారన్నది తెలిసిందే వీటిని ఇండోర్ ప్లాంట్స్‌గా కూడా పెంచరుతారు. అయితే పువ్వులకే కాదు లావెండర్ ఆకుల్లో కూడా అనేక ఔషధగుణాలు న్నాయట. అవేంటో తెలుసుకుందాం.

**ఒత్తిడి తగ్గిస్తుంది...** లావెండర్ ఆకులతో కషాయం చేసి తాగితే ఒత్తిడి తగ్గుతుంది. తాజా ఆకులను కొన్నింటిని తీసుకుని సన్నగా కట్‌చేసి వేడినీటిలో వేసి ఐదునిమిషాలుంచి వడకట్టాలి. ఈ కషాయాన్ని తీసుకోవడం వల్ల ఒత్తిడి దరిచేరదు. అంతేకాదు డెజర్ట్‌లు, సలాడ్‌లలో సన్నగా తరిగిన లావెండర్ ఆకులను చేర్చుకుంటే ఆహారానికి కొత్తరుచిని తేవడమే కాదు, మంచి సువాసననూ జోడిస్తుంది.



**. సహజ క్లీనర్ :** గ్లాస్ టేబుళ్లనూ తలుపుల్ని శుభ్రం చేయడానికి ఇవి చాలా ఉపయోగపడతాయి. ఈ ఆకుల్లోని యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఫంగల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయవు. దీనికోసం ఒకగాజు సీసాలో వెనిగర్, తాజా, లేదా ఎండిన లావెండర్ ఆకులను వేసి వారం రోజులు ఉంచాలి. తర్వాత వడకట్టి ఈ మిశ్రమంతో గృహోపకరణ వస్తువుల్నీ శుభ్రం చేయవచ్చు. అంతేకాదు, కొన్ని ఆకులను పొడి చేసి కారు, రూమ్‌లలో ఎయిర్‌ఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు.

**నిద్రపుచ్చే దిండ్లు :** దీని సుమాసన ఒత్తిడి తగ్గించి సుఖనిద్రకు దోహదపడుతుంది. ఎండిన లాండెండర్ ఆకులను తీసుకుని చిన్న చిన్న దిండ్ల మాదిరిగా కుట్టి వాటిని తలగడలుగా ఉపయోగించవచ్చు. ఇది ఆరోమాథెరపీగా పనిచేస్తుంది.

**కండరాలకు ఉపశమనం :** మీరు మీ ఇంట్లోనే స్పా అనుభూతిని పొందాలంటే మాత్రం ఇది ఓ సారి తప్పక పాటించాలి. ఇంట్లో దొరికే ఎప్సమ్‌సాల్ట్‌కి కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్‌ని, ఎండిన ఆకులని కలిపి కొన్ని నిమిషాలుంచి తర్వాత వినియోగించాలి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి తగ్గ కండరాలకు ఉపశమనం లభిస్తుంది. ❑

# ఇంట్లోనే జిమ్ కావాలంటే..

ఫిట్‌నెస్ సాధించాలంటే జిమ్‌కే వెళ్లాలా? వేల కొద్దీ డబ్బు ఖర్చు పెట్టి శిక్షణలో చేరాలా? అంటే.. ఆ అవసరం లేదంటున్నారు నిపుణులు. తక్కువ ఖర్చుతోనే ఇంట్లోనే ఓ మినీ జిమ్‌ను ఏర్పాటుచేసుకోవచ్చంటున్నారు. తద్వారా జిమ్ తరహా అనుభూతిని పొందడంతో పాటు ఖర్చునూ అదుపు చేసుకోవచ్చంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాంరండి..

- ఇంట్లోనే జిమ్‌ను ఏర్పాటుచేసుకోవాలంటే ముందుగా గుర్తుంచకోవాల్సి విషయం. ఇంట్లో ఎంత ఖాళీ ప్రదేశం ఉందని! దీనికోసం ప్రత్యేకంగా ఓ గదిని కేటాయించగలరా? లేదంటే బాల్కనీలో ఏర్పాటుచేసుకుంటారా? అనేది నిర్ణమించుకోవాలి. అప్పుడే ఆ ప్రదేశాన్ని బట్టి జిమ్‌ను ఏర్పాటుచేసుకోవడం సులువవుతుంది.
- జిమ్ సెంటర్లో మాదిరిగా ఇంట్లోనూ అన్ని రకాల ఫిట్‌నెస్ మెషినరీ ఉండాల్సిన అవసరం లేదు.



దానివల్ల ఇంట్లో ప్రదేశం, డబ్బు.. రెండూ వృథా! కాబట్టి మీరు చేరుకోవాల్సిన ఫిట్‌నెస్ లక్ష్యమేంటోముందు నిర్ణయించుకోండి. అందుకు ఉపయోగపడే జిమ్ మెషినరీ గురించి నిపుణుల్ని అడిగి తెలుసుకుంటే. దాన్నే ఇంట్లో ఏర్పాటుచేసుకోవచ్చు. దీంతో పాటు ఒక యోగా మ్యాట్ తీసుకుంటే.. పులప్స్, పుషప్స్.. వంటి నెలపై చేసే వ్యాయామాలకు అనువుగా ఉంటుంది.

- జిమ్ మెషినరీపై డబ్బు వృథా ఎందుకు అనుకునే వారు.. ఇంట్లో ఉండే కొన్ని రకాల వస్తువుల్నీ వ్యాయామాల కోసం ఉపయోగించుకోవచ్చు. ఉదాహారణకు.. బరువైన వస్తువుల్ని వెయిట్ లిఫ్టింగ్ కోసం, పుషప్స్ కోసం బాస్కెట్ బాల్, జంపింగ్ కోసం స్కిప్పింగ్ రోప్, కార్డియో వ్యాయామాల కోసం మెట్లనూ ఉపయోగించచ్చు.
- ఫిట్‌నెస్ మెషినరీని ఎంచుకునే వారు. ఒకే మెషీన్‌తో విభిన్న రకాల వ్యాయామాలు చేయగలిగేలా మల్టీపర్పస్ మెషీన్స్‌ని ఎంచుకుంటే డబ్బు. ఇంట్లో స్థలం.. రెండూ ఆదా అవుతాయి. ఉదాహారణకు.. స్టెబిలిటీ బాల్‌తో కోర్ వ్యాయామాలు, యోగా.. వంటివి సాధన చేయచ్చు.
- ఇంట్లో జిమ్‌ను ఏర్పాటుచేసుకోవాలనుకునే వారు.. ఆ ప్రదేశంలో గాలి, వెలుతురు, ధారాళంగా ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే. వ్యాయామం చేసే క్రమంలో శరీరం చెమటలు కక్కుతుంది. ఇలాంటప్పుడు గాలి తగలకపోయినా చిరాగ్గా అనిపిస్తుంటుంది. అలాగే సహజసిద్ధంగా బయటి నుంచి వచ్చే వెలుతురు మనసును ఉత్తేజితం చేస్తుంది.
- . సొంతంగా చేసే వ్యాయామాలే కాదు.. నిపుణుల ఆధ్వర్యంలో చేసే వర్కవుట్లు . వాటి కోసం నిపుణులు నిర్వహించే ఆన్‌లైన్ తరగతుల్ని ఫాలో అయితే ఖర్చు తగ్గుతుంది. ఈ క్రమంలో సంబంధిత జిమ్ మెషినరీని ఇంట్లో ఏర్పాటుచేసు కోవడం తప్పనిసరి.
- . కొంతమంది ఇంట్లో గార్డెన్ ఉంటుంది. అలాంటి వారు తమ జిమ్ మెషినరీని ఆ పచ్చటి చెట్ల మధ్యలో ఏర్పాటుచేసుకోగలిగితే.. ఇటు మానసికోల్లాసం, అటు ఇంట్లో స్థలం కూడా ఆదా అవుతుంది. ఇక ఈ సదుపాయం లేని వారు తాము ఏర్పాటుచేసుకున్న జిమ్ ప్రదేశంలో ఇండోర్ ప్లాంట్స్ అమర్చుకోవచ్చు. మానసికోల్లాసం కోసం ఆ ప్రదేశాన్ని తమకు నచ్చినట్లుగా అలంకరించుకోవచ్చు.❑

# పర్ణశాల

**పర్ణశాల పేరు వింటేనే** అడవుల్లో ఉండే ప్రకృతి సౌంద ర్యం అక్కడ సంచరించే జంతు జాలం. కొలనులు, కొండల కోనల జలపాతాలు, కళ్ళముందు కనిపిస్తాయి. అటువంటి పరిసరాల్లో వెదుళ్ళు తాటాకులతో నిర్మించబడే కుటీరమే పర్ణశాల. సాధారణంగా మహా మునులందరూ తమ తపోభంగం కాని ప్రదేశంగా, అరణ్యాలలో నివాసాలు ఏర్పరుచుకుని అక్కడ లభించే కందమూలాలను ఆహారంగా గ్రహిస్తూ, ప్రశాంత జీవనం గడుపుతూ ఉంటారు. రాజకుమారులైన సావిత్రి సత్యవంతులు, దమయంతి నలుడిని. సీత రాముడవని వివాహామాడి, వైభవంగా బ్రతికే అవకాశాలున్నా, అందమైన పర్ణశాలలలో, ఆనందంగా ముంగిట ముగ్గులు, లతలు రకరకాల పూవులు, కుందేళ్ళు, లేళ్ల మధ్య సంచరిస్తూ ,పతి



పరిచర్యలతో రాచరిక భోగాలు మరిచారు. అలాగే అత్రిమహాముని అనసూయ, గౌతముడి అహల్య, భర ద్వాజుడు వంటి మహానీయులు వనవాసంతో తపోనిష్ఠలతో భగవంతుడి కృపకు పాత్రులు అయితరించారు. వీరి మనుగడ పర్ణశాలే. ఒక, రామాయణ కాలంలో త్రేతాయుగ పురుషోత్తముడు శ్రీరాముడు, తల్లి కైకేయి కోరిక మేరకు, సతీసీత, సోదరుడు లక్ష్మణుడితో అయోధ్యను వీడిఅరణ్య వాసం పదునాలుగు సంవత్సరాలు పర్ణశాలలో కాలం గడపడం రామాయణకావ్యంలో ప్రధాన ఘట్టంగా ప్రసిద్ధి చెందడం పురాణాలకే పరాకాష్ట. సీతాపరహరణం, హనుమంతుడి మైత్రి సూర్పణఖ పరాభవం, వారి దుర్మరణం ఈ సంఘటనలన్నీ సీతా రాములకు పర్ణశాల పరిసరాలలో జరిగినట్లు, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం నిరూపణగా ఎన్నో ఆనవాళ్ళు అక్కడ కనిపించడం విశేషం. అందుకే ఏడేటా భద్రాచలం పుణ్య క్షేత్రంలో సీతారామ కల్యాణాలు కనువిందు కలిగిస్తాయి. అగ్ని ప్రవేశ అనంతరం, పునీతమయిన సీత, అయోధ్యలో శ్రీరామపట్టాభిషేకం కాగానే మహారాణిగా, భోగ భాగ్యాల జీవితం లభించిన తరుణంలో, గర్భవతియైన ఆమెను రాముడు వరంకోరుకోమని అడిగినప్పుడు జానకీమాత తిరిగి వన వాసంలో ఉండాలని అభిలషించగా, రాజ్యంలో ఒక చాకలి నిందనుసాకుగా తీసుకుని సీతను అడవికి పంపగా, అక్కడ సీత వాల్మీకి ఆశ్రమంలో ఆశ్రయం పొంది లవకుశులకు జన్మ ఇవ్వడంతో పర్ణశాలలోనే, కవలలు, శ్రీరాముడి లీలలు వర్ణింస్తూ భక్తి గానం చేయడం కర్ణపేయం. శ్రవణానందం. ఇలా శ్రీరాముడు వివిధ ప్రదేశాలలో పర్ణశాలలు నిర్మించుకుని 14 సంవత్సరాలు గడుపగా అవి అన్నీ దేవాలయాలుగా, పుణ్యక్షేత్రాలుగా భక్తులకు దర్శనీయ స్థలాలుగా రూపొంది తరతరాలను అలరింపచేస్తున్నాయి. మన పూర్వీకులు సైతం, పేదవారిలా గుడిసెలలో ఆనందమయ జీవితం కుటుంబాలు వచ్చే పోయే బంధువులతో, గడిపిన కాలం కుటీరం వంటి, పర్ణశాలలను తలపించేలా ఉండేవి ఇంటి ముందు శుభ్రం చేసి, కళ్ళాపి చల్లి, ముగ్గులువేసి, పూలు కూరగాయల మొక్కలు పెంచి, ఒకరి కొకరు సాయాలతో సంతోషంగా ఉండేవారు. తదుపరి వాటి స్థానంలో మేడలు, మిద్దెలు, ఆ తరువాత ఆధునికంగా ఫ్లాట్స్ నిర్మించుకునే స్థాయికి రావడంతో పూరిపాకలు కనుమరుగై ఒకచోట పలు కుటుంబాలు నెలకొని, పర్ణశాలలపేరే వినపడదు. అడవులకేగే తాపసులులేరు. ఇవన్నీ కాలానుగుణంగా జరిగే పరిణామాలు ఏది ఏమైనా అంతా మన మంచికే అన్నట్లుగా మార్పులు మనుషుల్లో ఏర్పడి అన్నీ దేవుడి కలికాలలీలలుగా భావించాలి. ❑

**- యం.వి. రమణకుమారి**

ఆధ్యాత్మికం

# నుదుటిపైకి జారేలా..

ముఖానికి అందం తెచ్చి పెట్టేవి శిరోజాలే. అందుకే యువతరం ఎప్పటికప్పుడు కొత్తరకాల హెయిర్‌కట్స్‌ని ప్రయత్నిస్తూ మరిసిపోతుంటుంది. అలాగన ఇతాజా ఫ్యాషన్లను అనుసరించడమే కాదు. ముఖాకృతికి తగ్గట్లుగా ఎంచుకోవడమూ ముఖ్యమే అంటారు ఫ్యాషన్ నిపుణులు. అందుకోసం కొన్ని సూచనలూ చేస్తున్నారు.



**బ్రో లెంగ్ బ్యాంగ్స్ :** గుండ్రటి, కోల, పలకల ముఖాకృతి కలవారికి ఈ స్టైల్ బాగుంటుంది. కనుబొమలపై వరకూ వచ్చేలా జుట్టుని ముందు భాగంలో కత్తిరిస్తారు. ఇవర్లన్నీ అసమానంగా ఉండటమే దీని ప్రత్యేకత. ఈ కట్‌తో జుట్టు, ఒత్తుగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

**మైక్రో బ్యాంగ్స్ :** కురచ జుట్టు, క్రాఫ్ స్టైల్ ఉన్నవారికి ఈ కత్తిరింపు బాగుంఉంది. జుట్టుని తక్కువ ఎత్తులో కట్ చేయడం వల్ల నుదురు విశాలంగా కనిపిస్తుంది. ఎటువంటి ముఖాకృతి కలవారికైనా ఈ మైక్రో బ్యాంగ్స్ నప్పుతాయి.

**లాంగ్ కర్టెన్ బ్యాంగ్స్:** ఈ స్టైల్ కట్‌తో జుట్టు కెరటాల్లా తేలియాడుతున్నట్లే కనిపిస్తుంది. ముఖాకృతిలోని లోపాలనూ కనిపించనీయదు. రింగులు తిరిగే కురులున్నవారికి ఇది మరింత మంచి లుక్‌నిస్తుంది.

**ఫేస్ ఫ్రేమింగ్ లేయర్స్ :...** శిరోజాలను మందంగా కనిపించేలా చేస్తుందీ హెయిర్ కట్. ఫేస్‌కి ఇరువైపులా ఉన్న జుట్టుని లేయర్స్‌లా కత్తిరిస్తే ఈ లుక్ వస్తుం ది. కెరటాల్లా కనిపిస్తూ ఆకట్టుకుంటుంది. గుండ్రటి ముఖాకృతి ఉన్నవారికి మరింత అందాన్ని తెచ్చిపెడుతుంది. ఆధునిక, సంప్రదాయ దుస్తులన్నింటి మీదకూ ఇది మెప్పిస్తుంది. ❑



# మెగాస్టార్‌ను కలిసిన కెఎస్‌భరత్




**హైదరాబాద్:** టాలివుడ్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా స్టార్‌క్రికెటర్ కెఎస్‌భరత్‌మర్యాదపూర్వకంగా కలిసాడు. ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌నేపథ్యంలో హైదరాబాద్‌లోనే ఉన్న కెఎస్‌భరత్ చిరంజీవి నివాసానికి వెళ్లాడు. అరంగటపాటు గడిపాడు. ఈసందర్భంగా తన టెస్ట్ జెర్సీని మెగాస్టార్ చిరంజీవికి బహుమతిగా ఇచ్చాడు. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారానికి నామినేట్ అయిన నేపథ్యంలో ఆయన ఇంటికి సందర్శకుల తాకిడి పెరిగింది. సినీరాజకీయ ప్రముఖులతోపాటు క్రికెటర్లు కూడా ఆయన్ను కలుస్తున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ మెగాస్టార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. చాలారోజులుగా తన అభిమాన హీరో చిరంజీవి కలవాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ టెస్ట్ నాలుగురోజుల్లోనే ముగియడంతో ఐదోరోజు కెఎస్‌భరత్‌కు వీలుచిక్కడంతో చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు.

# తనపై దాఖలైన పరువునష్టం కేసు కొట్టివేయాలని ధోనీ పిటిషన్

**న్యూఢిల్లీ:** తనపై మాజీ బిజినెస్ భాగస్వాములు దాఖలుచేసిన పరువునష్టం దావాను కొట్టివేయాలని, విచారణ అర్హత లేదని ఢిల్లీ హైకోర్టుకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ నివేదించాడు. మాజీ భాగస్వాములు మిహిర్ దివాకర్, ఆతడి భార్య సౌమ్యాదాస్ హైకోర్టులో ఈపిటిషన్ దాఖలుచేసినసంగతి తెలిసిందే. తమ పరువుకు




భంగం వాటిల్లేందుకు కారణమైన ధోనీతోపాటు కొన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు మీడియా సంస్థలపై నష్టపరిహారంతోపాటు ఎలాంటి కథనాలు ప్రచురించకుండా నిరోధించాలని పిటిషన్‌లోకోరారు. దీనితో ధోనీ తరపున ప్రతినిధులు హైకోర్టుకు హాజరయ్యారు. తాము రాంచీ కోర్టులో వారిపై పిటిషన్ దాఖలుచేసిన తర్వాతనే ధోనీపై వారు పరువునష్టం దావా వేసారు.

తమకు ఎలాంటి నోటీసులు డాక్యుమెం ట్లు అందలేదని, హైకోర్టురిజిస్ట్రీద్వారానే కేసునమోద యినట్లు తెలిసిందన్నారు. వారి వాదనలను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు మూడురోజుల్లో ధోనీ న్యాయవాదులకు పిటిషన్ దారుల తరపున న్యాయవాది డాక్యుమెంట్లు అందించాలని ఆదేశించింది. ఈదశలో ధోనీతో పాటు మీడియా సంస్థలు పలు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లకు వ్యతిరేకంగా ఎలాంటిమధ్యంతర ఉత్తర్వులు జారీచేయలేమని హైకోర్టు వెల్లడించింది.

అయితే పిటిషన్‌దారుల పరువుకు నష్టం కలిగించేలా కంటెంట్‌ను పోస్టుచేయకుండా ఆ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశిస్తామని తెలిపింది. తర్వాత విచారణను ఏప్రిల్ 3కు వాయిదావేసింది.



# పేసర్ బుమ్రాకు ఐసిసి మందలింపు

**హైదరాబాద్:** టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రాను ఐసిసి మందలించింది. ఇంగ్లండ్‌తో హైదరాబాద్‌లోజరిగిన తొలిటెస్టులో బుమ్రా ఐసిసి నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించింది. ఆతడినిమందలించడంతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించింది. తొలిటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా సహనం కోల్పోయాడు. బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఓలీపోప్‌ను ఔట్‌చేసేందుకు తీవ్రంగాయత్నించాడు. ఈ క్రమంలోనే కాసనత సహనం కోల్పోయిన బుమ్రా ఓలీపోప్ పరుగుతీసే సమయంలో ఉద్దేశ్యపూర్వకంగా అడ్డువెళ్లాడు. దాంతో ఇద్దరూ ఒకరినొకరు ఢీకొన్నారు. ఈ ఘటనలో బుమ్రాదే తప్పిదంగా భావించిన అంపైర్లు మ్యాచ్‌రిఫరీకి ఫిర్యాదుచేసారు. ఐసిసి ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 రూల్‌ప్రకారంబుమ్రా తప్పుచేసాడని భావించిన రిఫరీ ఆతనిపై చర్యలు తీసుకున్నాడు. బుమ్రా కూడా తన తప్పును అంగీకరించడంతో మందలింపుతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించి వదిలేసాడు. రెండేళ్లకాలంలో నాలుగు డీమెరిట్‌పాయింట్స్‌వస్తే ఒక టెస్టు లేదా రెండుపరిమిత ఓవర్ల మానయచ్ ఆడకుండా నిషేధిస్తారు. ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆరువికెట్లు తీసాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై అద్భుత బౌలింగ్‌తో చెలరేగాడు. ఓలిపోప్‌ను 196 పరుగులవదనద ఔట్‌చేసి ఔరా అనిపించాడు. అయినా కూడా భారత్‌కు ఈమ్యాచ్‌లో ఓటమి తప్పలేదు.

# రెండో టెస్టుకు రాహుల్, జడేజాలు దూరం!




సెలక్షన్‌కమిటీసర్ఫరాజ్‌ఖాన్, సౌరభ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను ఎంపికచేసింది. ప్రస్తుతం సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్ భారత్ ఏ జట్టు తరపున ఇంగ్లండ్ ఏజట్టుతో అనధికారిక టెస్ట్ సిరీస్ ఆడుతున్నారు. భారత జట్టుకు ఎంపికయిన ఆవేశ్‌ఖాన్ ప్రస్తుతం రంజీట్రోఫీ ఆడుతున్నాడు. ఆతని సేవలు అవసరం అయితే భారత్‌జట్టులో చేరతాడు. జట్టులోకి వచ్చినా తుదిజట్టులో సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించే అవకాశం లేదు. ఆతడికి రజత్‌పటీదార్‌తో పోటీ

**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తోరెండో టెస్ట్‌కనఉ ముందు టీమిండియాకు బిగ్‌షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, స్టార్ బానయటర్ కెఎల్‌రాహుల్‌లు గాయాలతో జట్టుకు దూరం అయ్యారు. తొడ కండరాల గాయంతో రవీంద్రజడేజా, కుడితొడ నొప్పితో కెఎల్‌రాహుల్‌లు రెండో టెస్టుకు దూరం అయ్యారని బిసిసిఐ వెల్లడించింది. ఇద్దరినీ బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోందని తెలిపింది. ఇద్దరి స్థానాల్లో అజిత్ అగార్కర్ సారథ్యంలోని మెన్స్ ఉంది. వాషింగ్టన్‌సుందర్ రీఎంట్రీతో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే అవుతుంది. వైజాగ్ వేదికగా శుక్రవారం రెరండో టెస్టుప్రారంభం అవుతుంది. రెండో టెస్టుకు భారత్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ధృవ్‌జురైల్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఉంటారు.



# ఐపిఎల్ 17 సీజన్‌కోసం పంత్ రెడీ!

**బెంగళూరు:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రీఎంట్రీకి సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్‌గా రీ ఎంట్రీ ఇస్తానని చెపతున్నాడు. కెరీర్‌లో రాకెట్‌గా దూసుకెళుతున్న సమయంలో కారు యాక్సిడెంట్ జీవితాన్ని తల్లకిందులుచేసింది. రెండేళ్లక్రితం నాటి యాక్సిడెంట్‌ను గుర్తుచేసుకున్న పంత్ ప్రపంచంలో నా కథ ముగిసిందని జీవితంలో మొదటిసారి అనిపించిందని, నేను ఎంతో అదృష్టవంతుడిని అని ఎంతోపెద్దప్రమాదంనుంచి బతికి బయటపడ్డానని అన్నాడు. ఏదో శక్తితనను కాపాడిందని, కోలుకునేందుకు 16నుంచి 18 నెలలు పడుతుందని డాక్టర్లుచెప్పారన్నాడు. రెండోజీవితం లభించినందుకు లక్కీగా ఫీలవుతున్నానన్నాడు.

ప్రమాదం జరిగిన తర్వాతనుంచి పంత్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి వెళ్లి శిక్షణపొందుతున్నాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. కష్టమైన వ్యాయామాలుచేసి తక్కువ సమయంలోనే ఫిట్‌గా మారాడు. ప్రస్తుతం బ్యాటింగ్‌ప్రాక్టీస్‌తో బిజీగా ఉన్న పంత్ ఐపిఎల్ 17వ సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

# భారత్ డేవిస్‌కప్ జట్టుకు పాక్ వీసాలు!

**న్యూఢిల్లీ:** భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాకిస్థాన్ వీసాలు జారీచేసింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం రోహిత్‌రాజ్‌పాల్ బృందానికి వీసాలు మంజూరుచేసింది. 60 ఏళ్ల తర్వాత టీమిండియా ఇపుడు దాయాది గడ్డపై అడుగుపెడుతోంది. ఫిబ్రవరిలో డేవిస్‌కప్ వరల్డ్‌గ్రూప్ ప్లే ఆఫ్స్ ఆడేందుకు భారత బృందం పాకిస్థాన్‌కువెళ్లనుంది. ఇస్లామాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో భారత్, పాకిస్థాన్ జట్లమధ్య ఫిబ్రవరి 3,4 తేదీల్లో డేవిస్‌కప్ టైమ్యాచ్‌జరుగుతుంది. తొలిసారిగా 1964లో పాక్‌కు భారత్‌జట్టు వెళ్లింది. లాహోర్‌లోజరిగిన ఆమ్యాచ్‌లో భారత్4-0తో పాక్‌ను చిత్తుచేసింది. 2019లో కజకిస్తాన్ వేదికగా దాయాదులు తలపడిన టైమ్యాచ్‌లోరనూ భారత్ 4-0తో విజేతగా నరిలిచింది. దాంతో 2019లో మాదిరిగానే ఈసారి కూడా తటస్థ వేదికపై టైమ్యాచ్ నిర్వహించాలని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ను భారత్ అధికారులు కోరారు. ఐటిఎఫ్ అధికారులు అంగీకరించలేదు. ఈసారి భారత్‌ఝట్టు టైమ్యాచ్‌కోసం పాక్‌కువెళ్లాల్సి వచినచంది. ఈసారి స్టార్‌ప్లేయర్ రోహన్ బోపన్న పాక్‌కు వెళ్లడంలేదు. టీమ్‌లో రోహిత్‌రాజ్‌పాల్, యుకీ బ్రాంబీ, రామ్‌కుమార్ రామనాథన్, ఎన్‌శ్రీరాం బాలాజీ, సాకేత్‌మైనేని, నికీ కలాఇయండాపూనచ, దిగ్విజయ్ ఎస్టీ ప్రజ్వల్‌దేవ్‌లు ఉంటారు.

# మళ్లీ పెరుగుతున్న క్రూడ్ ధరలు..

**న్యూఢిల్లీ, జనవరి 29:** ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. గడచిన మూడు రోజులుగా రేట్లలో పెరుగుదల కొనసాగుతూనే ఉంది. మూడు రోజుల కిందట అమాంతం క్రూడాయిల్ ధరలు 3శాతం మేర పెరిగిన విషయం విదితమే. అయితే దీనికి కొనసాగింపుగా సోమవారం కూడా చమురు ధరలు అంతర్జాతీయంగా ఒక శాతం మేర పెరుగుదలను నమోదుచేశాయి. ప్రధానంగా అమెరికా ఎకానమీ బలం పుంజుకోవడం, ఎర్ర సముద్రంలో పెరుగుతున్న దాడుల వల్ల ఉద్రిక్తతలు, రష్యాలోని ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి వంటి అనేక కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ క్రూడ్ చమురు రేటు 83 డాలర్ల నుంచి 84.38 డాలర్లకు పెరిగింది. ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఎర్ర సముద్ర మార్గంలో హౌతీలు చేస్తున్న క్షిపణి దాడి మెర్చ్




నౌకలను వెనక్కి వెళ్లేలా చేస్తున్నాయని కొన్ని కథనాలు వెల్లడించాయి. ఇది ప్రపంచ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణాలతో రానున్న కాలంలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వీటికి తోడు చమురు ఉత్పత్తి సమైక్య ఒపెక్ తన చమురు మార్కెట్ వాటాను గత కొన్ని రోజులుగా కోల్పోతోంది. అంతర్జాతీయంగా చమురు ధరలను పెంచే క్రమంలో కొన్ని నెలలుగా ఉత్పత్తిని తగ్గిస్తూ ముందుకు సాగడం దీనికికారణంగా నిలుస్తోంది. అలాగే నాలుగో త్రైమాసికంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి పుంజుకోవడం, చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగిగాడిలోకి రావడంవల్ల వినియోగం పెరగడం ధరల పెరుగుదలను ప్రేరేపిస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** గత వారం డీలా పడిన దేశీయ మార్కెట్లు, ఈ వారం బౌన్స్ బ్యాక్ అయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ కౌంటర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ఊతమిచ్చింది. గత వారం తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 1240.90 పాయింట్లు పెరిగి 71,941.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 385 పాయింట్లు పెరిగి 21,737.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ రూ.83.14గా ఉంది. ఐటిసి, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 83.35 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2027 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు, క్రూడాయిల్ ధరలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ కీలక భూమిక పోషించింది. సోమవారం ట్రేడింగ్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీ షేర్లు దాదాపు 7శాతం మేర పుంజుకున్నాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ కూడా రూ.19.56 లక్షల కోట్లు దాటింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో రిలయన్స్ షేరు 4.8శాతం వాటాను పెంచుకునేందుకు ఎల్ఐసికి ఆర్‌బిఐ అనుమతిచ్చిందన్న వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ నింపాయి. దీంతో ఇంట్రాడేలో బ్యాంకు షేర్లు రెండు శాతం మేర లాభపడ్డాయి. ఇదీ సూచీలు రాణించడానికి కారణమైంది. మార్కెట్లకు ఊతమిచ్చేలా చైనా చేపట్టిన చర్యల రణంగా చాలా వరకు ఆసియా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మరో వైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన నేపథ్యంలో యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమైంది.




# క్షీణించిన భారత్ పెట్రోలియం లాభాలు



**ముంబై, జనవరి 29:** ప్రభుత్వ రంగంలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ మూడో త్రైమాసికంలో నికరలాభాలు తగ్గిపోయాయి. అయితే మార్కెట్ నిపుణుల అంచనాలు మాత్రం దాటేసింది. కంపెనీ నికరలాభం 60.03శాతం క్షీణించింది. 3397.27 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు మాత్రం 3270న కోట్లు మాత్రమే అంచనా వేస్తే వాటిని అధిగమించి లాభాలు ఆర్జించింది. రాబడులు 11.47శాతం పెరిగి 1,15,4984.24 కోట్లుగా వెల్లడించింది. ఇతర బిజినెస్ నిపుణులు మాత్రం 1,05,220.86 కోట్లుగా అంచనావేసారు. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 51.77శాతం పడిపోయాయి. 6226.25 కోట్లుగా ఉంది. అదే సర్వేల అంచనాలుచూస్తే 5123.23 కోట్లే ఉంది. ఇక మార్జిన్ 5.39శాతం తగ్గింది. 12.53శాతం నుంచి గణనీయంగా తగ్గింది. అదే నిపుణుల అంచనాలు మాత్రం 4.9 శాతంగా ఉన్నాయి. నికరలాభాలు 60.03శాతం క్షీణించి 33897.27 కోట్లుగా ఉన్నాయని తేలింది. మార్కెట్ అంచనాలు 3270 కోట్లే ఉన్నాయి. స్థూల రిఫైనింగ్ మార్జిన్ తొమ్మిదినెలలకుగాను బ్యారెల్‌కు 14.72 డాలర్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం ఈ మార్జిన్ బ్యారెల్‌కు 20.08 డాలర్లుగా ఉంది. ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, రోడ్డు ఇన్‌ఫ్రా సెస్ వంటి వాటి ప్రభావం ఉన్నాయి. ఇక రిఫైనరీ అమ్మకాలు 5.45శాతం పెరిగాయి. 9.86 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. మార్కెట్‌లో అమ్మకాలు కూడా త్రైమాసికం వారీగా 5.99 శాతం నుంచి 12.92 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇక ఎగుమతుల విక్రయాలు 12.5శాతం ఉండేవి కాస్తా 0.28 మిలియన్ మెట్రిక్ టన్నులకు పడిపోయాయి. కంపెనీ షేర్లు 3.88శాతం పెరిగి 492.80 వద్ద ట్రేడ్ అయ్యాయి.

# వ్యూహాత్మకంగా కొనసాగుతున్న పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు

**ముంబై, జనవరి 29:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు క్రమంగా భారతీయ మార్కెట్లకు దూరమవుతున్నారు. మార్కెట్ల గందరగోళం కొనసాగుతున్న వేళ విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను విక్రయించి లాభాలను స్వీకరిస్తున్నారు. ముఖ్యంగా యుఎస్ బాండ్ ఈల్డ్ పెరగడం వల్ల జనవరి నెలలో ఇప్పటి వరకు రూ.24,700 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విత్‌డ్రా చేశారు. అయితే వారు ప్రస్తుతం డెట్ మార్కెట్‌పై బుల్లిష్‌గా ఉన్నారు. సమీక్షలో ఉన్న కాలంలో డెట్ మార్కెట్లో రూ.17,120 కోట్లను నింపారని డిపాజిటరీలతో డేటా వెల్లడించింది. జనవరి 25 వరకు ఉన్న డేటాప్రకారం భారతీయ ఈక్విటీలలో రూ.24,734 కోట్ల నికర పెట్టుబడి పెట్టారు. దీనికి ముందు ఎఫ్‌పిఐలు మొత్తం డిసెంబరులో రూ.66,134 కోట్లు, నవంబర్‌లో రూ.9వేల కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. విపరీతంగా పెరుగు తున్న యుఎస్ బాండ్ రాబడులు క్యాష్ మార్కెట్లో ఇటీవల అమ్మకాలను ప్రేరేపించిందని కూడా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో 5శాతం నుంచి 3.8 శాతానికి పడిపోవడం వచ్చిన ర్యాలీకి తాజాగా 4.18 శాతానికి పెరిగిన రాబడులు అవరోధంగా మారింది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడానికి ముందు విదేశీ ఇన్వెస్టర్లు వడ్డీ రేట్ల దృష్టాంతంపై అనిశ్చితిపై క్లారిటీ కోసం వేచిచూసే ధోరణిని కొనసాగిస్తున్నారు. 2024 ప్రారంభం నుంచి ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీ మార్కెట్లు ఆల్‌టైమ్ హై లెవెల్స్‌ను తాకినందున లాభాలను బుక్ చేసుకుంటూ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. డిసెంబర్‌లో డెట్ మార్కెట్‌లో రూ.18,302 కోట్లు, నవంబర్‌లో రూ.14,860 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్ల నికర పెట్టుబడులను ఎఫ్‌పిఐలు చేశాయని గణాంకాలు వెల్లడించాయి.



# రైట్స్ ఇష్యూతో బైజూస్ 200 మిలియన్ డాలర్ల సమీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 29:** విద్యారంగానికి చెందిన స్టార్టప్ బైజూస్ ప్రస్తుత ఇన్వెస్టర్ల నుంచి 200 మిలియన్ డాలర్లను రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించేందుకు నిర్ణయించింది. నిర్వహణలో లాభదాయకత రానున్న మూడునెలల్లో సాధించి తీరుతామని సంస్థ సిఇఒ రవీంద్రన్ చెపుతున్నారు. ప్రస్తుతం సంస్థలో ఉన్న అందరు ఈక్విటీ షేర్ హోల్డర్లకు ఈ రైట్స్ ఇష్యూ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. తక్షణ అప్పులను క్లియర్ చేసి నిర్వహణ సామర్థ్యం మరింత పెంచుకునేందుకు ఈనిధులు వినియోగిస్తామని సిఇఒ వెల్లడించారు. యూనికార్న్‌పై బ్యాంకర్లు దివాలా చర్యలు చేపట్టిన కొద్దిరోజులకే బైజూస్ ఈ నిర్ణయం ప్రకటించింది. అంతేకాకుండా ఎలాంటి లీగల్‌కార్యాచరణ అమలయినా కూడా సంస్థ ఆర్థిక స్థిరత్వానికి ఎలాంటి సమస్య ఉండదని అన్నారు. సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి నితిన్ గోలానీ మాట్లాడుతూ తక్కువ మార్కెట్ విలువలతోనే ఈ రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించనున్నట్లు తెలిపారు. ఇన్వెస్టర్లకు మంచి లాభదాయకంగా ఉండగలదని ఆయన అన్నారు. కంపెనీ వాటాదారులు ప్రస్తుత బిజినెస్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారని, కంపెనీసంపద విలువలపై వారికి అవగాహనఉందని చెపుతున్నారు. కంపెనీ మూడు నుంచి నాలుగుబిలియన్ల విలువల మదింపు ఉన్నట్లయితే మరింతగా ఇన్వెస్టర్లు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా రైట్స్ ఇష్యూకు కూడా మరింత స్పందనవస్తుందని చెపుతున్నారు. ఇటీవలే బ్లాక్ రాక్ సంస్థ ఈ ఎడ్‌టెక్ కంపెనీ మార్కెట్ విలువలు వందకోట్లడాలర్లుగా అంచనా వేసింది. ఒకప్పుడు 22 బిలియన్ డాలర్లుగా ఉన్న కంపెనీ విలువలు ఒక్కసారిగా పడిపోయాయి. డచ్‌వెంచర్ కేపిటల్‌ప్రోసస్ బైజూస్‌విలువలను మూడు బిలియన్లకంటే ఎక్కువఉండవని అంచనా వేసింది.




## వాణిజ్యం

### చైనా స్టాక్ మార్కెట్ నిబంధనలు మరింత కఠినం

**షాంఘై, జనవరి 29:** స్టాక్ మార్కెట్ నిబంధనలను చైనా మరింత కఠినతరం చేసింది. వరుస అమ్మకాల ఒత్తిడికి చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. మూడేళ్ల క్రితం నమోదైన జీవనకాల గరిష్టాల నుంచి చైనా, హాంకాంగ్ మార్కెట్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల సంపద ఆవిరైన నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. కొత్త నిబంధనల్లో భాగంగా షార్ట్ సెల్లింగ్‌పై 'చైనా సెక్యూరిటీస్ రెగ్యులేటరీ కమిషన్ (సిఎస్ఆర్‌సి)' పరిమితులు విధించింది. ఇవి సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. 'రెస్ట్రిక్టెడ్ స్టాక్స్'ను అప్పుగా ఇవ్వడాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు సిఎస్ఆర్‌సి ప్రకటించింది. దీనిపై మరిన్ని పరిమితులను మార్చి 18న వెల్లడిస్తామని తెలిపింది. షేర్ల ధరల్లో స్థిరత్వం కోసం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని గతవారం ప్రీమియర్ లీ కియాంగ్ ఆదేశించిన నేపథ్యంలోనే తాజా ప్రకటన వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఒడుదుడుకులు




ఎదుర్కొంటోంది. వృద్ధి రేటు దీర్ఘకాలం పాటు నెమ్మదించే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఆ దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్థిరాస్తి రంగంలో ఇప్పుడు తీవ్రగడ్డు పరిస్థితుల్లో ఉంది. ఇదే ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా కలవరపరుస్తోంది. దీంతో ఆందోళనకు గురవుతున్న స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగుతున్నారు. ఇటీవల వెలువడ్డ పలు గణాంకాలు చైనా ఆర్థిక వ్యవస్థ నెమ్మదించినట్లు సూచిస్తున్నాయి. 2023లోవృద్ధిరేటు ఐదు శాతంగా నమోదైంది. ఇతర దేశాలతో పోలిస్తే ఇదిఎక్కువే. అయితే కరోనా మహమ్మారి మునుపటితో పోలిస్తే మాత్రం బాగా నెమ్మదించింది. మరోవైపు ఆ దేశ వృద్ధిలో కీలక పాత్ర పోషించే ఎగుమతులు గత యేడాది భారీగా కుంగాయి. నిరుద్యోగం రికార్డు గరిష్టాలకు చేరింది. స్థానిక ప్రభుత్వాల అప్పులు భారీగా పెరిగాయి. ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతి బిల్లు 24.4 బిలియన్ డాలర్ల నుంచి 30.7 బిలియన్ డాలర్లకు చేరినట్లు జిటిఆర్ఐ తెలిపింది. దేశీయతయారీ కేంద్రాల్లో దిగుమతి చేసుకున్న పరికరాలను అధికంగా ఉపయోగించడమే దీనికి కారణమని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.